ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

31-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 180 పేజీలు: 10+4 వెల: 6.50

పహల్గాం దాడిలో
టిఆర్‌ఎఫ్‌దే కీలక పాత్ర
చీఫ్ జస్టిస్ ఆఫీసంటే
పోస్టాఫీసు కాదు..
5లో



## కక్ష్యలోకి 'నిసార్'

### జిఎస్‌ఎల్‌వి-ఎఫ్16 ప్రయోగం సక్సెస్

### ఇస్రో చరిత్రలో మరో మైలురాయి

### ఈ ఉపగ్రహంతో ప్రకృతి వైపరీత్యాలపై అధ్యయనం

### ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు



ఇస్రో చైర్మన్ వి.నారాయణన్

**సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాత వార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట నుంచి బుధవారం ప్రయోగించిన జిఎస్‌ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. జిఎస్‌ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా ఇస్రో, నాసా సంయుక్త ఆధ్వర్యంలో తయారు చేసిన నిసార్ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి శాస్త్ర

>>2

# పెట్టుబడులతో రండి

### సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థలను కోరిన సిఎం చంద్రబాబు

### ఎపిలోని ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆహ్వానం

### పలు సంస్థలు, బ్యాంక్‌ల ప్రతినిధులతో సిఎం సమావేశం

### పెట్టుబడులకు ముందుకు వచ్చిన బర్కిలే, మరికొన్ని సంస్థలు



బుధవారం జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమైన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అపార వనరులున్నాయని.. వ్యాపార అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సిఎం చంద్రబాబు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన బుధవారం చివరిరోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి.. కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సిఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు.

రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సిఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సిఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సిఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సిఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికితెచ్చారు. రియల్ ఎస్టేట్‌సహా పారి

>>2



## భారత్‌పై 25% సుంకాలు

### ఆగస్టు 1 నుంచి అమలులోకి: ట్రంప్

**వాషింగ్టన్,జూలై 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అన్నంతపనీ చేసారు. మిత్రదేశం అయినప్పటికీ భారత్, చైనాలు రష్యానుంచి చమురు దిగుమతిచేసుకుంటున్నాయని, అందుకే భారత్‌పై 25 సుంకాలు అదనంగా పెనాల్టీకూడా విధిస్తున్నామని తన ట్రూత్ సోషల్‌మీడియాలో ప్రకటించారు. పెంచిన సుంకాలు ఆగస్టు 1నుంచి అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. భారత్‌సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలుప్రకటించిన ట్రంప్ ఆగస్టు ఒకటోతేదీని డెడ్‌లైన్‌గా ప్రకటించారు. ఏప్రిల్‌లోనే ప్రకటించినా చర్చలకోసం వీటిఅమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో స్కాట్‌లాండ్

>>2

# ఆసియా మార్కెట్‌కు గమ్యస్థానం ఎపి

### మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయండి

### ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమి కండక్టర్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

### పరిశ్రమలకు మరిన్ని వెసులుబాట్లు: సింగపూర్‌లో మంత్రి లోకేష్



బుధవారం మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ సందర్శించిన మంత్రి లోకేష్

**విజయవాడ, జూలై30, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.గత నాలుగు రోజులుగా ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సింగపూర్ సంస్థలతో చర్చలు,సంప్రదింపుల్లో మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పాల్గొంటున్నారు. సిఎం చంద్రబాబు ఒక పక్క,పురపాలకశాఖా మంత్రి పి,నారాయణ మరో పక్క ఆయా సంస్థలతో చర్చలు జరిపి,మంచి ఫలితాలు సాధించారు.,ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి లోకేష్ బుధవారం సింగపూర్‌లో భేటీ అయ్యారు.

ఈ సదర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11వ తేదీన ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఎంఒయూ చేసుకుందని గుర్తుచేశారు. ఎపిలోని యువతను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్‌తో మరో ఎంఒయూ చేసుకుందని మంత్రి నారా లోకేష్.తెలిపారు.

గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉండటంతో సంబంధిత కార్యకలాపాలకు ఎపి అనుకూలంగా ఉంటుందని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఈ విషయంపై గూగుల్ క్లైడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్ స్పందిస్తూ... ఇప్పటికే ఎంఒయూలు చేసుకున్న ప్రాజెక్టులతో పాటు ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సాను

>>2

## శ్రీసిటీ వద్ద రూ. 400 కోట్లతో లాజిస్టిక్ పార్కు

### క్యాపిటాలాండ్ సిఇఒతో మంత్రి లోకేష్ భేటీ

**సచివాలయం,జూలై 30,ప్రభాతవార్త :** క్యాపిటాల్యాండ్ ఇనె వ్స్టిమెంట్స్(సిఎల్‌ఐ) సిఇఒ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సిఎల్‌ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యత నిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు.సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఐటి/సాఫ్ట్‌వేర్ పార్కులు,మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు.

క్యాపిటాల్యాండ్ సిఇఒ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ ధీషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్ శ్రీసిటిసమీపంలో రూ.400 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రీయల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్‌ను స్థాపించాలని భావిస్తున్నట్లు చెప్పారు.దీని ద్వారా దాదాపు 5వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు.



అమరావతిలో క్వాంటం వ్యాలీ సెంటర్ ప్రతిపాదిత ఆకృతి

## అమరావతిలో క్వాంటం వ్యాలీ సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం

### టెండర్లు పిలిచిన ప్రభుత్వం

**రాజంపేట, జూలై 30, ప్రభాతవార్త:** సాంకేతిక రంగంలో ప్రపంచం రాష్ట్రంవైపు చూసేలా అమరావతిలో క్వాంటంవ్యాలీ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. జనవరి 1న క్వాంటం వ్యాలీ సెంటర్‌ను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వేదికగా ఇప్పటికే ప్రకటించిన విషయంతెలిసిందే. అందుకు అనుగుణంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. అమరావతిలో ఫిజికల్ ఇన్‌స్టాలేషన్ సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించడం, పవర్ సప్లైకి సంబంధించిన వివరణలు క్వాంటం ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి ఉంది. అందుకు ఎంత స్థలం అవసరమో ఆసక్తి వ్యక్తీకరణలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

స్ట్రక్చరల్ లోడ్ కండీషన్, థర్మో డైనమిక్ మ్యాగ్నెటిక్ షీల్డ్ అవసరాలు, ఆర్గానిక్ సిస్టం తదితర ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని టెండర్లలో పేర్కొన్నారు. దీనికి సంబం ధించి భారత కరెన్సీలో ఎంత చెల్లించాలో రెంటల్ డేట్ చదరపు అడుగుకు నెలకు ఎంతో పేర్కొనాలని సూచించారు. బుధవారంనుంచి ప్రారంభం అయ్యే ఆసక్తి వ్యక్తీకరణ ప్రక్రియ ఆగస్టు 12 నాటినిక ముగుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## డయాఫ్రం వాల్ పనులు డిసెంబర్‌కు పూర్తి



### పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ పనులు వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వర రావు, ఇఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఇలు, ఇఇలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేసామన్నారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్‌కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్

>>2

## మిధున్‌రెడ్డి బెయిలుపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి బెయిలు పిటీషన్‌పై విచారణ ఆగస్టు ఒకటో తేదీకి వాయిదా పడింది. మంగళవారం విజయవాడలోని ఎసిబి కోర్టులో ఈ పిటీషన్ విచారణకు వచ్చింది. సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేసేందుకు న్యాయాధికారి విచారణను వాయిదా వేశారు.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మిథున్‌రెడ్డికి కల్పించిన వసతులపై జైలు అధికారులు దాఖలు చేసిన రివ్యూ పిటీషన్ మంగళవారం ఏసిబీ కోర్టులో విచారణకు వచ్చింది.

న్యాయాధికారి గత విచారణలో నిందితుడి తరపు న్యాయవాదు లను అభ్యంతరాలు అడిగారు. దీనిపై తమకు సమయం కావాలని కోరడంతో తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేశారు ఇక ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ,ఓఎస్డీ సత్యప్రసాద్‌లు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిలు పిటీషన్లపై విజయవాడ ఎసిబి కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కి ఎసిబి ఆదేశించింది.

విచారణను ఈ నెల 31కి వాయివా వేసింది. నిందితులు బాలాజీకుమార్ యాదవ్, నవీన్‌కృష్ణ, ధనుంజయరెడ్డి,కృష్ణమోహనరెడ్డి,బాలాజీ గోవిందప్పల బెయిలు పిటీషన్‌లపై మంగళవారం విచారణకు వచ్చింది,ఈ కేసు వచ్చే నెల 1వ తేదీకి వాయిదా పడింది.స్విమ్స్‌లో చికిత్సకు అనుమతి నివ్వాలని మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు ఒకటవ తేదీకి వాయిదా వేసింది.

# 12 బాక్సుల్లోని రూ. 11 కోట్లు సీజ్



బుధవారం శంషాబాద్‌లో అట్టపెట్టెల్లో దొరికిన రూ.11కోట్లు సీజ్ చేస్తున్న సిట్

## మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భారీ మద్యం కుంభకోణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం శంషాబాద్‌లో మెరుపు దాడులు నిర్వహించిన ఎపి సిట్ అధికారులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకుని సీజ్ చేశారు. కేసులో ఏ40 నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు 12 అట్ట బాక్సుల్లో నిల్వ ఉంచిన 11కోట్ల రూపాయలను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, కాచారం గ్రామంలోని సులోచన ఫార్మ్స్ గెస్ట్ హౌస్‌లో ఈ సోదాలు జరిగాయి. వర్ధమాన్ కళాశాల ఎదురుగా ఉన్న కాచారం గ్రామంలోని ఈ గెస్ట్ హౌస్ తీగల బాలారెడ్డి పేరు మీద ఉంది. రాజ్‌కేసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు, జూన్ 2024లో వినయ్ అనే వ్యక్తి సహాయంతో వరుణ్ పురుషోత్తం రూ.11 కోట్ల నగదు ఉన్న 12 పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో ఇక్కడికి తెచ్చి ఉంచినట్లు సిట్ అధికారుల బృందం గుర్తించింది. పట్టుబడిన నగదుపై ఈడీ, ఐటీ దృష్టి సారించే అవకాశం ఉంది.

మద్యం కుంభకోణంలో దాదాపు రూ.3,500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు సిట్ ప్రాథమికంగా గుర్తించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్లు తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం మాటున పోగేసిన నోట్ల కట్టల డంప్‌లు వెలుగులోకి వస్తున్నాయి. ముడుపుల సొత్తును దాచేందుకే అప్పట్లో మద్యం సిండికేట్లు దాదాపు ఏడు డెన్‌లు సృష్టించుకున్నారు! అందులో హైదరాబాద్ కేంద్రంగానే ఎక్కువ డెన్‌లుఉన్నాయి. మద్యం డిస్టిలరీలు, సరఫరాదారుల నుంచి రాజ్‌కెసిరెడ్డి బృందం సేకరించిన నోట్ల కట్టలను అట్టపెట్టెల్లోపేర్చి వాటిని ఆయా డెన్‌లలో దాచేవారు. బంజారాహిల్స్‌లోని నిర్మితీస్ ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్, జూబ్లీహిల్స్‌లోని

>>2

## కృష్ణమ్మ పరవళ్లు

### ప్రకాశం బ్యారేజ్ వద్ద పెరుగుతున్న వరద ప్రవాహం

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి 65 వేల క్యూసెక్కులు విడుదల చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తెలిపారు. రానున్న రెండు రోజుల్లో

>>2



బుధవారం ప్రకాశం బ్యారేజీ నుంచి వరదనీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## ఆగస్టు 8కి హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లు ఖరారు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు, సచివాలయ టవర్ల నమూనాలు ఆగస్టు 8 నాటికి ఖరారు కానున్నాయి. కాంట్రాక్టర్లుతో కలిసి ఫోస్టర్స్ సంస్థ వీటికి తుదిరూపు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 1,575 ఎకరాల్లో విస్తరించిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో శాసనసభ, సచివాలయం, హైకోర్టు, రాజ్‌భవన్, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు. అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు రానున్నాయి. ఎజిసి మధ్యలో ఉద్యానాలు, కాలువలతో సుందరంగా కనిపించేలా నమూనాలు సిద్ధమవుతున్నాయి. ఎజిసికి ఫోస్టర్స్ సంస్థ ప్రాథమికంగా నమూనా రూపొందించింది. కేవలం నీరు, పచ్చదనమే కనిపించేలా నీలి, హరిత కాన్సెప్ట్‌ను మరింత సూక్ష్మంగా రూపొందించేందుకు ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ ఎంపిక కోసం సిఆర్‌డిఎ ఆర్‌ఎఫ్‌పీ పిలిచింది. ఆగస్టు 13న మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశమిచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లు తెరవనున్నారు. దాదాపు 7 కిలోమీటర్ల పొడవు, కిలోమీటర్ వెడల్పుతో కృష్ణానది నుంచి శాఖమూరు రిజర్వాయర్ వరకు కాలువ తవ్వనున్నారు. ఇది ఎసిజి మధ్య నుంచి వెళ్తుంది. ఇందులో పడవలు కూడా వెళ్లేలా, కాలువ దాటేందుకు కాలిబాట వంతెనలతో డిజైన్ చేయనున్నారు. దీనికి రెండు వైపులా పార్కులు అభివృద్ధి చేయనున్నారు. పశ్చిమ వైపున్న మార్గానికి వెస్ట్ పార్క్ రోడ్డు, తూర్పున

>>2



బుధవారం సింగపూర్‌లో చంద్రబాబుకు వీడ్కోలు చెబుతున్న ప్రవాసాంధ్రులు

# సింగపూర్‌లో ముగిసిన సిఎం పర్యటన

## ఘనంగా వీడ్కోలు పలికిన ప్రవాసాంధ్రులు

**విజయవాడ, జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులను ఆకర్షించటం, ఎపి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టిజి భరత్ సహ ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్‌లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజువరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధానమంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఎపి-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతపాలకుల చర్యల కారణంగా ఎపి-సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. నవంబరు 14,15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సిఎం ఆహ్వానించారు. సింగపూర్‌నుంచి ఎపికి తిరుగు ప్రయాణమైన సిఎం చంద్రబాబు అక్కడి తెలుగువారు ఘనంగా వీడ్కోలు పలికారు,ఆయనతో పిల్లలు,మహిళలు సెల్ఫీలు దిగారు.

**నిర్విరామంగా సమావేశాలుసందర్శనలు**

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఎ ఇంజనీరింగ్, ఎఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జిఐసి, ఎస్ఎంబిసి, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టివిఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సిఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఎపి గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటి, ఎఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా..**

మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్‌తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సిఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సిఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్‌కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సిబిఎన్ అంటూ నినాదాలు చేశారు.

# ఆసియా మార్కెట్‌కు గమ్యస్థానం ఎపి

>> కూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

**మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్ బృందం**

మైక్రోసాఫ్ట్ ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్ బృందంఎపిలో మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయాలని లోకేష్ వినతి సింగపూర్: రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్‌లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఎఐ గోస్టర్‌లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ, వినియోగదారుల పరిశ్రమల్లో ఎఐ వినియోగ దృశ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ... వ్యాపారాలు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం, ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్-ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడం వరకు అనేక సేవలు విస్తరించినట్లు చెప్పారు. అనంతరం ఎక్స్ పీరియన్స్ సెంటర్ చాంబర్‌లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహో, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సిటిఒ మార్క్ సౌజాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

**ఆసియా మార్కెట్‌కు వ్యూహాత్మక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్**

ఆసియా మార్కెట్‌కు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక గమ్యస్థానంగా ఉందని విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఎపిలో ప్రధాన నగరాలు, అంతర్జాతీయ మార్కెట్లకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని వెల్లడించారు. 'ఏపీ ఒక దార్శనిక రాష్ట్రం,అధిక వృద్ధి,పారి సేవల మెరుగుపర్చడానికి సాంకేతిక శక్తిని ఉపయోగించుకోవడంలో ముందంజలో ఉంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు వారిని పరిశ్రమలతో అనుసంధానిస్తున్నాం. ఎపి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఐటీ,ఎలక్ట్రానిక్స్,సెమీకండక్టర్స్,ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్,ఎఐ,ఫిన్‌టెక్ రంగాలు కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకమైన ప్రాంతం'అని వ్యాఖ్యానించారు.

ఫ్లీట్ డిజైనింగ్ కేంద్రం ఏర్పాటుకు గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున విశాఖపట్నంలో ఆ సంస్థ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ క్యాంపస్‌లో ఫ్లీట్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని మంత్రి లోకేష్ కోరారు. సింగపూర్‌లో గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ (ఎ) బ్రెన్స్)తో మంత్రి భేటీ అయ్యారు. 'విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేశాం.సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా కేంద్రం పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి.విశాఖలో ఫ్లీట్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఇక్కడ నౌకాశ్రయం, విమానాశ్రయాల సదుపాయం ఉన్నందున సప్లై చైన్ విషయంలోనూ ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉంటుంది'అని సూచించారు. ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని (ఎ) బ్రెన్స్ హామీనిచ్చారు.

**క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు ఒప్పందం**

రాష్ట్రంలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు రెండు ప్రధాన సంస్థలతో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం,వారికి అవసరమైన నైపుణ్యాలు,విజ్ఞానం,వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.సింగపూర్ షాంగ్రిలా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బెజార్క్ యూఎస్ ఎఎస్ఇ ప్రెసిడెంట్ తేజ ధర్మ,వైస్ ప్రెసిడెంట్ ఎపిఎసి గౌతమ్ ఆనంద్,ప్రభుత్వ ఐటీ కార్యదర్శి కటంనేని భాస్కర్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

**క్యాపిటాల్యాండ్ సిఇఒ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ**

క్యాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్స్ సిఇఒ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సిఐఐ స్టీమ్‌పై పెట్టుబడులు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్లను వారి క్యాపిటల్ పార్క్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు / పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయండి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ.... ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# కృష్ణమ్మ పరవళ్లు

>> దాదాపు 3 లక్షల క్యూసెక్కులు వరద వచ్చే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు, నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణకు వరదనీరు పెరుగుతోంది. జూరాల నుంచి భారీగా వరద నీరు శ్రీశైలానికి చేరుతోంది. శ్రీశైలం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు బుధవారం కూడా ప్రవాహం కొనసాగింది. దీంతో ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. భారీగా ఇన్ ఫ్లో వస్తుండటంతో 16 గేట్లు 5 అడుగులు, 10గేట్లు 10 అడుగుల మేర పైకి ఎత్తి రెండు లక్షల 69వేల 476 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# పెట్టుబడులతో రండి

>> శ్రామిక రంగాల్లో ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్‌లే సుముఖత**

తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఎపిని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా)ప్రతినిథులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీనిచ్చారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం,బయో డైవర్సిటీ కాంప్లెక్స్‌లు,వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్‌లేతో సిఎం మాట్లాడారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్‌లే సుముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు,మౌలిక వసతులు,గ్రీన్ ఎనర్జీ,నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేష్ కన్నన్‌తో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్ధిగ భాగస్వామ్యంతో చర్చించారు. ఫైనాన్స్,ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్,క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉనానమని ఎస్ఎంబీసీ ప్రతినిథులు ప్రకటించారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్**

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సిఇఒ మైక్ బార్క్‌లేకు సిఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఎపిలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సిఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సిఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

**ఎంఎస్ఎంఇలు ఎపిఐఐసి జాయింట్ వెంచర్లు**

జాయింట్ వెంచర్లపెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫొలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సిఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఇ రంగంలో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఎపిఐఐసితో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సిఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబుదినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టిజి భరత్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లు ఖరారు

>> ఉన్న రహదారికి ఈస్ట్ పార్క్ రోడ్డుగా పేర్లు నిర్ణయించారు. అమరావతిలో కీలకమైన శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్లు రూపొందించింది. ప్రస్తుతం టెండర్లు ముగిసి, గుత్తేదారులు పనులు మొదలుపెట్టారు.

అంతర్గత నిర్మాణాలకు నమూనాలను ఖరారు చేసి ఇచ్చేందుకు ఫోస్టర్స్ సంస్థ ఇటీవల కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లతో వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందులో అసెంబ్లీ, హైకోర్టుకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు కొలిక్కి వచ్చాయి. వచ్చే నెల 4న ఆ సంస్థకు చెందిన మరో ప్రతినిధి బృందం రానుంది. వీరు సచివాలయ టవర్ల నమూనాలను ఖరారు చేయనున్నారు. ఆగస్టు 8 నాటికి మూడు నిర్మాణాలకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు ఖరారు కానున్నాయి. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేయనున్నారు. ఇటీవలి వర్క్‌షాప్‌లో హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సవివర నమూనాల కోసం కసరత్తు జరిగింది. ఏడు అంతస్తులతో నిర్మించనున్న హైకోర్టులో కోర్టు హాళ్లు, న్యాయమూర్తుల ఛాంబర్లు తదితర నమూనాలపై హైకోర్టు రిజిస్ట్రార్‌తో సిఆర్‌డిఎ అధికారులు పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారు. 103.76 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న అసెంబ్లీ భవనంలో స్పైక్ నమూనా, పార్కింగ్, గ్యాలరీలు, లిఫ్ట్‌ల నిర్మాణం ఎలా ఉండాలన్న దానిపై గుత్తేదారు సంస్థల స్ట్రక్చరల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లతో ఫోస్టర్స్ సంస్థ చర్చించి, తుది రూపు ఇచ్చింది. అన్ని భవనాలకు సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా ఆకృతులు రూపొందిస్తున్నారు. భారత్‌లో సంస్థ భాగస్వాములైన జెనిసిస్, హాఫీజ్ కాంట్రాక్టర్‌లతో సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

# ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపు

**గుంటూరు,జులై 30,ప్రభాతవార్త ప్రతినిధి :** విజయవాడ-నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న భారీ మొత్తంలో డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓబ్యాగును పరిశీలించగా.. అందులో రూ.49.45 లక్షల నగదును గుర్తించారు. నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తాడేపల్లిగూడెనికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# 25% సుంకాలు

>> పర్యటన సందర్భంగా మాట్లాడిన ట్రంప్ ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా భారత్ సుంకాలు వేస్తోందని, వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయని అందువల్లనే మిత్రదేశం అయినా భారత్‌తో పరిమిత వ్యాపారాలు మాత్రమే చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్ రష్యామధ్య రక్షణ ఇంధనపరమైన ఒప్పందాలుకూడా ఉన్నందున సుంకాలు వేయకతప్పదన్నారు. రష్యానుంచి ఆయుధాలు భారీ దిగుమతిచేసుకుంటున్న దేశాల్లో చైనా,భారత్‌లదే అగ్రస్థానమని ఆయన అన్నారు.

# రిజిస్టర్ పోస్టు సేవలకు స్వస్తి

**గుంతకల్లు రైల్వే, జూలై 30,ప్రభాతవార్త:** దేశ ప్రజలకు సుదీర్ఘకాలంగా నమ్మకమైన, నాణ్యమైన సేవలందించిన తంతి తపాల శాఖ వారి రిజిస్టర్‌పోస్టు సేవలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకనుంది. ఆంగ్లేయుల కాలంనుండి భారతదేశంలో తంతి తపాలా శాఖ పోస్టల్ విభాగం 'రిజిస్టర్ పోస్టు విత్ అక్నాలెడ్జ్మెంట్ డ్యూ' సేవలను సమర్థవంతంగా అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే ఈ సేవలను రానున్న సెప్టెంబరు1నుంచి స్పీడ్ పోస్ట్ సేవలలో విలీనంచేస్తూ భారతపోస్టల్ విభాగం మెయిల్ నిర్వహణ విభాగం కార్యదర్శి/డైరెక్టర్ జనరల్ ఆమోద ముద్ర వేశారు.

## వారం - వర్జ్యం

31-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
సప్తమి తె.4.59
చిత్త రా.12.42
వర్జ్యం : ఉ.7.00-8.48
దు.ఉ.10.05-10.56, 2) మ.3.14-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. మాటల నైపుణ్యంతో వారిని ఆకట్టుకుని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** దూరపు బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:**సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కర్కాటకం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువగా ఉండటం శ్రేయస్కరం.

**సింహం:**విందు, వినోదాలతో విలాసవంతంగా గడుపుతారు. తలచిన పనులు పూర్తవుతాయి.

**కన్య :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు.

**తుల :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** మిత్రుల సాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:**విద్యార్థిని విద్యార్థులు సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం పశ్చిమబెంగాల్‌లోని కల్యాణి ఎఐఐఎంఎస్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# కక్ష్యలోకి 'నిసార్'

>> వేత్తలు ప్రవేశపెట్టారు. మంగళవారం మధ్యాహ్నం 2.15 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగడంతో బుధవారం సాయంత్రం 5గంటల 40 నిమిషాలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. ఈ రాకెట్ 18 నిమిషాల 40 సెకన్లు 747 కిలోమీటర్లు ప్రయాణం చేసి గమ్యానికి చేరుకుంది. 2,392 కేజీల నిసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. గత పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగం విఫలమైన తర్వాత ప్రయోగం కావడంతో ఈ ప్రయోగంపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో అందరి అనుమానాలు పటాపంచలు చేస్తూ ఈ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. 11,200 కోట్లు వ్యయంతో అత్యంత ఖరీదైన నిసార్ ఉపగ్రహం ప్రకృతి వైపరిత్యాలపై ప్రత్యేక అధ్యయనం చేస్తుంది. నిర్దేశిత కక్ష్యలోకి 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలోకి ఈ ఉపగ్రహం చేరుకుంది. శ్రీహరికోట నుంచి ఇది 102వ ప్రయోగం. జీఎస్ఎల్‌వి వాహకనౌకకు సంబంధించి ఇది 18వ ప్రయోగం. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 12వ క్రయోజనిక్ స్టేజిని ఈ రాకెట్లో ఉపయోగించారు. ప్రకృతి వైపరిత్యాలపై తుపాను, సునామి, భూకంపాలు, మంచు పర్వతాల కదలికలపై సమగ్రమైన త్రీడీ చిత్రాలను స్పష్టమైన రిజల్యూషన్‌తో అందజేయడం ఈ ఉపగ్రహం ప్రత్యేకత. దీంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించి కూడా ఉపగ్రహం సమాచారాన్ని అందిస్తుంది. పంటల పెరుగుదల, పంటల ఆరోగ్య స్థితిపై సమాచారం అందజేస్తుంది. ఈ ఉపగ్రహంలో నాసాకు సంబంధించి ఎల్ బ్యాండ్, ఇస్రోకి సంబంధించి ఎస్ బ్యాండ్‌ను అమర్చారు. డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చర్ రాడార్‌తో భూమిని పరిశీలించే ప్రథమ ఉపగ్రహం నిసార్. దీని ద్వారా ప్రకృతి వైపరిత్యాల సమాచారాన్ని అందజేస్తుంది. 12 రోజుల వ్యవధిలోనే భూమిని చుట్టి వాతావరణానికి సంబంధించి సమాచారం చేరవేస్తుంది. నిసార్‌లోని రాడార్లు 80 టిబి డేటాను ఉత్పత్తి చేస్తాయి. సుమారు 150 నుంచి 512 జిబి హార్డ్‌డ్రైవ్‌లను నింపే డేటా ఈ ఉపగ్రహం అందజేస్తుంది. ఈ ఉపగ్రహం సుమారు 40 రోజుల్లో తన పనిని ప్రారంభించి సమగ్ర సమాచారాన్ని అందేవిధంగా శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. ప్రప్రథమంగా నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఈ రాకెట్ ప్రయోగం ఘన విజయం సాధించడంతో ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్, నాసా శాస్త్రవేత్తలతో పాటు షార్ డైరెక్టర్ రాజరాజన్, ఇతర ఇస్రో అధికారులు సంబరాల్లో మునిగి తేలారు.

# విజయవాడలో ఆగస్టు 2న కేంద్ర మంత్రి గడ్కరీ పర్యటన

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆగస్టు 2న విజయవాడకు రానున్నారు. సీఎం చంద్రబాబుతో సమావేశమై...వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. దీనికి సంబంధించి షెడ్యూల్ ఖరారు కావాల్సి ఉంది. మరోవైపు గడ్కరీ పర్యటనలో రూ.5వేల కోట్ల మేర జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి శంఖుస్థాపనలు,జాతికి అంకితం చేసే కార్యక్రమాల ఏర్పాట్లు ఎన్‌హెచ్ అధికారులు చేస్తున్నారు.56 కి.మీ.మేర రూ.1,852 కోట్లతో విస్తరించిన మదనపల్లె-పీలేరు హైవే,కర్నూలు-దోర్నాల హైవేలో కర్నూలు నుంచి మండ్లెం వరకు 31.కి.మీ.మేర రూ.827 కోట్లతో విస్తరించిన హైవేను జాతికి అంకితం చేయనున్నారు. చిలకలూరిపేట-నకిరేకల్లు హైవేలో రూ.787 కోట్లతో 38 కి.మీల మేర 4 వరుసలుగా విస్తరణ, రాజమహేంద్రవరం వద్ద రూ.265కోట్లతో అభివృద్ధిచేయనున్న లాలాచెరువు,ఐటీసీ,వేమగిరి కూడళ్ళు, రూ.247 కోట్లతో అభివృద్ధి చేసే గామన్ జంక్షన్ కూడలి తదితర నిర్మాణాలకు గడ్కరీ శంఖుస్థానలు చేయనున్నారు.

# డిసెంబర్‌కు పూర్తి

>> డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు.గ్యాప్ 2 ఈసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యూసి మరియు పిపిఎ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతామన్నారు.పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ల దగ్గర బ్రిడ్జల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మంత్రి రామానాయుడు అన్నారు.

# జైళ్లలో యోగా శిక్షణ : డిజిపి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**కారాగార శిక్ష తర్వాత సమాజంలో ఖైదీలు గౌరవంగా జీవించేందుకు కార్యాచరణ చేపట్టామని జైళ్లశాఖ డీజీ అంజనీకుమార్ తెలిపారు.ముందుగా ప్రతి కేంద్ర కారాగారంలో, తరువాత జిల్లా జైళ్లల్లో ఖైదీలకు యోగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కాలంలో పొందిన సర్టిఫికెట్‌కు దేశవ్యాప్తంగా గౌరవం ఉంటుంది. వచ్చే 6 నెలల్లో ప్రతి కేంద్ర కారాగారంలో 10 నుంచి 15 మంది యోగా శిక్షకులను తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఐజీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అంజనీకుమార్ ఈ విసయం వెల్లడించారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో పరివర్తన కోసం జైళ్లశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. జీవితఖైదు అనుభవిస్తున్న ఖైదీలు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో తలెత్తుకుని తిరిగే విధంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టనుంది.

# ఆ 11 కోట్లతో సంబంధంలేదు: కెసి రెడ్డి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో సిట్ జరిపిన తనిఖీల్లో పట్టుబడ్డ 11 కోట్ల వ్యవహారంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎ1 రాజ్ కెసిరెడ్డి తనకు ఆ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదని ఎసిబి కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. సిట్ సీజ్ చేసిన 11 కోట్ల రూపాయల నగదుతో తనకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ నగదు తనదిగా చిత్రీకరించి, తనకు బెయిల్ రాకుండా చేయడం కోసం సిట్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. లిక్కర్ స్కాంలో విచారణ జరుగుతుండగా, సిట్ అనవసరంగా తనపై ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సిట్ వర్గాలు రాజ్ కెసిరెడ్డికి వ్యతిరేకంగా మరిన్ని ఆధారాలు సేకరిస్తుండగా, అతని బెయిల్ పిటిషన్‌పై కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఎపి లిక్కర్ స్కాం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ అరెస్ట్ అయ్యారు,ఆయన ఇచ్చిన సమాచారం మేరకు సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఎ1 కేసిరెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు అంగీకరించారు. 2024 జూన్‌లో కాచారం గ్రామంలోఉన్న సులోచన ఫార్మ్‌హౌస్‌లో 11 కోట్లను దాచినట్లు చెప్పడంతో సిట్‌అధికారులు తనిఖీలుచేసి అక్రమమద్యం డంప్ స్వాధీనం చేసుకున్నారు.

# 12 బాక్సుల్లోని రూ. 11 కోట్లు సీజ్

>> సాయిశ్రీనివాసం అపార్ట్‌మెంట్, ఉమాస్ హిల్ క్రిస్ట్ అపార్ట్‌మెంట్, హైదర్‌గూడలో పడాల్స్ హౌస్, నార్సింగిలోని విదిది అర్బన్ వన్ అపార్ట్‌మెంట్, నానక్‌రామ్‌గూడలో స్క్వేర్ అపార్ట్‌మెంట్‌లలో డెన్‌లు ఏర్పాటు చేసుకున్నట్లు సిట్ గతంలోనే గుర్తించింది. ఈ క్రమంలోనే కెసిరెడ్డి కలెక్షన్ గ్యాంగ్ సభ్యుడైన పురుషోత్తం ఇచ్చిన సమాచారంతో నేడు మరో డెన్ వెలుగులోకి వచ్చింది.

**ఫామ్‌హౌస్ యజమాని విజయేందర్‌రెడ్డి !!**

వర్ధమాన్ కళాశాల వద్ద ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ యజమానిని విజయేందరరెడ్డిగా గుర్తించారు. ఆయన తల్లి సులోచన పేరుతో ఫామ్‌హౌస్ ఉంది. అక్కడే వర్ధమాన్ కళాశాల క్రీడా ప్రాంగణం,వసతిగదులు ఉన్నాయి. స్టోర్ రూంలో బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో నగదు దాచి ఉంచారు. పక్కా సమాచారంతో వెళ్లిన ఎపి సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదు జప్తు చేశారు. పట్టుబడిన నగదుపై ఇడి,ఐటి దృష్టి సారించే అవకాశముంది. ఎపి సిట్ తొలి ఛార్జిషీట్‌లోనే యుపి డిస్టలరీ పేరు ప్రస్తావించింది. 16 డిస్టిలరీల ముడుపులే రూ.1,677.68 కోట్లుగా సిట్ గుర్తించింది. రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థనే యుపి డిస్టలరీస్. హైదరాబాద్‌లోని ఆరేట్ ఆస్పత్రి డైరెక్టర్లుగా తీగల ఉపేందరరెడ్డి,విజయేందరరెడ్డి ఉన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం గురించి విన్నాం. చత్తీస్‌గఢ్ మద్యం స్కాం గురించి చదివాం.రాష్ట్రంలో జగన్ జమానాలో మనం చూసిన మద్యం కుంభకోణం మాత్రం వాటన్నింటినీ తలదన్నే లాంటిది.దేశ చరిత్రలోనే అతి భారీది. అత్యధిక మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టలరీల నుంచి నాటి ప్రభుత్వ పెద్దలు రూ.3,500 కోట్ల ముడుపులు పొందారని సిట్ ప్రాథమికంగా తేల్చింది. ఈ కుంభకోణంలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కూటమి ప్రభుత్వం శ్వేతపత్రంలో ప్రకటించింది.



# శ్రీవాణి టికెట్ల జారీలో మార్పులు!

**తిరుమల,జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా (ఆలయంలోపల కులశేఖరపడి వద్ద నుండి) దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల జారీ, దర్శనం వేళల్లో మార్పు చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్ట్ 1వతేదీ నుండి 15వతేదీ వరకు ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు జారీచేసి వారందరికీ సాయంత్రం 4.30గంటలకు దర్శనం కల్పించనుంది. ఈ ప్రయోగాత్మక మార్పు రేపటి నుండి(ఆగస్ట్ 1) అమలులోకి వస్తోంది. ఉదయం టిక్కెట్లు జారిని ప్రారంభించి అదేరోజు సాయంత్రం శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ చేయించేలా నూతన విధానం ప్రయోగాత్మకంగా అమలుకానుంది. అయితే ఇప్పటికే అక్టోబర్ నెలవరకు ఆన్లైన్లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు పొందిన భక్తులకు మాత్రం యధావిధిగా ఉదయం 10గంటలకే దర్శనానికి అనుమతిస్తారు. రానున్న నవంబర్‌నెల నుండి ఆన్లైన్, ఆఫ్లైన్ శ్రీవాణి భక్తులకు సాయంత్రం 4.30గంటలకు గోవిందుని దర్శనం కల్పిస్తారు. ఇప్పటికే ఈ దర్శనాలపై పలువురు భక్తుల నుండి అందిన అభిప్రాయాల మేరకు ఈ విధివిధానాలపై బుధవారం ఉదయం గోకులం విశ్రాంతి భవనంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఐటి జిఎం శేషారెడ్డి, వివిఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒ వెంకటయ్య, ఐటి డిప్యూటీ జిఎం వెంకటేశ్వర్లునాయుడు, పిఆర్ఒ నీలిమతో కలసి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి సమీక్షించారు. ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు ఉదయం 8గంటల నుండి 900 తిరుమలలో, 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో జారీచేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు మరుసటి రోజు శ్రీవారిని దర్శించుకునే పని జరుగుతోంది. సోమ వారం నుండి బుధవారం వరకు తిరిగి శని, ఆదివారాల్లో నూ ఉదయం 10. 15గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, గురువారం ఉదయం 7. 15 గంటల నుండి 12 గంటల వరకు, శుక్రవారం 8.15 గంటల నుండి 12గంటల వరకు దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల నుండి డిమాండ్ ఉండటంతో ఆఫ్‌లైన్‌లో జారీఅవుతున్న వెయ్యిటిక్కెట్లను మరో 500వరకు పెంచే యోచనలో కూడా టిటిడి ఆలోచన చేస్తోంది. దీనివల్ల మరింతమంది భక్తులు సాఫీగా స్వామివారిని అదేరోజు దర్శనం చేసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని డబ్బున్న ధనవంతులేగాక సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా ,ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు.

**భక్తుల డిమాండ్ బట్టి టిక్కెట్లు పెంచే యోచన! ప్రయోగాత్మకంగా సాయంత్రం 4.30గంటలకు గోవిందుని దర్శనం**

ఇలాంటి భక్తుల కోసం 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్ల విధానం అమలుచేస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు,500 టిక్కెట్‌కు కేటాయిస్తారు. ఇప్పుడు అమలవుతున్న ఆఫ్‌లైన్ విధానం వల్ల కొండకు వచ్చిన భక్తులు మొదటిరోజు దర్శన టిక్కెట్లు లభించకుంటే ఆ తరువాత రోజు క్యూలైన్లో నిలబడి టిక్కెట్లు అందుకుంటుండటం వల్ల కొందరు భక్తులు మూడురోజులు తిరుమలలో నిరీక్షించాల్సిన సమయం వస్తోంది. అంతేగాక ఆఫ్‌లైన్‌లో జారీచేసే 900 టిక్కెట్లకోసం భక్తులు ముందుగానే బారులుతీరి నిలబడి చివరకు వెనుదిరిగే పరిస్థితి ఉంది. ఇటీవలే తిరుమలలో అన్నమయ్యభవనం సమీపంలో అదనాతనంగా శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్ల జారీకౌంటర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ఇప్పుడు ఏరోజుకారోజు దర్శన టిక్కెట్లు జారీచేసే ప్రక్రియ మరింత సులభంగా ఉంటుందని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి భావిస్తారు. ఈ విషయంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు ఏకీభవించడంతో రేపటి నుండి శ్రీవాణి టిక్కెట్లు జారీ సమయం, దర్శన సమయంలో మార్పు చేశారు. తిరుమలలో ఉదయం 10గంటల నుండి శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు -800 కౌంటర్లలో జారీచేయడం ప్రారంభిస్తారు. మొదటివచ్చిన భక్తులు మొదటప్రాతిపదికన అందుకోవచ్చు. ఇక రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు జారీ జరుగుతుంది. భక్తులు ఇబ్బంది పడకుండా ముందుగానే కౌంటర్ల వద్దకు చేరుకుని ఇబ్బంది పడే పరిస్థితులు లేకుండా చూడనున్నారు. ఏరోజుకారోజు శ్రీవాణి టిక్కెట్లు జారీకానున్నాయి. అదేరోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ వద్ద నుండి శ్రీవారి దర్శనానికి అనుమతినిస్తారు.

## రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలి :ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర,రాష్ట్ర విభాగాల సమన్వయంతో రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి నార్కోటిక్స్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ విభాగం విజయవంతంగా పనిచేస్తోంది. ఉత్తరాంధ్ర లోని గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగును పూర్తిగా నియంత్రించేందుకు పెద్ద ఎత్తున సాంకేతికను వినియోగించుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి.. రూ.1.29 కోట్ల పరిహారం!

**- జిల్లా కోర్టులో 50 శాతం డిపాజిట్ చేసేందుకు ప్రభుత్వ మంజూరు**

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయుని కుటుంబానికి రూ.1.29 కోట్ల పరిహారం చెల్లింపులో భాగంగా 50 శాతాన్ని కోర్టులో డిపాజిట్ చేసేందుకు నిధులిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో 2016లో రాజుపాలెం-ఇసుకపల్లి రోడ్డు పనులను పైడాల తిరుపతిరెడ్డి అండ్ బ్రదర్స్ అనే గుత్తేదారు చేపట్టారు. దాసరి కామరాజ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు (పీఈటీ) ఆ రోడ్డులో ప్రమాదానికి గురై మరణించారు. మృతుని భార్య పద్మజ,ఆమె పిల్లలు...నెల్లూరు మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టులో కేసు వేశారు. రూ.81.25 లక్షల్ని పరిహారం కింద చెల్లించాలని, వడ్డీ సహా రూ.1.29 కోట్లు ఇవ్వాలని 2024 మార్చిలో కోర్టు తీర్పు చెప్పింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ఈ ఏడాది జనవరి 29న హైకోర్టు ఇంటీరియం స్టే విధించింది. ప్రమాదానికి గుత్తేదారే బాధ్యుడని, పనులు అప్పగించాక... రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ఏం జరిగినా ఆయనే భాధ్యత వహించాల్సి ఉంటుందని, కోర్టు ఆదేశించిన మొత్తాన్ని ఆయన నుంచే వసూలు చేయాలని ప్రభుత్వానికి ఇంజనీర్లు సూచించారు. దీనిపై గుత్తేదారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల్ని అమలు చేయనందున. నెల్లూరు కలెక్టరేట్ లోని చరా స్థుల్ని జప్తు చేయాలంటూ.. ఆదేశాలు రావడంతో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అధికారులు నిర్ణయించారు.

# నేరం చేసిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు

**మాజీ సిఎం జగన్ బటన్ నొక్కి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు: మంత్రి పార్థసారధి**

**కళ్యాణదుర్గం, జూలై 30 ప్రభాతవార్త :** నేరం చేసిన వారు ఎంత గొప్ప వారైనా సరే చట్టపరిధిలో చర్యలు తప్పవని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ప్రజా వేదికలో కార్యకర్తలు అధికారుల సమావేశంలో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి మాట్లాడుతూ. మద్యం కుంభకోణములో దోషులు ఎవరో , మద్యం అక్రమ నిధులు ఎవరెవరు ఖాతాలకు ఎలా బదిలీ అయ్యాయో అన్ని విషయాలు సిట్ విచారణలో తేలుతుందని, దోషులుగా తేలిన వారెవరైనా, ఎంత గొప్ప వారైనా వదిలేది లేదని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని పేర్కొన్నారు. జగన్ జైలుకు వెళతాడా..? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ కక్ష సాధింపు పాలన ఉండదని, రాజకీయంగా ఎవరిని వేదించమని, అయితే నేరం చేసిన వారు తప్పకుండా శిక్షార్హులు అవుతారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు చెందిన నాయకుడైనా, రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువ తకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉక్కు కర్మాగారాన్ని ఐదేళ్లలో ప్రారంభించలేకపోయారన్నారు. గండికోట రిజర్వాయర్ పనులను కూడా పట్టించుకోలేదన్నారు. రాయలసీమలో సోలార్ ప్లాంట్లు, గాలిమరలు ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేయలేక పోయారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరంపై ప్రత్యేక దృష్టి పెట్టి మిగులు జలాలను రాయలసీమ ప్రయోజనానికి ఉపయోగించుకునే రీతిలో కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమపై ప్రత్యేక దృష్టి సారించి సాగునీరు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. హంద్రీనీవాకు 3500 కోట్ల రూపాయలు కేటాయించి రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మరో 3800 కోట్లు వెచ్చించి కాలువ వెడల్పుతో పాటు, లైనింగ్ పనులు చేపట్టి కుప్పం ప్రాంతానికి కూడా సాగునీరు అందించేందుకు కృషి జరుగు తుందన్నారు.



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అంతే కాకుండా 2018 లోనే జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గంరాయదుర్గం ప్రాంతాలకు సాగునీరు తాగునీరు అందించే బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా బీటీపీకి రెండు టీఎంసీలు, కళ్యాణదుర్గానికి 114 చెరువుల ద్వారా సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో పనులు సాగుతున్నా యన్నారు.

# ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణపై దృష్టి: మంత్రి కొండపల్లి సమీక్ష

**విజయవాడ జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎస్ఎంఈ కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని, వాటి లబ్ధి చివరి ప్రయోజనదారుల వరకూ చేరాలన్నదే తమ లక్ష్యం అని ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పథకాల అమలుపై మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి సాధనాలు రూపొందించాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ప్రత్యేక రంగాలవారీగా అవసరాలను గమనించి నైపుణ్యాలను అందించాలని, సాధారణ పద్ధతులు ఫలితాలు ఇవ్వలేవని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకరరావు, సీఈఓ విశ్వ మనోహరన్ తో పాటు పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈడీసీ అధికారులు పాల్గొన్నారు. ఎంఎస్ఈసిడిపి పథకం కింద ఏర్పాటు చేస్తున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ల (సీఎఫ్‌సీలు) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అమలులో ఎదురయ్యే అడ్డంకులను తక్షణమే అధిగమించాలని సూచించారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పర్ఫార్మెన్స్ (రాంప్) పథకం అమలులో భాగంగా, జిల్లా కలెక్టర్లు నేరుగా రంగంలోకి దిగాలని మంత్రి పిలుపునిచ్చారు. పథకాలు ఉన్నా, అవి వ్యాపారవేత్తలకు తెలిసినప్పుడే ఉపయోగపడతాయన్నారు. పిఎం విశ్వకర్మ పథకంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గల లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఇజిపి) అమలు స్థితిగతులను కూడా మంత్రి సమీక్షించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సమాచారం సులభంగా అందించే ఉద్దేశంతో ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను రూపొందించాలని మంత్రి ప్రతిపాదించారు. ప్రాథమిక సమాచారం కోసం ఎంటర్‌ప్రెన్యూర్లు వేచి చూడాల్సిన అవసరం ఉండకూడదన్నారు.




ఎంఎస్ఎంఇ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

# ఆదాయ పన్ను విభాగం చీఫ్ కమిషనర్‌గా అనిల్ కుమార్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయపన్ను విభాగం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల పిన్సిపాల్ చీఫ్ కమీషనర్‌గా మోరంపూడి అనిల్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో భాధ్యతలు స్వీకరించారు. 1990 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన అనిల్‌కుమార్ స్వస్థలం ఏలూరు సమీపం లోని లింగపాలెం. వ్యవసాయ కుటుం బానికి చెందిన సత్యనా న్రాయణ, కమల కుమారి దంపతులకు జన్మించిన ఆయన వివిధ హోదాల్లో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, బెంగుళూరు,ముంబయిలలో పనిచేశారు. ప్రస్తుతం కేరళ,లక్షద్వీప్‌ల ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా పనిచేస్తు న్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ,తెలంగాణ రీజియన్‌కు ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా పనిచేస్తు న్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ,తెలంగాణ రీజియన్‌కు ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా తెలుగు వ్యక్తి భాధ్యతలు చేపట్టారు.

'దేశంలో అధిక ఆదాయం వచ్చే వాటిలో ఒకటైన ఆంధ్ర, తెలంగాణ రీజియన్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని వెల్లడించారు.

## తల్లినీ, చెల్లినీ కోర్టుకు లాగడం.. వారి ఆస్తులు కొట్టేయడం జగన్ విజయమా?:హోం మంత్రి అనిత

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతి పవర్ షేర్ల వివాదంలో వైకాపా అధ్యక్షుడు జగన్ వ్యవహారిస్తున్న తీరు ఆయన డబ్బుపిచ్చికి,దుర్బుద్ధికి,విపరీల మనస్తత్వానికి నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. 'ఎక్కడైనా తండ్రి చనిపోతే ...తల్లి,చెల్లి భాధ్యతల్ని కుమారుడు తీసుకొని వారి బాగోగులు చేస్తారు. అస్థిలో వాటా ఇవ్వకుండా తల్లిని,చెల్లిని జగన్ కోర్డుకు లాగారు. నైతిక విలువల్లేని ఆయన...ప్రజా జీవితంలో ఉండేందుకు ఏ విధంగా అర్హుడు?తండ్రి పంచిన ఆస్థిని చెల్లికి దక్కకుండా అడ్డుపడటం...తల్లి,చెల్లిపై ఎన్‌పీఎస్‌టీలో కేసు వేయడం.అక్కడేదో గొప్ప విజయం సాధించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు'అని అనిత మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.'రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నప్పుడే సరస్వతి పవర్‌లో విజయమ్మ షేర్ హోల్డర్.అప్పట్లోనే పల్నాడు జిల్లాలో భూములు కేటాయించారు. జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక లీజు గడువు పొడిగించుకోవడంతో పాలు,కృష్ణా నుంచి నీటి సరఫరాకు ఉత్తర్వులిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వికాట్ అనే సంస్థ భారతి సిమెంట్‌లో 51 శాతం షేర్లు రూ.5వేల కోట్లతో కొనుగోలు చేసింది.

మిగతా 49 శాతం షర్లలో జగన్‌కు,షర్మిలకు సమాన వాటా ఉన్నప్పటికీ...ఆమెకు ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆస్థుల పంపకం సమయంలో సరస్వతీ పవర్‌లో విజయమ్మకు 100 శాతం వాటా ఇచ్చి,దానికి బదులు బెంగుళూరు లోని అస్థుల్ని జగన్ చేజిక్కించుకున్నారు. ఇప్పుడు షేర్లు మొత్తం తనకే కావాలంటూ కుటుంబసభ్యుల్నీ రోడ్డుపైకి లాగారు' అని అనిత దుయ్యబట్టారు. 'సరస్వతి పవర్‌లో జగన్కుఉ చెందిన 74,26,294 షేర్లు ఆయన భార్య భారతికి ఉన్న 40,50,000 షేర్లును అన్ కండిషనల్ గిఫ్ట్ డీడ్ రూపంలో 2021 జులై 26న విజయమ్మకు బదిలీ చేశారు. క్లాసిక్ రియాలిటీలో 12 లక్షల షేర్లను ఒక్కొక్కటీ రూ.27 చొప్పున రూ.40 కోట్లకు పైగా వెచ్చించి విజయమ్మ కొనుగోలు చేశారు. ధనదాహంతో వాటిని దక్కించుకునేందుకు జగన్‌రెడ్డి నీచమైన చర్యలకు పాల్పడ్డారు.'అని అనిత పేర్కొన్నారు.

# సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యంపై హైకోర్టు అసహనం

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సివిల్ వివాదం కేసు రాజీ చేసుకోవాలని పోలీసులు వేధించడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. బెదిరించి కేసును రాజీ చేసుకోవాలని పోలీసులు ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించింది. పోలీసులు ఏం చేస్తున్నారో కోర్టుకు తెలియదని అనుకోవద్దని చెప్పింది. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయకుండా తీరుబడిగా మీకు ఇష్టం వచ్చినప్పుడు నమోదు చేయడం ఏమిటని నిలదీసింది. పోలీసులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. పిటిషనర్ పఠాన్ కరీంసా వ్యవహారంలో జోక్యం చేసుకోరాదని, జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల ఎస్ఎహెచ్ఒను హెచ్చరించింది. పోలీసుల నిర్బంధంలో ఉన్న వైసిపి కార్యకర్త పఠాన్ కరీంసా కోర్టులో హాజరైన విషయాన్ని రికార్డుల్లో నమోదు చేసింది. ఆయన భార్య పఠాన్ సైదా బీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూసే స్తున్నట్లు జస్టిస్ రావు రఘు నందన రావు, జస్టిస్ జగడం సుమతి డివిజన్ బెంచ్ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. తన భర్తను పోలీసులు ని ర్బంధించి కోర్టులో హాజరుపర్చలేదంటూ సైదా బీ పిటిషన్ వేశారు. కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసులు పఠాన్ కరీంసాను హైకోర్టులో హాజరు పర్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

నెం. 131 to 133AE/e-procurement/2025-26, తేది: 26.07.2025

గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, ఏలూరు పరిధిలో CSCs నిధుల నుండి మంజూరు కాబడిన 3 పనులకు అంచనా విలువ: రూ.54.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు స్వీకరణ తేది: 01.08.2025 నుండి 08.08.2025, మ.3.00 గం.ల వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in లో పొందవచ్చును. ఫోన్: 9100121214.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, రూరల్ వాటర్ సప్లై & సానిటేషన్ డివిజన్, ఏలూరు

DIPR.No.17148/CL/Advt/1/1/2022-23, తేది: 30.07.2025

## 2030 నాటికి వంద శాతం జిఇఆర్ సాధిస్తాం: ఎస్పిడి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2030 నాటికి వంద శాతం స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) సాధించేందుకు సెకండరీ విద్యను పునర్నిస్తున్నామని సమగ్ర శిక్షణా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఢిల్లీలో జరిగిన జాతీయ విద్యా విధానం-2020 ఐదో వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ...'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ ద్వారా పాఠశాలల్లో విద్యా స్వరూపాన్ని మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద తల్లిదండ్రులు,టీచర్ల సమావేశం' నిర్వహించిన గిన్నెస్ రికార్డు సాధించాం. మెగా పీటీఎంలో 53.4 లక్షల మంది పాల్గొన్నారు'. విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం,బాలికా రక్ష,వృత్తి విద్య,కెరీర్,మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఏర్పాటు,రవాణా భత్యం,విద్యార్థుల విజయగాథలను వివరించారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అవు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-08-25) అక్కయ్యపాలెం జీఎల్: PI90SGL12398858, 12472679, 12609730, 12631554, 12619892, 12672856, 12723190, 12824151, 12824978. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్: PBV8SGL11364508, 11838304, 12297140, 12313744, 12314520, 12355259, 12376924, 12426261, 12431428, 12500289, 12515123, 12515686, 12653345, 12701260, 12761476, 12798771. అనంతపూర్ కళ్యాణదుర్గ్ రోడ్ I: PIV9SGL12568135, 12724375, 12724813. అనంతపూర్ సుభాష్ రోడ్ I: PGA7SGL12354654, 12401040, 12567835, 12601431, 12620806, 12671555, 12694837, 12696152, 12712179, 12711047, 12741054, 12797124. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కిల్ I: PJU6SGL12490693, 12599367, 12735116, 12774080, 12796521. భీమవరం భీమవరం జీఎల్: PEG7SGL12342087, 12475846, 12834403. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I: PKI4SGL12500200, 12499991, 12687112, 12690144. చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్ I: PJU5SGL12477261, 12477132. చీరాల సంత బజార్ I: PEJ9SGL12346417, 12431670, 12431310, 12477020, 12547129, 12561679, 12564818. (12-08-25): కడప భాగ్యనగర్ కాలోనీ I: PGA9SGL12843861. దాబాగార్డెన్స్ జీఎల్: PI55SGL12314905, 12401517. ద్వారకానగర్ జీఎల్: PI52SGL12317192, 12356285, 12376933, 12414299, 12434496, 12460180, 12459561, 12536947, 12550894, 12552263, 12628351, 12742173, 12760769. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్: PEG8SGL12391352. గుడివాడ బిజిఎల్: P563SGL11932377, 11936008, 12037615, 12450363, 12642071, 12691792, 12690109, 12754664. గూడూరు: P5N7GOL5498224, 11077555. గుంతకల్ వెజిటేబుల్ మార్కెట్ జీఎల్: PBV9SGL12712208. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్: PEK1SGL12740697. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్: PEG4SGL12317521, 12314716, 12363091, 12561361, 12584956, 12607611, 12631142, 12646895, 12693478, 12801975, 12822791, 12820315. జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జీఎల్: PGH1SGL12336638, 12356948, 12397460. కొత్తపేట గుంటూర్: P73FSGL12375453, 12756967. (13-08-25) కదిరి ఎన్‌టీఆర్ సర్కిల్ I: PIW8SGL12357550, 12377945, 12428949, 12448124, 12512030, 12667142, 12694527, 12693888, 12732472. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్: PBW1SGL12364858, 12432407, 12632958, 12633145, 12762821, 12795085, 12826772. కాకినాడ సర్పవరం జంక్షన్ I: PIW2SGL12713953. కంచర పాలెం జీఎల్: PI54SGL12311667, 12383898, 12378130, 12469553, 12591963, 12631175, 12620463, 12671070, 12692214, 12761204. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్: PEG5SGL12646890, 12833220. కూర్మన్నపాలెం జీఎల్: PI57SGL12341606, 12459568, 12468375, 12506988, 12515927, 12549302, 12546508, 12547301, 12547724, 12551087, 12593392, 12593805, 12600538, 12609891, 12602245, 12693775, 12697923, 12691422, 12698352, 12780550, 12772922, 12794904, 12795214. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్: PBW2SGL12315419, 12315730, 12315888, 12527447, 12546422, 12771847, 12802321. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కిల్ I: PEG6SGL11852816, 11857664, 11925413, 12319913, 12319775, 12320090, 12371277, 12379288, 12420443, 12420880, 12418729, 12435812, 12453851, 12455384, 12454783, 12455702, 12455205, 12453279, 12455914, 12480826, 12477460, 12496806, 12510612, 12513097, 12512579, 12536276, 12535534, 12532879, 12534768, 12632304, 12715263, 12734934, 12734705, 12775813, 12781123, 12823131, 12843098. (14-08-25): మధురవాడ జీఎల్: PI93SGL12527539. మర్రిపాలెం జీఎల్: PI94SGL12339465, 12449625, 12516061, 12516282, 12741055, 12741453, 12782797, 12836854. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్: PEO1SGL12611712, 12610217, 12609662, 12698142. నరసారావుపేట్ అరుండేల్ పేట్ జీఎల్: PEO2SGL12343938, 12339773, 12621285, 12620785, 12644028, 12642573, 12645076, 12644741, 12772587, 12826822. నర్సీపట్నం మైన్ రోడ్ I: PIW7SGL12345471, 12382698, 12395080, 12426028, 12607448, 12611219, 12695955, 12736389, 12783622. నెల్లూర్ బిజిఎల్: P468SGL12611125, 12717968. నెల్లూర్ జీఎల్: P19ISGL12414332, 12409087, 12415053, 12408634, 12414724, 12434309, 12781775. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్: PXB4SGL12311176, 12373606, 12377164, 12480514, 12752551. నెల్లూర్ వేదయపాలెం జీఎల్: PXB5SGL12362699, 12430358, 12430770, 12551720, 12552100, 12543111, 12573507, 12602096, 12698997, 12699604, 12699884, 12700091, 12699745, 12756241. కొత్త గాజువాక జీఎల్: PI53SGL12344056, 12393008, 12494642, 12670432, 12712457, 12759777, 12758941, 12775147, 12798183, 12826273. (16-08-25) పాత గాజువాక జీఎల్: PB47SGL12381151, 12528253, 12571310, 12571656, 12650385, 12697599, 12698313, 12698891, 12701134, 12700165, 12699593, 12751096, 12778453. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్: PEJ8SGL11930110, 12310226, 12309858, 12333299, 12352645, 12352773, 12516709, 12551615, 12625414, 12652526, 12666574, 12733656, 12753756. పెద్దవాల్తైర్ జీఎల్: PI56SGL12371916, 12478266, 12477340, 12627910, 12672740, 12689220, 12762659, 12843361. పెందుర్తి జీఎల్: PI92SGL12313157, 12312745, 12317609, 12313599, 12358104, 12357786, 12378874, 12372884, 12379149, 12414820, 12489171, 12488496, 12517100, 12531757, 12625443, 12676108, 12712666, 12721460, 12720800, 12731091, 12762297, 12821116. పీలేరు కడప రోడ్ జీఎల్: PEG3SGL12339497, 12382044, 12374557, 12390782, 12669504, 12673275, 12717082, 12735523. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్: PGC5SGL12430692, 12491208, 12505496, 12643639, 12661711, 12709772, 12718628, 12736315, 12737173, 12739446, 12772733, 12795990, 12832822. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్: PBW3SGL12610394. రవీంద్ర నగర్ జీఎల్: PI95SGL12313910, 12343981, 12551952, 12543688, 12572078, 12712583, 12779651, 12791884, 12804052, 12832076. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్: PBW4SGL12314498, 12313067, 12313445, 12313978, 12312600, 12311976, 12313507, 12335968, 12338979, 12391256, 12432529, 12534066, 12544092, 12624555, 12640949, 12663024, 12697731, 12716834, 12719916, 12710120, 12716565, 12757284, 12750335, 12780130, 12780703, 12796083, 12820131, 12834504. (18-08-25) శ్రీకాకుళం రామలక్ష్మణ జీఎల్: PBW5SGL12478924, 12732353. శ్రీకాళహస్తి మైన్ రోడ్ జీఎల్: PGC6SGL12319611, 12318805, 12319309, 12359267, 12364574, 12357158, 12356722, 12357366, 12545101, 12572253, 12629267, 12776258, 12799870, 12797092, 12792912, 12793321. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్: PBW6SGL12360096, 12451257, 12513833, 12547455, 12567087, 12665474. సూళ్లూరుపేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్: PBW7SGL12335518, 12336096, 12418564, 12434136, 12487588, 12508483, 12647258, 12645024, 12711726, 12776621. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్: PBW8SGL12312814, 12372537, 12397662, 12417087, 12477032, 12507885, 12551290, 12544075, 12611308, 12665076, 12665328, 12693374, 12692654, 12720797, 12797887, 12819775. తణుకు వేల్పూర్ రోడ్: P6I4SGL12448104. తగరపువలస భీమిలి రోడ్ I: PIW6SGL12383399, 12396916, 12733143, 12782916. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్: PMB8SGL12400120, 12601815, 12630937, 12711501, 12804645, 12819479. తిరుపతి బిజిఎల్: P442SGL12317259, 12321070, 12357029, 12414171, 12458097, 12459919, 12571047, 12611438, 12627609, 12645586, 12692793, 12719792, 12741839, 12757771, 12805318, 12805263, 12838752. (19-08-25) తిరుపతి లీలమహల్ జీఎల్: PNB1SGL12518203, 12624025, 12792928. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్: PNB2SGL12363713, 12363967, 12400461, 12581734, 12581947, 12581475, 12735300. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్: PMB9SGL12319672, 12474664, 12602296, 12779570. తుని సినిమా రోడ్ జీఎల్: PBW9SGL12779560, 12826994, 12825108. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్: PGH4SGL12393257, 12651761. విజయవాడ అజిత్ సింహ్ నగర్ జీఎల్: PLB9SGL12380856, 12564014, 12632769, 12632478, 12631753, 12666503, 12740376, 12744340, 12744377, 12746143, 12743745. విజయవాడ భవానీపురం జీఎల్: PMB1SGL12310184, 12458181, 12530032, 12628629, 12620944, 12700576, 12760859. విజయవాడ ఏలూరు రోడ్ జీఎల్: PMB2SGL11898366, 12456989, 12477187, 12494656, 12794290. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్: PMB7SGL12775340. (20-08-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్: PMB6SGL12311000, 12346606, 12341259, 12383738, 12373554, 12450555, 12498340, 12495021, 12495563, 12498822, 12497151, 12499395, 12573878, 12574063, 12593378, 12593587, 12592683, 12593121, 12627726, 12628099, 12652431, 12694514, 12693998, 12740893, 12774771, 12832167. విజయవాడ లబ్బీపేట్ జీఎల్: PGA8SGL11986602, 12567040, 12566606, 12567444, 12566856, 12593285, 12805420, 12805561, 12796378, 12805221. విజయవాడ వన్ టౌన్ జీఎల్: PMB3SGL12311489, 12731450, 12841641. విజయవాడ రామవరపాడు జీఎల్: PMB5SGL12458782, 12836967, 12836286. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్: PMB4SGL12374999, 12646874, 12754781, 12775649, 12775081, 12780406. వైజాగ్ బీజీఎల్: P408SGL12317364, 12363822, 12515411, 12543315, 12573103, 12620178, 12625659, 12739429, 12753722, 12795118. వైజాగ్ గోపాలపట్నం జీఎల్: PB91SGL12429809, 12462020, 12473386, 12529939, 12552004, 12609386, 12648382, 12689404, 12699200, 12739521. విజయనగరం ఏ జె రోడ్ జీఎల్: PBX1SGL10989129, 11579711, 12383154, 12394587, 12525533, 12632905, 12665728, 12699424, 12698843, 12793698, 12818021, 12821297, 12839820. విజయనగరం ఎంజి రోడ్ జీఎల్: PCZ4SGL12573364.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

-మహాత్మా గాంధీ

# 'సిందూర్' పై చర్చ అనంతం!

అమెరికా వాణిజ్య ఒప్పందానికీ, భారత్ పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణకూ శ్వేత సౌధాధినేత డొనాల్డ్ ట్రంప్ లింకు పెట్టడాన్ని భారత్ ఆది నుంచీ తీవ్రంగానే వ్యతిరేకించింది. అయినా కాల్పుల విరమణ జరగ్గానే ట్రంప్ తన వల్లనే యుద్ధం ఆగిందని చెబుతూ ఒకటికి పదిసార్లు పదేపదే చెప్పుకుని భారత్‌లో అధికార పక్షానికి మధ్య చిచ్చు రేపారు. ఎందుకంటే భారతదేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే విషయంలోనూ, ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ జెండా పాతాలన్న కేంద్ర ప్రభుత్వ దృఢసంకల్పానికి విపక్షాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఆ మాట మీదే నిలుచున్నారు. ఆనాటి నుంచి ఆపరేషన్ సిందూర్‌పై చర్చలపై ఒక విమర్శ కూడా చేయలేదు. ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని ముందుకు సాగింది. తీరా భారత్, పాక్‌ల మధ్య కాల్పుల విరమణలో 'ట్రంప్' జోక్యాన్ని మాత్రం కాంగ్రెస్ తీవ్రంగా నిరసిస్తోంది. ట్రంప్ మాత్రం పదేపదే తానే 'అణు యుద్ధం ఆపానంటూ వల్లె వేస్తున్నారు. భారత భూభాగంపై ట్రంప్ జోక్యమేమిటో స్పష్టంకాక విపక్షాలకు చిర్రెత్తుకొచ్చింది. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెడితే విపక్షాలు సంతోషిస్తాయని అనుకున్నా కానీ, అలా జరిగినా వారిలో ఆనందంలేదని పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్‌ను దుయ్యబట్టే వరకు వెళ్లింది. అంటే భారత్, పాక్‌ల మధ్య యుద్ధం ఆగినా భారత్‌లో అధికార, విపక్షాల మధ్యన మాటల యుద్ధం ఆగలేదు. యుద్ధం ఆగడం, కాల్పుల విరమణ వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఏకాభిప్రాయం లేనట్లు అర్థమవుతోంది. ఈ అంశాలపై కాంగ్రెస్ సీనియర్ నేతలు శశిథరూర్, కేంద్ర ప్రభుత్వానికి ప్రశంసలు అందిస్తున్నారు. కొందరి నేతల ధోరణి పార్టీ లైన్ మీదలేదు. అయినా పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్'పై జరుగుతున్న చర్చల్లో కాంగ్రెస్ ఏమాత్రం సంతృప్తి పడినట్లు లేదు. తాజాగా 'ఆపరేషన్ మహదేవ్'లో పహల్గాం ముష్కరులు హతమవడాన్ని విపక్షాలు ఏ కోశానా సంతృప్తి వ్యక్తంచేయలేకపోయారు. మరోకాంగ్రెస్ సీనియర్ నేత పహల్గాం దుష్కృత్యంలో ఉగ్రవాదులను ఉసిగొల్పిన అంశంలో పాక్‌కు క్లీన్ చీట్ఇవ్వడం కూడా కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకిస్తోంది. పాక్ ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేయడం, 125 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టడం, 9ఉగ్రవాదుల శిబిరాలను నేలమట్టం చేయడం, ఇవన్నీ ఆపరేషన్ సిందూర్ విజయాలేనని అమిత్ షా స్పష్టం చేసినా ఎందుకో విపక్షాలు మరేదో జరగలేదనే అభిప్రాయపడ్తున్నాయి. ఉగ్రవాదులు చైనా రేడియో వ్యవస్థను వాడుకుంటూ సందేహాస్పద సంభాషణలు జరుగుతుండడంతో పహల్గాం ఉగ్రదాడుల్లో పాల్గొన్న ఆచూకీ భారత సైన్యం కనుగొంది కాల్చి పారేసింది.

ఆపరేషన్ సిందూర్‌పై చర్చ చరిత్రలోతుల్లోకి వెళ్లిపోయింది. అమిత్ షా ప్రసంగంలో కాస్త కసి కనిపించింది. ప్రతీకారం తీర్చుకోగలిగామన్న ఉత్సాహం కనిపించింది. చివరకు మాటల యుద్ధంలో అమిత్ షా నేరుగా కాంగ్రెస్‌పై బాణాలు సంధించారు. 2005 నుంచి 2009 వరకు కాంగ్రెస్ హయాంలో 27 ఉగ్రదాడులు జరిగితే చేవచచ్చి కూర్చున్నారన్న అంశాన్ని లేవనెత్తారు. భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసుకున్న ఒప్పందం వల్లనే పాక్ ఆక్రమిత కశ్మీర్ ఉనికిలో ఉందన్న వాదనను తెరపైకి తెచ్చారు. తాతల నాటి సంగతులు ప్రస్తావనతో కాంగ్రెస్ గట్టిగా వాదులాడడం తప్పనిసరి అయిందేమో అన్నట్లు ఎవరి వాదన వారు వినిపించారు. పాక్ దాడికి సిద్ధమౌతుందని అమెరికా ఉపాధ్యక్షుడు బెదిరించగానే పాక్ బులెట్‌లకు శతఘ్నితో సమాధానమిస్తామని బదులిచ్చామని అంత కంటే 'కాల్పుల విరమణ'లో ట్రంప్ పాత్ర ఏమీలేదని పదేపదే పాలకపక్ష నేతలు స్పష్టం చేశారు. మూడు దేశాలు తప్పమొత్తం ప్రపంచ దేశాలన్నీ భారత్‌కే నైతిక మద్దతు పలకడాన్ని గొప్ప విశేషంగా గుర్తించాల్సిందేనని ప్రధాని మోడీ లోక్‌సభలో 'సిందూర్' పై జరిగిన చర్చలో బదులిచ్చారు. అన్నిరకాల ఉగ్రవాదానికీ కాంగ్రెస్ చేసిన తప్పిదాలేమూలం అని ప్రకటించడం విపక్షం అంగీకరించలేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్ స్వాధీనం జరుగుతుందని భారత్ తన సత్తా చూపుతుందనుకుంటున్న తరుణంలో కాల్పుల విరమణ కాంగ్రెస్‌కు నచ్చినట్లులేదు. అందుకే నేమో! ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని ఒకానొక సందర్భంలో స్పష్టంగా ఖండించినా దానిని పరిగణనలోకి తీసుకోకుండా విపక్షాలు ఎదురు వ్యాఖ్యలు చేశాయి. ఉగ్రవాదులు పాకిస్థానీయులు కాదని మాజీ కేంద్రహోంమంత్రి పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి చిర్రెత్తుకొచ్చింది. ఏమయితేనేం పాక్‌ఆక్రమిత కశ్మీర్‌భారత్‌లో కలిసేరోజు ఎంతోదూరంలో లేదని కేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముక్తాయింపునిచ్చారు. లోక్‌సభలో జరిగిన చర్చ ఎలాసాగినా సైనికులకు నైతికస్థైర్యం దెబ్బతీసేదిగా ఉందని అధికారపక్షం కాంగ్రెస్‌పై విరుచుకుపడింది. ఇలా ఇరు పక్షాలు అంగీకరించిన ఒకే అంశంపై విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తీకరిస్తూ సభసాగింది. ఎంత సేపూ జరిగినఅంశాలలో విజయం సాధించామనో, రక్తపాతం తప్పిందనో చర్చకన్నా, వైఫల్యాల పేరిటకొన్ని కొరుకుడుపడని అంశాలను ఎత్తిచూపడమే చర్చలో ప్రధానాంశాలుగా మారాయి. 'రాజకీయ సంకల్ప బలం' పేరిట కొత్త ఔచిత్యాలను విపక్షనేత రాహుల్‌గాంధీ ప్రస్తావించడంపెద్దగా స్పందన లేనిదిగా మిగిలిపోయింది. ఎవరి వివరణ వారివ్వగానే అక్కడితో చర్చఆగిపోయి ఉంటే బాగుండేది. కానీ అప్రస్తుత అంశాలతో వాగ్బాణాలు వేసుకోవడం ఈ చర్చ ఇంటా బయటా కొనసాగేందుకు ఆస్కారమిస్తోంది.

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



జార్జ్ మెక్ డొనాల్డ్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సెనెకా

## ప్రజావాక్కు



### ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్యలు

**భారతదేశంలోని** ప్రముఖ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు ఇటీవల తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. 2014నుంచి 2021 వరకు ఐఐటీలు, ఎన్ఐటీలు, ఇతర కేంద్ర సంస్థల్లో 122మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2022-24 మధ్యలోనూ 15కి పైగా ఘటనలు వెలుగు చూశాయి. ఈ విషాద ఘటనలుపోటీ, మార్కుల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాల భారం, కులపరమైన వివక్ష, మానసిక ఆరోగ్యానికి సరైన సహాయ వ్యతిరేకత వంటి కారణాలతో పెరుగుతోంది. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు కూడా తీవ్రమైన మానసిక వత్తిడికి దారితీస్తున్నాయి. విద్యా సంస్థల్లో మితిమీరిన పోటీ, మిత్రబంధాల కొరత, వ్యక్తిగత సమస్యలను పంచుకునేందుకు కలిసొచ్చే వాతావరణం లేకపోవడం కూడాప్రధాన కారణాలు. ఇటీవలి ఘటనల్లో కుల వివక్ష, ఆర్థిక అసమానతల వల్లకూడావిద్యార్థులుతీవ్రమనోభంగానికి గురవుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దరఖాస్తులను పరిశీలించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి. గత సంవత్సరం ఏప్రిల్ నెల నుండి నేటికీ దాదాపు సంవత్సర కాలం పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి. ఇండ్లస్థలాల అక్రమణం గురించి రెవెన్యూ అధికారులకు పోలీస్‌అధికారులకు ఇచ్చి సంవత్సరకాలం నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి తిరిగి విసిగివేసారిపోవడం జరుగుతుంది. దరఖాసు_దారులలోవికలాంగులు ఎస్సీ ఎస్టీ దరఖాస్తుదారులు ఉన్నారు.

- రాపాక రవీందర్, జనగామ

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

**భూమి** చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చేఅవకాశం ఉంది. వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం, అప్పర్ మానేరులాంటి ప్రాజెక్ట్స్‌తోపాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. ఇంకా అభివృద్ధి చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### టిసిఎస్ లేఆఫ్

**అత్యధిక** లాభాలు పొందుతున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తమ కంపెనీ నుంచి 12000 మంది మధ్య, సీనియర్ సర్వీసు కలిగిన ఉద్యోగులను లే ఆఫ్ ద్వారా తొలగించాలని తీసుకున్న నిర్ణయం ఉద్యోగులలో తీవ్రనిరాశ, నిస్పృహలు చోటు చేసుకోవడం ఖాయం. అలాగే మైక్రోసాఫ్ట్ కంపెనీ కూడా 9000 మంది తమఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. మధ్య వయసు దరిదాపులకు వస్తున్న వీరు మరల ఎక్కడ ఉద్యోగం వెతుక్కోవాలి? ఎవరు తీసుకుంటారు? ఈ తొలగింపులకు కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్. దీనిద్వారా ఐటి సంస్థలు ఉద్యోగులకన్నా అధికమైన ప్రయోజనం కలుగుతుందట. ఏటా లక్షల్లో ఇంజనీర్లు తయారవుతున్నారు. వేలల్లోనే ఉపాధి అవకాశాలు ఉంటాయి. నిరుద్యోగ రాక్షసి వికృత చేష్టలు చేసే అవకాశం పుష్కలంగా ఉంటుంది. భవిష్యత్తు భయంకరంగా కనబడుతోంది. టెక్నాలజి పెరుగుదల వినాశనానికి దారితీయకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ పరిష్కారానికి కొత్తదారులు కనిపెట్టవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సబ్సిడీ చేప పిల్లలు పంపిణీ చేయాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం వర్షకాలం ప్రారంభమైన నేపథ్యంలో మత్స్యకారులరు సబ్సిడీ చేప పిల్లలు ఇప్పటికీ అందించలేదు. పంపిణీలో జాప్యం జరుగుతుంది. దీంతో మత్స్యపుకారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఏర్పాట్లు చేయాలి. వర్షకాలం ప్రారంభమైన ఇప్పటికీ చాలారోజులైంది. కావునా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులలో, చేప పిల్లలను వదలడానికి అధికారులు స్పందించి వెంటనే సబ్సిడీ చేప పిల్లలను పంపిణీ చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా

### పేదల గురించి ఆలోచించండి

**వయసులో** ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పని చేయగల స్థితిలో ఉన్న వారికి డబ్బులివ్వడం తప్పు అవుతుంది. కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పని చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తపెనపలా అవుతుంది. కార్పొరేట్ శక్తులకు సాయం చేయడం ఎమ్‌పిల జీతాలు పెంచటమే కాదు, పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీవన నైపుణ్యాలపై ఆధునిక టెక్నాలజీ ప్రభావం

**అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో మానవతా విలువలు, ఆత్మీయ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తూనే సరైన దిశానిర్దేశంతో సద్విమర్శనాత్మక ఆలోచన మార్గాలను అన్వేషిస్తూ కౌమార దశ నుండే సాంప్రదాయ ఆధునిక సాంకేతిక పద్ధతుల మేళవింపులో జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహనను పెంపొందించుకోవల్సి ఉంటుంది అనేభావన లేకపోలేదు. విద్యావ్యవస్థలో ఉన్నత స్థాయి దశ నుండే విద్యార్థుల్లో పరస్పర భావాలు స్వీకరించే స్వభావం, ఇతరుల పట్ల ద్వేషం లేని, ఆత్మీయ సంబంధాలను పటిష్టవంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత లాంటి అంశాలపై బోధకులు తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మానవులకు జఠిలమైన అత్యవసర పరిస్థితులను చేధించడంలో ఉపకరణాలుగా సహకరిస్తాయి. కానీ సహజ సిద్ధమైన మానవీయ విలువల్లో మానవ సంబంధాలు జీవన విధానాల్లో సమాజానికి ఉపయోగకరమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడానికి విద్యతోపాటు, సభ్యత, సంస్కారం కలిగినటువంటి మానవీయ దృక్కోణాలను పాఠశాల విద్యాస్థాయి నుండే తెలుసుకోవాల్సిన అవసరం కొంతైనా ఉంటుంది.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక ఉపకరణాల వినియోగం సాంప్రదాయ మానవీయ విలువలు కలిగిన జీవన విధానాలలో సమ్మిళితమై పురోగమిస్తుండటం, ఫలితంగా తార్కికంగా ఆలోచించే పద్ధతిక్రమంగా కనుమరుగైపోతూ మానవీయ కోణంలో ఆలోచించే విధానం మానవ సంబంధాలు జీవన నైపుణ్యాల మధ్య వ్యత్యాసం పెరుగుతుందా అనే సంశయం ఏర్పడుతుంది. సహజమైన మానవ మేధస్సు శాస్త్రవేత్తల ఆలోచన విధానాలకు ప్రతిరూపమైన కంప్యూటర్ పరిజ్ఞానం మీద ప్రతి విషయానికి ఆధారపడటమే కాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాచార వ్యవస్థ జీవన విధానాల్లో అవసరాలకు అనుగుణమైనటువంటి సౌకర్యాలతో ఎదురయ్యే అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనే రీతిలో టెక్నాలజీ అందుబాటులోకి వస్తున్నప్పటికీ సమాజంలో మనుషుల మధ్య మానవతా విలువలు ఆత్మీయత అనురాగాలకు దూరంగా ఎవరికి వారు యమునా తీరే అనే రీతిలో మానవ సంబంధాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థలు మరింత దూరం పెంచుతున్నాయి. వీటికితోడు కృత్రిమ మేధాశక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర టెక్నాలజీ వ్యవస్థలో సాంప్రదాయ విచక్షణ ఆలోచన విధానాలు చాలావరకు నిశ్శబ్దంగానే ఉంటున్నట్టు గోచరిస్తుంటుంది. ఒక విషయంపై ఆలోచించే విధానాలు స్వల్ప వ్యవధుల్లోనే సాంకేతికతో సౌలభ్యంగా మారుతున్నప్పటికీ సహజమైన మానవుని, మేధాశక్తి క్రమక్రమంగా కుదించిపోయే పరిస్థితులు రాక మానవేమోనని అనిపిస్తుంది. దీనికి కారణం సమాజంలోని మారుమూల ప్రాంతాలకు సైతం స్మార్ట్ ఫోన్ వినియోగం మానవుని ఒంటరిగా కూర్చుని అనుబంధాలకు ఆత్మీయతలకు దృశ్య రూపమే సమాధానం అనే రీతిలో నేటి ఆధునిక జీవన విధానాలను శాసిస్తుండడం గమనార్హం. విద్యార్థుల బాల్య దశ ప్రస్తుత ప్రపంచంలో ఆధునికతతో సమ్మిళితమైపోతున్నది. పుట్టిన పిల్లవానికి సమాజపరమైన అవగాహన వచ్చే వరకే సాంకేతిక ఉపకరణాలు పరిసరాల్లో ప్రభావితం చేస్తున్నాయి. పాఠశాల ప్రాథమిక విద్యా వ్యవస్థకు ముందు తల్లిదండ్రుల దగ్గర బాల్యంలో అనుకరణ మధ్య గడచిన కాలం ఒక ఎత్తు అయితే ప్రాథమిక విద్యా స్థాయిలో సహజసిద్ధమైన ఆలోచన కలిగి ఉన్న విద్యార్థి తరగతి గది నాలుగోడల మధ్య తప్పనిసరి అయి సాంకేతిక ఉపకరణాల పరిసరాల్లో ఉన్నటువంటి విషయాలపై సహజమైన రీతిలో ప్రతిస్పందించకపోవడం, సొంతంగా తెలుసుకోవాలనే ఆలోచనలో ఉన్న ఇష్టాన్ని కష్టంగానే పరిమితులకు లోబడి సర్దుబాటు చేసుకోవడం జరుగుతుందా అనే సందేహం ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో అవగతకం కాక మానవు. బాల్య దశలో ఉండే



సహజసిద్ధమైన ఆలోచనలు జీవులపై సానుభూతి వ్యక్తపరిచే విధానాలు వంటి విషయాల్లో కృత్రిమ సాంకేతికత మానవ మేధస్సుపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందనే భిన్న అభిప్రాయాలు సమాజంలో లేకపోలేదు. ఇందుకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే మానవ కోణంలో ఆలోచించే విధానాలను వ్యక్తపరిచే భావన నైపుణ్యాలను పెంపొందించవలసిన ఆవశ్యకత బోధకులపై ఉంటుందేమో. సహజ సిద్ధమైనటువంటి మానవ మేధస్సు చుట్టూ ఉన్న పరిసరాలపై సమీప దూరంలో కాకుండా టెక్నాలజీ ఉపకరణాలకే అతుక్కుపోయి ప్రపంచాన్ని అంతా ఒంటరిగా దృశ్యరూపంలో చూడటానికే అధిక కాలాన్ని వెచ్చించవలసిన పరిస్థితులు ప్రస్తుత సమాజంలో గోచరిస్తుండటం శోచనీయం. మానవుని అవసరాలకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమై కానీ మానవ సంబంధాల మధ్య అది కొంత ఎడబాటుని కలిగిస్తున్నదని చెప్పవచ్చు. పారిశ్రామిక, వ్యవసాయ, విద్యా, వైద్య తదితర రంగాలలో ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం మానవునికి ఎంతో సహకరిస్తున్నప్పటికీ మానవుని సహజ సిద్ధమైన ఆత్మీయత అనురాగాలు అనుబంధాల మధ్యకొంత దూరాన్ని పెంచే పరిస్థితులు ఏర్పడుతున్నాయనే సంశయం కలగక మానదు. విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగే దశలో కౌమారదశకు సమీపంగా తన భావోద్వేగాలను వ్యక్తపరిచేందుకు అనువైన పరిస్థితులు తన చుట్టూ ప్రతిబింబస్తూనే ఉంటాయి. ఇందుకు అనుగుణంగా ఏది తప్పు, ఏది ఒప్పు అనే విచక్షణ ధోరణి స్వీయ ఆలోచనత్మక విధానాలను బహిర్గతపరిచే విషయంలో విభిన్నమైన రీతిలో ఎదురయ్యే సంఘటనలపై సృజనాత్మక ఆలోచన విధానంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు నిర్దిష్టమైనలక్ష్యాలను ఏర్పరచుకునేందుకు ఆధ్యాత్మికతతో కూడిన విషయపరిజ్ఞానం అవసరమే. అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో మానవతా విలువలు, ఆత్మీయ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తూనే సరైన దిశానిర్దేశంతో సద్విమర్శనాత్మక ఆలోచన మార్గాలను అన్వేషిస్తూ కౌమార దశ నుండే సాంప్రదాయ ఆధునిక సాంకేతిక పద్ధతుల మేళవింపులో జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహనను పెంపొందించుకోవల్సి ఉంటుంది అనేభావన లేకపోలేదు. విద్యావ్యవస్థలో ఉన్నత స్థాయి దశ నుండే విద్యార్థుల్లో పరస్పర భావాలు స్వీకరించే స్వభావం, ఇతరుల పట్ల ద్వేషం లేని, ఆత్మీయ సంబంధాలను పటిష్టవంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత లాంటి అంశాలపై బోధకులు తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మానవులకు జఠిలమైన అత్యవసర పరిస్థితులను చేధించడంలో ఉపకరణాలుగా సహకరిస్తాయి. కానీ సహజ సిద్ధమైన మానవీయ విలువల్లో మానవ సంబంధాలు జీవన విధానాల్లో సమాజానికి ఉపయోగకరమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడానికి విద్యతోపాటు, సభ్యత, సంస్కారం కలిగినటువంటి మానవీయ దృక్కోణాలను పాఠశాల విద్యా స్థాయి నుండే తెలుసుకోవాల్సిన అవసరం కొంతైనా ఉంటుంది. ఏది ఏమైనా సమాజంలో కాలక్రమేణా వచ్చే జీవనవిధానాల్లో మానసిక శారీరక పరిస్థితుల్లో ఎదురయ్యే ఆటుపోట్లు అనేక సమస్యలను ఎదుర్కొనేందుకు స్వేచ్ఛ భావవ్యక్తీకరణతో ఆరోగ్యకరమైన, ప్రశాంతమైనటువంటి జీవన విధానాలను అలవర్చుకోవాలి. తనచుట్టూ పరిసరాల్లో సమూహాలతో నిరంతరం మంచి సంబంధాలు కలిగి మానవీయ కోణంలో ఉపయుక్తమైనటువంటి విధానాలతో అత్యాధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మానవ మనుగడలో మానవ సంబంధాలపట్ల సరైన వైఖరి కలిగి ఉండేవిధంగా భవిష్యత్ పౌర సమాజం కోసం ప్రతిఒక్కరూ నిర్దిష్టమైన జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ●

# విద్యార్థులకు 'సృజనాత్మక బోధన' పెంచాలి

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిరంతరం మార్పులకు లోనవుతున్నది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం పాఠశాలల శ్రేణి అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. అయితే, వీటి అమలులో విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టకుండా తీసుకునే కొన్ని నిర్ణయాలు, ముఖ్యంగా బోధనేతర కార్యక్రమాలపై దృష్టిసారించడం విద్యార్థులపై నష్టాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం పాఠ్యబోధన కంటే జాతీయ పఠనోద్యమం, మన బడి-నాడు నేడు, జాతీయ పథకాల అమలు, వోకేషనల్ శిక్షణలు, అభ్యాస పరీక్షలు, పరిశీలనా పత్రాలు, ఎంపికల పరీక్షల నిర్వహణ, సర్వేలు, పర్యవేక్షణ మోడ్యూళ్లు, ప్రగతి నివేదికలు, పబ్లిక్ రివ్యూ మీటింగ్‌లు వంటి ఎన్నో కార్యక్రమాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు తరగతుల బదులుగా ఈ కార్యక్రమాల నిర్వహణకే సమయం కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా విద్యార్థుల పాఠ్యబోధన తీవ్రంగా దెబ్బతింటోంది. దీనివల్ల విద్యార్థులు పాఠ్యపుస్తకాలపై పట్టుదలగా అధ్యయనానికి దూరమవుతున్నారు. పదో తరగతి వంటి కీలకస్థాయిలో కూడా విద్యార్థులకు తగినవిధంగా సిలబస్ పూర్తి చేయాలంటే గణనీయంగా సమయం అవసరం. కానీ తరచూ జరిగే బోధనేతర కార్యక్రమాలు చదువుల మాలిన్యానికి దారి తీస్తున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలల విషయానికొస్తే, అక్కడ బోధనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, శిక్షణ పద్ధతులు శ్రద్ధగా అమలవుతున్నాయి. అక్కడ ప్రభుత్వ కార్యక్రమాలుండవు. బోధనను ప్రధానంగా తీసుకుని, విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధంగా తయారు చేస్తున్నారు. ఫలితంగా విద్యా ప్రామా




ణికత, ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటున్నది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో వెనుకబడుతున్నారు. ఇక్కడే ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. ప్రభుత్వం విద్యను నైతికంగా అందించాలన్న ఉద్దేశంతో ఉందా? లేకపోతే విద్యార్థులు చదువుపై మక్కువ కోల్పోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అస్తిత్వం క్రమంగా తగ్గిపోవడానికే ఈ పరిస్థితులు దారితీస్తున్నాయా? ప్రజా వ్యవస్థలో సమాన విద్యావకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలా విభేదభరిత దృక్పథాన్ని అనుసరించడం అభ్యంతరకరం. అధికారులు ప్రైవేటు పాఠశాలలపై తరచూ తనిఖీలు చేస్తూ 'బోధన తప్ప ఇతర కార్యక్రమాలు ఉండకూడదు' అనే నియమాలు అమలు చేస్తుంటారు. మరి అదే నియమం ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు వర్తించదు? ఉపాధ్యాయుల సమయాన్ని శిక్షణలకూ, సమావేశాలకూ వినియోగించడం కాకుండా బోధనకు అనుమతిస్తే విద్యార్థులకు మెరుగైన మౌలిక విద్య కల్పించగలుగుతారు. ఈ పరిస్థితిని మార్చాలంటే మూడు కీలకఅంశాలపై దృష్టిసారించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు కనీసం 80శాతం సమయాన్ని కేటాయించాలి. అనవసరమైన బోధనేతర కార్యక్రమాల నిర్వహణపై నియంత్రణ అవసరం. ఉపాధ్యాయులను అకాడమిక్ పనులలో నిమగ్నం చేసేందుకు వేరే శాఖల కార్యక్ర మాల నుండి విముక్తి ఇవ్వాలి. విద్యార్థుల చదువుపై మళ్లీ ఆసక్తి కలిగించేలా సృజ నాత్మక బోధనా విధానాలు తీసుకురావాలి. సారాంశంగా చెప్పాలంటే, బోధనేతర కార్యక్రమాల మోయలేని భారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోంది. ప్రభుత్వం నిజంగా సమర్థవంత మైన విద్యను అందించాలనుకుంటే, బోధనకు ప్రాధాన్యత నిచ్చే విధానాలపై దృష్టి సారించాలి. లేకపోతే 'బడి బడిలా ఉండదు - చదువు చదువులా ఉండదు' అన్న వాక్యం వాస్తవమైపోతుంది. ●

# రైలు రాయితీల కొనసాగింపు సామాజిక అవసరం

అప్పన్న గొనప

భారతదేశ రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థల్లో ఒకటి. రోజుకు సుమారు 2.3 కోట్ల మంది ప్రయాణికులు ఈ రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నా రు. ఈ సంఖ్యలో చాలామంది వృద్ధులు, ఉద్యోగులు, చిన్న వేతనదారులు వంటి సామాన్యులే ఎక్కువ. అలాంటి రవాణా వ్యవస్థలో వృద్ధులు గతంలో కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు పొందుతూ వచ్చారు. వృద్ధుల కోసం ప్రయాణ టిక్కెట్లపై రాయితీలు, పాత్రికేయులకు ఉచిత రైలు పాస్‌లు ఇవ్వడం ఒక సమయంలో సాధారణంగా ఉండేది. కానీ 2020లో కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయోజనాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రజలు అప్పట్లో ఆ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించారు. అయితే ఇప్పుడు కరోనా ప్రభావం తగ్గిపోయిన తర్వాత కూడా రాయితీలను పునరుద్ధరించకుండా కేంద్రం వెనకడుగు వేయడం, ఈ ప్రయోజనాలను శాశ్వతంగా రద్దు చేసేలా వ్యవహరించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వాస్తవానికి, 2019 వరకు భారత రైల్వే శాఖ 60 సంవత్సరాలు నిండిన పురుషులకు 40శాతం, 58 సంవత్సరాలు నిండిన మహిళలకు 50శాతం రాయితీ అందించేది. భారతదేశ జనాభాలో సుమారు 10 శాతం మంది వృద్ధులే. 2021 జనాభా గణాంకాల ప్రకారం, భారతదేశంలో వృద్ధుల సంఖ్య 14.9 కోట్లు. వీరిలో ఎక్కువ మంది స్వతంత్రంగా జీవించే వారు, లేదా కేవలం పెన్షన్లపై ఆధారపడి ఉండే వారు. వారికి రైలు ప్రయాణ రాయితీలు అనేవి చిన్న ఊపిరిలాంటి సాయం. వైద్య సేవలు పొందడానికి, కుటుంబాన్ని కలవడానికి, మతపరమైన యాత్రలు చేయడానికి ఈ వృద్ధులు రైళ్లను ఎన్నుకుంటారు. వారు సాధారణంగా 300 నుంచి 800 కిలోమీటర్ల దూరాలు ప్రయాణించాల్సి వస్తుంది. టికెట్ ధరల పెరుగుదల నేపథ్యంలో రాయితీ లేకుండా ప్రయాణించడం చాలా మందికి అసాధ్యం అయిపోయింది. ఒక పింఛన్‌దారుడు నెలకు రూ.1500-2000 పెన్షన్ అందుకుంటే, ఒక్క ప్రయాణానికి రూ. 1000 ఖర్చవడం కష్టంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో చిన్న పత్రికలు, ఆన్‌లైన్ మీడియా, ప్రాంతీయ ఛానెల్స్‌కు పనిచేసే పాత్రికేయులు రోజు వారి సంఘటనలను కవర్ చేయడం కోసం తరచూ రైల్లో ప్రయాణించేవారు. వయస్సుతో సంబంధం లేకుండా, వారు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రం ఆధారంగా రైలు పాస్ పొందగలిగేవారు. ఇది వారి వృత్తి కర్తవ్యాన్ని సులభతరం చేయడమే కాక, మీడియా స్వేచ్ఛకు కూడా అండగా ఉండేది. ఇప్పుడు ఆ పాస్‌లు రద్దయ్యే లేదా నిలిపివేయబడినందువల్ల, వారు ఖర్చులను తమ జీతాల నుంచి భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రజలకు సమాచారాన్ని అందించే ప్రక్రియలో పెద్ద ఆటంకంగా మారుతోంది. ప్రభుత్వం చెబుతున్న ప్రధాన కారణం కోవిడ్ వల్ల ఏర్పడిన ఆర్థిక భారం. అయితే ఇదే కేంద్ర ప్రభుత్వం వందే భారత్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చుచేస్తోంది. 2023-24 రైల్వే బడ్జెట్‌లో రూ.2.4 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించబడింది. అంతటి భారీ బడ్జెట్ ఉన్నప్పుడు, వృద్ధులకు, పాత్రికేయులకు ఇచ్చే రాయితీలను కొనసాగించలేకపోవడం కేవలం నిధుల సమస్య కాదు. ఇది రాజకీయ ప్రాధాన్యతా లోపం. 2019లో కేంద్రం తెలిపిన ప్రకారం, వృద్ధుల రాయితీల వల్ల రైల్వే శాఖకు వార్షికంగా



రూ.1600 కోట్ల నష్టం జరుగుతోందట. కానీ అదే సంవత్సరం రైల్వేలు ప్రకటనలకే రూ. 1200 కోట్లకు పైగా ఖర్చుపెట్టాయి. దీంతో ఈ 'నష్టం' వాదన ఎంత నీరుగారినదో స్పష్టమవుతుంది. ఈ సమస్య వృద్ధుల ఆత్మగౌరవానికి సంబంధించినది. దేశం అభివృద్ధిలో తమ వంతు కృషి చేసిన తరువాత, వారు గౌరవంగా జీవించాలన్నదే వారి ఆశ. ప్రభుత్వంవారు దేశానికి చేసిన సేవను గుర్తించి కనీస రాయితీ రూపంలో గౌరవించాల్సింది. ఇదే విదేశీ దేశాల్లో జరుగుతోంది. ఉదాహరణకు బ్రిటన్‌లో వృద్ధులకు ఫ్రీడమ్ పాస్ ద్వారా ఉచిత బస్సు, ట్రైన్ ప్రయాణాలు కల్పిస్తున్నారు. జర్మనీ, జపాన్, కెనడా వంటి దేశాల్లో వృద్ధుల ప్రయాణ అవసరాలను ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. అలాంటిదే మనదేశంలో అవసరమైన వేళ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోంది. పాత్రికేయుల విషయంలోనూ ఇదే నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇటీవల ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, నిర్ణయాలపై ప్రశ్నించే మీడియా వర్గాలను ప్రభుత్వం ఎదుర్కొంటున్న తీరు బహిరంగంగానే కనిపిస్తోంది. రైల్వే పాస్‌లు లేకపోవడం ఒక చిన్న చర్యలా కనిపించినా, దీని ప్రభావం పెద్దది. గ్రామీణ పట్టణ నేపథ్యానికి చెందిన పాత్రికేయులకు ఇది ఆర్థికంగా గట్టి దెబ్బ. వార్తలు సేకరించేందుకు, ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకురావడానికి వారు చేసే కృషికి ఇది అడ్డంకిగా మారింది. దీని ప్రభావం చివరికి ప్రజల మీదకే పడుతుంది. ఎందుకంటే ప్రజలకు అవసరమైన సమాచారం వారికి అందదు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా పలువురు పౌర సంఘాలు, వృద్ధుల సంఘాలు, పాత్రికేయ సంఘాలు ప్రభుత్వానికి పలు వినతులు సమర్పించాయి. కానీ ఇప్పటికీ కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన లేదు. పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకు కూడా వదులుగా సమాధానాలు వస్తున్నాయి. దీన్ని చూస్తే ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యతగా పరిగణించడం లేదు అనే అభిప్రాయం బలపడుతోంది. వాస్తవానికి, ఇది కేవలం నిధుల సమస్య కాదని, ఉద్దేశపూర్వకంగా తీసుకున్న నిర్లక్ష్య చర్య అని అనిపిస్తోంది. ఇది రాజకీయంగా కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. 2024లోక్‌సభ ఎన్నికల్లో, పలు రాష్ట్రాల్లో వృద్ధుల ఓటింగ్ శాతం అధికంగా నమోదైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు అధికంగా ఓటు హక్కు వినియోగించారు. వృద్ధులు బీజేపీకి మద్దతు ఇచ్చిన వర్గాల్లో ఒకటిగా పరిగణించబడ్డారు. అలాంటి తరుణంలో వారిపై ఈ విధంగా మానవతా దృష్టి లేకుండా వ్యవహరించడం రాజకీయంగా కూడా ప్రమాదకరం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ రాయితీలను పునరుద్ధరించాలి. వృద్ధులకు ప్రయాణ రాయితీ ఇవ్వడం కేవలం టికెట్ డిస్కౌంట్ కాదు - అది వారి జీవితాన్ని గౌరవించే చర్య. పాత్రికేయులకు పాస్‌లు కల్పించడం కూడా మీడియా స్వేచ్ఛను సమర్థించే చర్య. ఇది పెద్ద పెట్టుబడి కాదు, మానవీయతను ప్రతిబింబించే నిర్ణయం. ఇప్పుడు సమాజం మొత్తం కలిసి గళమెత్తాల్సిన సమయం ఇది. వృద్ధుల సంఘాలు, పాత్రికేయ సంఘాలు, సామాజిక సంస్థలు ఈ అంశాన్ని తిరిగి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి. డిజిటల్ సంతకాల ఉద్యమాలు, ప్రజాప్రాతినిధ్య వినతిపత్రాలు, శాంతియుత ఆందోళనలు వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రభుత్వాన్ని కదిలించాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రజలపై ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతే చివరి మాట. ప్రభుత్వంలో మార్పు తేవాలంటే, ప్రజల ఒత్తిడే మార్గం. రాయితీలు మౌలిక హక్కులు కాకపోయినా, మానవతా హక్కులుగానీ, సామాజిక న్యాయానికి ప్రతీకలుగానీ పరిగణించాల్సినవి. కేంద్రం ఇప్పటికైనా ఈ విషయంలో స్పందించి సామాజిక సమానత్వాన్ని నిలబెట్టే నిర్ణయం తీసుకోవాలి. ●

# పహల్గాం దాడిలో టిఆర్ఎఫ్‌దే కీలక పాత్ర

## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక వెల్లడి



**న్యూయార్క్,జూలై 30:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 'ది రెసిస్టెన్ ఫ్రంట్' పాత్ర ఉందని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నివేదిక స్పష్టం చేసింది. ఇది భారతదేశానికి గొప్ప దౌత్య విజయమని చెప్పవచ్చు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి ఆంక్షల కమిటీ మానిటరింగ్ టీమ్ ఓ నివేదిక విడుదల చేసింది. అందులో పహల్గాం ఉగ్రదాడి చేసింది టీఆర్ఎఫ్ అని పేర్కొంది. హిందూ పురుషులే లక్ష్యంగా దాడి జరిగిందని వెల్లడించింది. "2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో లక్షరే తోయిబాకు చెందిన అనుబంధ సంస్థ టీఆర్ఎఫ్ ప్రమేయం ఉంది. ఈ దాడిలో 26 మంది మరణించారు. యూఎన్ఎస్‌సీ రిపోర్ట్ 2019 తరువాత ఒక నివేదికలో పాక్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ గురించి ప్రస్తావించడం ఇదే మొదటిసారికావడం గమనార్హం. యూఎన్ఎస్‌సీ నివేదికలోని దక్షిణాసియా విభాగం కింది మొదటి భాగం చాలాపెద్దది. అందులో టీఆర్ఎఫ్, పహల్గాం ఉగ్రదాడి గురించి వివరించారు. ఇందులోనే లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్‌లకు ఉన్న సంబంధాలు గురించి, ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఇస్తున్న మద్దతు గురించి ప్రస్తావించారు. భారతదేశం ఇప్పటి వరకు ఏం చెబుతోందో, అదే యూఎన్ఎస్‌సీ నివేదిక కూడా చెప్పిందని ప్రభుత్వ వర్గాలుపేర్కొన్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పర్యాటక ప్రదేశం పహల్గాంలోకి ఐదుగురు ఉగ్రవాదులు చొరబడ్డారు. వీరు చేసిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. టిఆర్ఎఎ ఈ దాడి చేసింది తామే నని ప్రకటించింది. అంతేకాదు దాడి జరిగిన ప్రదేశానికి సంబంధించిన చిత్రాన్ని కూడా ప్రచురించింది. మరుసటి రోజు ఆదాడి చేసింది తామేనని టిఆర్ఎఫ్ పునరుద్ఘాటించింది. అయితే అనూహ్యంగా ఏప్రిల్ 26న టిఆర్ఎఫ్ తన వాదనలను ఉపసంహరించుకుంది. ఆ తరువాత ఎలాంటి ప్రకటనలుచేయలేదు. మరో ఇతర ఉగ్రవాద సంస్థకూడా ఈ దాడికి బాధ్యత వహించలేదు. అయితే లష్కరే తోయిబా, టిఆర్ఎఫ్ మధ్య సంబంధాలను తోసిపుచ్చలేము. కనుక జమ్మూకశ్మీర్ ఉగ్రవాదుల దాడులకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం భారత ఉపఖండంలో ప్రాంతీయ సంబంధాలు చాలా బలహీనంగా ఉన్నాయి. అందువల్ల ప్రాంతీయ ఉద్రిక్తతలను ఉగ్రవాద గ్రూపులు ఉపయోగించుకునే ప్రమాదం ఉంది. లష్కరే తోయిబా మద్దతు లేకుండా టీఆర్ఎఫ్ ఆ దాడి చేయలేదు.

ఈ నివేదికను 1267 ఆంక్షల కమిటీ, మానిటరింగ్ బృందం సహా, భద్రతా మండలి సభ్యులు అందరూ ఏకాభిప్రాయంతో ఆమోదించారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ గతంలో పాక్ జాతీయ అసెంబ్లీలో, పహల్గాం దాడిని ఖండిస్తూ యూఎన్ఎస్‌సీ చేసిన పత్రికా ప్రకటనలో టిఆర్ఎఫ్ పేరును తొలగించాలని తాను బలవంతం చేసినట్లు గొప్పలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో "ఎంటీ నివేదికలో టిఆర్ఎఫ్ గురించి ప్రస్తావించడం వల్ల పాకిస్థాన్ చెప్పే అబద్ధాలను, మోసపూరిత కథనాలను ప్రపంచం ఎలా చూస్తుందో తెలుస్తుంది" అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ వంటి ఉగ్రసంస్థలు తమ నుంచి దృష్టి మళ్లించడానికి జమ్మూకశ్మీర్‌లో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ లాంటి లౌకిక పేర్లతో ప్రాక్సీ ఉగ్రవాద సంస్థలను ఏర్పాటు చేశాయి. వీటికి పాకిస్థాన్ అండదండలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ ఉగ్రవ్యూహాన్ని పంక్చర్ అయ్యిందని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి 2023 నుంచి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ టిఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ గురించి యూఎన్ మానిటరింగ్ కమిటీకి వివరాలు అందిస్తోంది. 2024లో కనీసం రెండు సందర్భాల్లో ఎంఇఎ లష్కరే తోయిబా, టిఆర్ఎఫ్ కార్యకలాపాలపై, ఎల్‌తో టిఆర్ఎఫ్ సంబంధాల గురించి మానిటరింగ్ కమిటీకి తెలియజేసింది. జులై నెలలో యూఎన్ సంస్థకు పాకిస్థాన్ అధ్యక్షత వహించింది. ఆ సమయంలో మానిటరింగ్ కమిటీ నివేదిక నుంచి టీఆర్ఎఫ్ పేరును తొలగించేందుకు పాక్ చాలా ప్రయత్నించింది. అయితే యూఎన్ఎస్‌సీ నివేదికలో టీఆర్ఎఫ్ పేరును చేర్చారు. మొత్తానికి దీని వల్ల ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో పాకిస్థాన్ తిరుగులేని ప్రమేయాన్ని ఇది సూచిస్తుంది. అదే సమయంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో భారత్ విశ్వసనీయతను ఇది ధ్రువీకరిస్తుంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తరువాత, 2019లో టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ మనుగడలోకి వచ్చింది. పాక్ ఐఎస్ఐ మద్దతు కూడా ఉంది. ఈ ఉగ్రసంస్థ భారత పౌరులు, మైనారిటీలు, పర్యాటకులు, భద్రతా దళాలను లక్ష్యంగా పనిచేస్తోంది.





# చీఫ్ జస్టిస్ ఆఫీసంటే పోస్టాఫీస్ కాదు!

## జస్టిస్ వర్మ కేసు విచారణలో ధర్మాసనం చురకలు

**న్యూఢిల్లీ, జూలై 30:** భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం అంటే పోస్టాఫీస్ కాదని, ఈ అత్యున్నతస్థానంలో ఆసీనులైన వ్యక్తి జాతికి సేవలందించేందుకేనని సుప్రీంకోర్టు ప్రకటించింది. జస్టిస్ యశ్వంత్‌వర్మకు కఠిన సంక్లిష్టప్రశ్నలువేసింది. ఆయన ఢిల్లీ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో నగదు రికవరీ కట్టలవిచారణకేసుకు సంబంధించి సుప్రీం కార్యాలయం తీవ్రస్థాయి ప్రశ్నలువేసింది. జస్టిస్ వర్మ ముగ్గురుసభ్యుల టాప్‌కోర్టు ప్యానెల్ దర్యాప్తును సవాల్‌చేసారు. తనపై నమోదుచేసిన ఆరోపణలు, ఆపై తనను తొలగించాలని చేసిన సిఫారసులు ఏకపక్షంగా జరిగాయని ఆయన వాదించారు.

ఇదంతా కూడా మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా హయాంలోనే జరిగిందన్నారు. జడ్జితరపున విచారణ బెంచ్‌లో జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిమ్‌లు ఉండగా సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్ మాట్లాడుతూ టాప్ కోర్టు ఇన్‌హౌస్ కమిటీ జడ్జితొలగింపును సిఫారసుచేసే సాధికారత లేదని కేవలం చీఫ్‌జస్టిస్‌కు సలహా ఇచ్చేంతవరకూ మాత్రమేనన్నారు. అంతేకాకుండా రాజ్యాంగంలోని 124వ అధికరణాన్ని గుర్తుచేస్తూ జడ్జిల విచారణచట్టంలో స్పష్టంగా పొందుపరిచినట్లు చూపించారు. ఈ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించడం అంటే రాజ్యాంగ వ్యవస్థలనున తమ చేతుల్లోకి తీసుకున్నట్లుగానే భావించాలని కూడా సూచించిందని గుర్తుచేసారు. ఇలాంటి కేసుల్లో టాప్‌కోర్టు అధికారాలపైకి విచారణ మళ్లింది. జస్టిస్ దత్తా మాట్లాడుతూ చీఫ్‌జస్టిస్ కార్యాలయం అంటే ఒక పోస్టాఫీసు వంటిది కాదని, జాతికి న్యాయసేవలు అందించే అత్యున్నత సీటులో ఆసీనులు అయిన వ్యక్తికి కీలక బాధ్యతలుంటాయన్నారు. అనైతిక శైలి వంటిఫిర్యాదులపరంగా చీఫ్‌జస్టిస్‌కు వాటిని రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించే అధికారాలు న్నాయన్నారు.

అయితే జస్టిస్ వర్మ అనైతిక ప్రవర్తనతో ఉన్నారని రుజువుకాకుండానే ఎలా నిర్ధారిస్తారన్నారు. బెంచ్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేసిందని చెప్పడంతో జస్టిస్ దత్తా స్పందిస్తూ మేం ఒకభావనకువస్తే మేం మౌనంగా ఉండి మీ వాదనలను కొనసాగించేవారమని, ఆపై తీర్పు ప్రకటించే వారమన్నారు. అయితే ఇది ఎంత మాత్రం సహేతుకన్యాయం కాదని, అందువల్లనే మేం 141వ అధికరణం పైమాట్లాడుతున్నామని, వాటిని అనుసరించాల్సిందేనన్నారు. ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికపై సిబాల్ స్పందిస్తూ జస్టిస్ వర్మ ప్యానెల్‌రిపోర్టు ఎంత మాత్రం పార్లమెంటరీ ప్రక్రియ కొనసాగించేందుకు వీలుకాదని అయితే రాజకీయం చేసారన్నారు.

దీనిపై ముగ్గురుసభ్యుల ధర్మాసనం ఇది కేవలం నివేదిక మాత్రమేనని, ప్రాథమిక నివేదిక భవిష్యత్తు విచారణను ఎలాంటి ప్రభావితం చేయదని అన్నారు. చీఫ్‌జస్టిస్ సిఫారసులు పార్లమెంటుపై ప్రభావితంచేయవని, పార్లమెంటు సొంతంగా ఒక నిర్ణయానికి వచ్చే అధికారం ఉందని సిజెఐ ఒక సిఫారసు ఇచ్చిన తర్వాత ఏ ఎంపి నమ్మకుండా ఉంటారని దీపాంకర్‌దత్తా ప్రశ్నించారు. జస్టిస్ వర్మను ఇన్‌హౌస్ దర్యాప్తులో విచారణచేయలేదని, అందువల్లనే నివేదికపై సవాల్ చేయాల్సివచ్చిందని కపిల్‌శర్మ చెప్పడంతో సుప్రీం తన తీర్పును రిజర్వు చేసింది.



# బుల్లెట్లు పేల్చిన వారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది

### రాజ్యసభలో ఆపార్టీపై మండిపడ్డ కేంద్ర మంత్రి నడ్డా!

**న్యూఢిల్లీ, జులై 30:** కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పాలనలో బాంబు పేలుళ్లు జరగని నగరమే లేదని కేంద్ర మంత్రి జెపి నడ్డా దుయ్యబట్టారు. వారి హయాంలో ఉగ్రవాదాన్ని చూసీ చూడనట్లుగా వదిలేశారని మండిపడ్డారు. రాజ్యసభలో జరుగుతున్న 'ఆపరేషన్ సిందూర్'పై చర్చలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పహల్గాందాడి, అనంతరం చర్యలపై ఇప్పుడు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నవారు గతంలో వారి పాలనను గుర్తుచేసుకోవాలి. వారి హయాంలో ఢిల్లీ, వారణాసి, ముంబయి ఇలా ఎన్నోచోట్ల బాంబుపేలుళ్లు సంభవించాయి. అప్పట్లో పేలుళ్లు జరగని నగరమనేదే లేకుండా పోయింది. వందల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పాకిస్తాన్‌పైఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదు. మనపై బుల్లెట్లు పేల్చినవారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది. ఉగ్రదాడులు చేస్తున్న వారితో వాణిజ్యబంధాలు పెంచుకుంది అని జెపి నడ్డా మండిపడ్డారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిపివేతను కూడా కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో మోడీ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని నడ్డా ఈ సందర్భంగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రదాడుల ఘటనలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఉరిలో ఉగ్రదాడి తర్వాత ప్రధాని మాట్లాడుతూ బాధ్యులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మూడు రోజుల తర్వాత మెరుపుదాడులు చేపట్టి ఉగ్ర లాంఛ్ ప్యాడ్లను భారత్ ధ్వంసం చేసింది. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరి మారిందని చెప్పేందుకు ఆ ఘటనే ఉదాహరణ. మన ప్రతిస్పందన ఎలా ఉంటుందో శత్రువులకు ఈ పాటికే అర్థమై ఉంటుంది అని నడ్డా పేర్కొన్నారు.

# మధ్యప్రదేశ్‌లో 23వేల మంది మహిళలు, బాలికలు మిస్సింగ్

## సిఎం మోహన్ యాదవ్ స్వయంగా లిఖితపూర్వక జవాబు



**భోపాల్,జూలై 30:** మధ్యప్రదేశ్‌లో 23,000 మందికి పైగా మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని, అలాగే మహిళలపై అత్యాచారం, ఇతర నేరాలకు సంబంధించిన 1,500 మంది నిందితులు పరారీలో ఉన్నారని ప్రభుత్వం అసెంబ్లీకి తెలియజేసింది. సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి బాలా బచ్చన్ లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. 2024 జనవరి 1 నుంచి 2025 జూన్ 30వరకు రాష్ట్రంలో నమోదైన అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులపై, అలాగే అదృశ్యమైన మహిళలు, బాలికల సంఖ్యపై ఆయన జిల్లాల వారీగా వివరణాత్మక డేటాను బాలా బచ్చన్ కోరారు. అదృశ్యమైన బాధితుల్లో ఎంత మంది ఒక నెల కంటే ఎక్కువ కాలం నుంచి కనిపించడం లేదు, ఎంత మంది నిందితులను అరెస్టు చేశారు, ఎంత మంది ఇంకా పరారీలో ఉన్నారు అని కూడా బచ్చన్ ప్రశ్నించారు. నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు, పరారీలో ఉన్న నిందితులను అరెస్టుకు గడువు గురించి కూడా ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అసెంబ్లీకి సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో ఈ షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. 2025 జూన్ 30 నాటికి, మొత్తం 21,175 మంది మహిళలు, 1,954 మంది బాలికలు ఏడాదికిపైగా అదృశ్యమయ్యారు. రాష్ట్రంలో అదృశ్యమైన మహిళలు, బాలికల సంఖ్య మొత్తం 23,129కి చేరుకుంది. మహిళలపై 292 మంది నిందితులు లైంగిక దాడికి పాల్పడగా, 283 మంది బాలికపై అత్యాచారానికి తెగబడ్డారు. ఇతర రకాల లైంగిక హింస కేసులలో 610 మంది నిందితులు (మహిళలపై 443 మంది, బాలికలపై 167 మంది) ఉన్నారు.

అదృశ్య కేసులకు సంబంధించిన ఇతర నేరాలలో 320 మంది నిందితులు (మహిళలకు సంబంధించిన 76 మంది, బాలికలకు సంబంధించిన 254 మంది) ఉన్నారు. మొత్తంగా రాష్ట్రంలో మహిళలు, బాలికలపై తీవ్రమైన నేరాలకు పాల్పడిన 1,500 మందికి పైగా నిందితులు ప్రస్తుతం గుర్తించబడకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అనేక జిల్లాలు అదృశ్య మహిళల కేసుల్లో ప్రధాన హాట్‌స్పాట్‌లుగా నిలిచాయి, ప్రతి జిల్లాలో 500 కంటే ఎక్కువ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా సాగర్‌జిల్లాలో 1,069 మంది మహిళలు అదృశ్యమైనట్టు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత జబల్పూర్‌లో 946, ఇండోర్‌లో 788, భోపాల్ (గ్రామీణ)లో 688, ఛతర్పూర్‌లో 669, రేవాలో 653, ధార్‌లో 637, గ్వాలియర్‌లో 617 కేసులు నమోదయ్యాయి. ఈ గణాంకాలు మధ్యప్రదేశ్‌లో మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనను స్పష్టం చేస్తున్నాయి. గత డేటా ప్రకారం 2021 నుంచి 2024 వరకు 28,857 మంది మహిళలు, 2,944 మంది బాలికలు అదృశ్యమైనప్పటికీ, కేవలం 724 కేసులు మాత్రమే అధికారికంగా నమోదయ్యాయి. ఇండోర్‌లో 2,384 మంది మహిళలు అదృశ్యమైతే 15కేసులు మాత్రమే నమోదయ్యాయి. సాగర్ జిల్లాలో అత్యధికంగా 245 మంది బాలికలు అదృశ్యమైనట్టు కేసులు నమోదయ్యాయి. అత్యాచార కేసుల విషయంలో 2024లో రోజుకు సగటున 20 కేసులు నమోదయ్యాయి. 2020లో 6,134 కేసుల నుంచి 2024లో 7,294 కేసులకు 19 శాతం పెరుగుదల కనిపించింది. ధార్ జిల్లా గిరిజన మహిళలపై అత్యాచార కేసులు అత్యధికంగా నమోదయ్యాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 26 శాతం పెరుగుదల నమోదైంది. అయితే, ఈ కేసుల్లో దోషులకు శిక్షలు పడటం చాలా తక్కువగా ఉంది. గత ఐదేళ్లలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 2,739 కేసుల్లో కేవలం 23 శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 22 శాతం, ఇతర వెనుకబడిన తరగతులలో 21 శాతం, జనరల్ కేటగిరీలో 18 శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. ఈ అదృశ్య కేసుల వెనుక మహిళలు, బాలికలను ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసే రాకెట్‌ఉందని, ఎక్కువగా ఆర్థికంగా బలహీన వర్గాలనుంచి వచ్చేమహిళలు ఈ పథకాలకు బాధితులవుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలా బచ్చన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# బుర్కినాఫాసో సైనిక స్థావరంపై ఉగ్రవాదుల దాడి

## 50 మంది సైనికులు దుర్మరణం

**బురుండి,జూలై 30:** బుర్కినాఫాసో దేశంలోని ఉత్తర ప్రాంతంలోగల ఓ సైనిక స్థావరంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారుగా 50 మంది సైనికులు మరణించారు. సోమవారం బౌల్కా ప్రావిన్స్‌లోని డార్గోలో ఉన్న సైనిక స్థావరంపై ఈ దాడి జరిగింది. జమాత్ నస్ర్ అల్‌ఇస్లామ్ వాల్‌ముస్లిమీన్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. సుమారు 100 మంది ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దాడి అనతరం సైనిక స్థావరాన్ని తగలబెట్టి ఆయుధాలను దోచుకున్నారు. పశ్చిమ ఆఫ్రికా అంతటా దాడులు చేస్తున్న అనేక సాయుధ సమూహాల్లో జమాత్‌నస్ర్ కూడా ఒకటిగా ఉంది.

ఇది అల్‌ఖైదాకు అనుబంధంగాపశ్చిమ ఆఫ్రికాలో పనిచేస్తున్న సంస్థ. ఇది వందలాది మంది పౌరులు, సైనికుల మరణాలకు కారణమవుతోంది. బుర్కినా ఫాసోలో ముఖ్యంగా రాజధానికి వెలుపల, దేశంలోని చాలా భాగాలను సాయుధ సమూహాలు నియంత్రిస్తున్నాయి. ఈ సాయుధ సమూహాల దాడులు ఇటీవల బాగా పెరిగాయి. సైనికనాయకుడు ఇబ్రహీం ట్రాయోర్ రాజకీయ, సైనిక మిత్రదేశాలను పునర్వ్యవస్థీకరించినప్పటికీ ఇస్లామిస్ట్ సమూహాలను నియంత్రించడంలో విఫలమయ్యారు.

### అదుపుతప్పి తావీనదిలో

# పడిపోయిన ఐటిబిపి బస్సు

**జమ్ము,జూలై 30:** ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్‌కు సంబంధించిన బస్సు అదుపుతప్పి తావి నదిలో పడింది. జమ్ముకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఐటిబిపికి చెందిన జవాన్‌లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో డ్రైవర్, ఆయుధాలు మాత్రమే ఉండటంతో భారీ ప్రాణ నష్టం తప్పింది.

బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సంబంధించిన టీమ్స్ ఘటనా ప్రాంతానికి వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన డ్రైవర్ బయటికి తీసి ఆస్పత్రికి తరలించాయి. పరీక్షించిన వైద్యులు అతడికి ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. బస్సును, బస్సులోని విలువైన ఆయుధాలను బయటికి తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# మద్యనిషేధం అమలయ్యాక బీహార్‌లో 6.40 లక్షలమందికి జైలు శిక్షలు!



**పాట్నా,జూలై 30:** బీహార్‌లోని ఎక్సైజ్‌నిషేధ అమలుచట్టం 2016లో అమలుకు వచ్చినప్పటి నుంచి నేటివరకూ 6.40 లక్షలమందికి శిక్షలు పడ్డాయని కోర్టులు తొమ్మిది మందికి మరణ శిక్షను కూడా విధించాయని, 18 మందికి జీవితఖైదు, 222మందికి పదేళ్లపాటు అంతకంటే ఎక్కువ జైలుశిక్షలు పడినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఎక్సైజ్‌శాఖ అమిత్‌కుమార్‌జైన్ వెల్లడించారు. మొత్తంగా 6,40,379 మంది వ్యక్తులకు శిక్షలు పడ్డాయన్నారు. వీరంతా కూడా ఎక్సైజ్ మద్యనిషేధ చట్టం ఉల్లంఘించిన వారేనన్నారు. చట్టంలోని సెక్షన్ 37 ప్రకారం మొత్తం 6,38,574 మంది నిందితులుగా తేలారని బహిరంగ ప్రదేశాల్లో ఇబ్బందులు కలిగించే ప్రవర్తన, మద్యం సేవించి దుష్ప్రవర్తన వంటి వాటికింద కేసులు నమోదయితే 18095 మందిని సెక్షన్ 30 కింద శిక్షలుపడ్డాయన్నారు. సెక్షన్ 30 కింద 1805 మందిలో 18 మందికి జీవితఖైదు, 222మందికి 10ఏళ్లకుపైగా జైలు శిక్షపడితే 935 మందికి రెండునుంచి పదేళ్లపాలు జైటుశిక్షలు పడ్డాయి. 621 మందికి రెండేళ్లలోపు కారాగార శిక్షలు వేసినట్లు ఎక్సైజ్ ఎడిజి తెలిపారు. మొత్తంగా 10,85,951 కేసులు నమోదు చేసామని, వాటిలో 4,16,081 కేసులు కేవలం ఎక్సైజ్‌శాఖ మాత్రమే నమోదు చేస్తే మరో 5,59,870 కేసులను రాష్ట్ర పోలీసులు నమోదుచేసారన్నారు. అధికారిక గణాంకాలప్రకారం 5,36,921 కేసులు నమోదు కాగా 4,49,030 కేసులు సెక్షన్ 30 కింద నమోదు చేసామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి కూడా 63,442 మందిని అరెస్టుచేసామన్నారు.


అక్రమ మద్యం తయారీ, విక్రయం, నిషేధిత మద్యం విక్రయాలు కింద వీరిపై చర్యలు తీసుకున్నామన్నారు. వారిలో 38,781 మంది మద్యంసేవిస్తుండగా పట్టుకున్నామని, 24,701 మంది అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నం అయినందుకు అరెస్టుచేసినట్లు చెప్పారు.వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు కూడా 13,921 మంది ఉన్నారని, 305 మంది ఇతర రాష్ట్రాలనుంచి ఎక్సైజ్ వాంటెడ్ నిందితులను తీసుకువచ్చామన్నారు. అక్రమ మద్యంతోనే కోట్లుకూడబెట్టిన 240 మంది వ్యక్తులను గుర్తించామని ఎడిజి చెప్పారు. 76మంది వ్యక్తుల ఆస్తులను జప్తుచేసామన్నారు. ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా 16,21,430 లీటర్ల మద్యం ధ్వంసంచేసిందని, అలాగే 8,04,888 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యం కూడా ధ్వంసంచేసిందని వీటి విలువ 74.18 కోట్ల వరకూ ఉంటుందన్నారు. పోలీసు స్టేషన్లలోని గూండా రిజిస్టర్లలో 8546 మంది వ్యక్తులపేర్లు చేర్చామన్నారు. 1344 మంది వ్యక్తులను క్రైమ్ కంట్రోల్ యాక్ట్(సిసిఎ)కింద అదుపులోకి తీసుకుని కేసులు నమోదుచేసినట్లు చెప్పారు. 2016 ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి బీహార్ సంపూర్ణ మద్యనిషేధ రాష్ట్రంగా అమలులోకి వచ్చింది. దీనితో ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా దాడులునిర్వహించి వేలాదిగా కేసులు నమోదుచేసారు.

# సంక్షిప్తంగా..

## అల్‌ఖైదా ఉగ్రనాయకురాలు షామాపర్వీన్ అరెస్టు

**బెంగళూరు,జూలై 30:** అల్‌ఖైదా సూత్రధారి షామా పర్వీన్(30) అరెస్టు అయ్యారు. షామా పర్వీన్‌ను గుజరాత్ ఎటిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకనుంచి ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 22న నలుగురు అల్‌ఖైదా సభ్యులను అరెస్టు చేయడంతో.. షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. విచారణలో తమ నాయకురాలు పర్వీన్ అని ఉగ్రవాదులు చెప్పారు. రహస్య, ఆటో డిలీటెడ్ యాప్ ద్వారా సంప్రదింపులు జరిపినట్టు గుర్తించారు. సోషల్ మీడియా గ్రూపులో అన్ని రాష్ట్రాల సభ్యులు ఉన్నట్లు తేలింది. ఈ నెల 22న ఫర్దీన్ షేక్(అహ్మదాబాద్), సైఫుల్లా ఖురేషి(గుజరాత్), మహమ్మద్ ఫాయిక్(ఢిల్లీ), జీషన్ అలీ(ఉత్తరప్రదేశ్)ని అరెస్టుచేశారు. వీరిని విచారిస్తున్న క్రమంలో తమ నాయకురాలు షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ గ్రూపులోని ఇతర సభ్యుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తీవ్రస్థాయి భూకంపం వచ్చినా ఆపరేషన్ సక్సెస్



**మాస్కో,జూలై 30:** రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రత నమోదవడంతో రష్యాలోని కమ్చట్కా ద్వీప కల్పం అతలాకుతలమైంది. భవనాలు ఊగిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ప్రకంపనలు సంభవించిన సమయంలో ఆపరేషన్ థియేటర్ ఊగిపోతున్నప్పటికీ, ఓ ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్సను పూర్తి చేసిన ఘటన కమ్చట్కా ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ ఆసుపత్రికి సంబంధించిన దృశ్యాలను రష్యన్ న్యూస్ నెట్‌వర్క్ 'ఆర్టీ' సామాజిక మాధ్యమంలో పంచుకుంది. ఆపరే షన్ థియేటర్‌లో శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలో భూకంపం సంభవించింది. ప్రకంపనల ధాటికి భవనం మొత్తం ఊగిపోయింది. అయినప్పటికీ, వైద్యులు మాత్రం భయపడకుండా ప్రశాంతంగా ఉండి శస్త్రచికిత్సను పూర్తి చేశారు.

## సభలో చైనా గురూలు కూడా ఉన్నారు: జైశంకర్

**న్యూఢిల్లీ, జూలై 30:** ఆపరేషన్ సింధూర్‌పై జరుగుతున్న చర్చలో విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ కాంగ్రెస్‌నేతల వాఖ్యలు,నిరసనలను తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు. సభలో ఎక్కువమంది 'చైనాగురు'లు ఉన్నారని వారే పాకిస్తాన్‌చైనా అత్యంత సన్నిహిత సంబంధాలతో పనిచేస్తున్నాయంటూ గగ్గోలుపెడుతున్నారని, ఈసమాచారం మాకు పదేళ్లకిందటనే తెలుసునని, దీనికంతటికీ కారణం యుపిఎ పాలనలోని నిర్ణయాలేనని జైశంకర్ దుయ్యబట్టారు.సభలో తనముందు ఇపుడు ఒక చైనా గురు ఒకరు కూర్చుని ఉన్నారంటూ జైరామ్‌రమేష్‌పై పరోక్షవ్యాఖ్యలుచేయడంతో విపక్ష సభ్యులంతా లేచి నిరసనతెలిపారు. చిన్‌ఇండియాగా పేర్కొన్న జైరామ్‌రమేష్ అసలు ముందు చైనా గురువులను రప్పించుకుని ట్యూషన్లు చెప్పించుకున్న సందర్భాలనేమంటారని ప్రశ్నించారు. చైనా గురూస్ ఇపుడు పాకిస్తాన్,చైనాలకు సన్నిహిత బంధం ఉందని చెపుతున్నారని, మాకు అంతా సమాచారం ఉందని, మేంవాటిని ఎలా అధిగమించేదీ కూడా ప్రణాళిక సిద్ధంచేసినట్లు చెప్పారు.

## బీహార్‌లో ట్రాక్టర్‌కు రెసిడెన్సీ సర్టిఫికేట్‌కోసం దరఖాస్తు

**మోతిహారి,జూలై 30:** బీహార్‌లోని పట్నాలో కుక్కకు నివాస ధ్రువీకరణ పత్రం జారీ చేసిన విషయంపై విమర్శలు ఆగకముందే, మోతిహారిలో ట్రాక్టర్‌కు నివాస ధ్రువీకరణ ప్లికేషన్ పెట్టుకున్నాడు. ఇంకా ఆశ్చర్యకరంగా ఆ దరఖాస్తులో భోజ్‌పురి నటి మోనాలిసా ఫొటోను జత చేశాడు. మోతిహారి జిల్లాలోని కోట్వా జోన్ కార్యాలయంలో జరిగింది. ఆశ్చర్యకరంగా దరఖాస్తుదారుడి పేరు సోనాలికా ట్రాక్టర్ అని అప్లికేషన్‌లో రాశారు. తండ్రి పేరు స్వరాజ్ ట్రాక్టర్, తల్లి పేరు కర్ దేవిఅని అప్లికేషన్‌లో నింపాడు. దరఖాస్తు అందిన వెంటనే కోట్వా జోన్ కార్యాలయంలో కలకలం రేగింది.

## హిట్‌అండ్‌రన్ కేసులో నటి నందిని అరెస్ట్

**గువాహతి,జూలై 30:** హిట్ అండ్ రన్ కేసులో ప్రముఖ నటి అరెస్టయ్యారు. అస్సామీ నటి నందిని కశ్యప్ 120 కిలోమీటర్ల కంటే వేగంతో కారు నడుపుతూ ఓ విద్యార్థిని ఢీ కొట్టింది. సదరు విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గువాహటి పోలీసులు నటిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. జులై 25న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో నందిని కష్యప్ కారు నడుపుకుంటూ వెళ్తోంది. షూటింగ్‌ను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. గువాహటిలోని దఖింగావ్ ప్రాంతంలో ఆమె కారు 21 ఏళ్ల విద్యార్థిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే, గాయపడిన విద్యార్థికి సాయం చేసేందుకు కూడా నటి ముందుకు రాలేదు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కార్పెట్ రంగానికి పూర్వవైభవం..

## ఏలూరు కార్పెట్, బ్యాంకు స్టాల్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు ప్రభాతవార్త** :స్థానిక గోదావరి సమావేశ మందిరంలో బుధవారం బిబిఎస్ నాబ్బార్డ్ ప్రమాణాలపై నిర్వహించిన వర్క్ షాప్ లో భాగంగా ఏలూరు కార్పెట్, వివిధ బ్యాంక్ స్టాల్స్ ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత స్టాల్స్ ను సందర్శించారు. ఏలూరు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన కార్పెట్ రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు జిల్లాయంత్రాంగం కృషిచేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి కార్పెట్ క్లస్టర్ ఏర్పాటు చేసే పనులను వేగవంతం చేశామన్నారు. కార్పెట్ క్లస్టర్ కు సంబంధించిన డిపిఆర్ ను వేగవంతంగా పూర్తిచేసి రాష్ట్ర, కేంద్రస్థాయి కమిటీలకు సమర్పించే పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఆయా బ్యాంకులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన కలెక్టర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా ఎంఎస్ఎంఇ , ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు, ఏర్పాటుకు బ్యాంకర్లు వివిధమైన రుణాలు అందిస్తున్నద తదితర వివరాలను అడిగితెలుసుకున్నారు. వీరి వెంట ఎల్ డిఎం డి. నీలాద్రి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉప కార్మిక కమిషనర్ వి. శ్రీనివాసరావు, ఎఫ్ ఎస్ యం ఇ కన్వీనర్ యం.వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# ఆగష్టు నెల నుండి రూ.43.66 కోట్లతో

## అదనంగా 1,09,155 మందికి కొత్తగా పెన్షన్లు

- అర్హులందరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.....
- నూజివీడు నియోజకవర్గంలో కొత్తగా 794 స్పౌజ్(వితంతు)పింఛన్లు మంజూరు...

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ప్రభాతవార్త నూజివీడు అర్బన్:** రాష్ట్రవ్యాప్తంగా ఆగష్టు నెల నుండి ఎన్టీఆర్ భరోసా పథకం కింద అదనంగా 1,09,155 మందికి కొత్తగా పెన్షన్లు అందజేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్పౌజ్ పింఛన్ల ఆగష్టు 1న కొత్తగా 1,09,155 మందికి ఒక్కొక్కరికి నెలకు రూ. 4వేల చొప్పున పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయిన వారి భార్యలకు స్పౌజ్ కేటగిరి కింద పింఛన్ ఇవ్వడం జరుగుతుందని, . స్పౌజ్ కేటగిరిలో 1,09, 155 మందికి కొత్తగా పింఛన్ డబ్బుల్ని అందించేందుకు ప్రతి నెలా రూ.43.66 కోట్లు ప్రభుత్వం అదనంగా ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పింఛన్లు అర్హులైన వారందరికీ అందిస్తున్నామని మంత్రి పార్థసారథి తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో నూజివీడు అర్బన్ తో పాటు నాలుగు మండలాల్లో నూతనంగా 794 వితంతువు (స్పౌజ్ )పింఛన్లు గాను 31,76,000 రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే భార్యకు పింఛన్ ఇచ్చే విధానాన్ని గత వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబర్ మధ్య భర్తను కోల్పోయిన వితంతు పింఛను కోసం వేచి చూస్తున్న మహిళలకు ఈ పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ క్రమంలో నూజివీడు నియోజకవర్గంలో ఈ ఆగష్టు నుంచి కొత్తగా వితంతువు (స్పౌజ్) కేటగిరిలో 794 పింఛను మంజూరు అయినట్లు తెలిపారు. ఆగిరిపల్లి మండలంలో 200 మంది, చాట్రాయి 170, ముసునూరు 136, నూజివీడు 200, నూజివీడు అర్బన్ 88 మందికి స్పౌజ్ పెన్షన్లు మంజూరయ్యాయని మంత్రి పార్థసారథి తెలియజేసారు.

## రివ్యూ నా పదవీ విరమణ ఫంక్షనా"
## పదవీ విరమణ ఫంక్షన్ కు ఇంత ఆర్భాటమా!

భీమవరం జులై 30 ప్రభాతవార్త : ఆయుర్వేద, ఆయుష్, హోమియోపతి ఆసుపత్రిలో మూడు జిల్లాలకు చెందిన జోన్ 4 ఆర్డిటి రిటైర్మెంట్ ఫంక్షన్, ఏలూరు జిల్లా ముఖ్య కేంద్రమైన ఏలూరులో నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఫంక్షన్ కి మూడు జిల్లాల నుంచి దండిగా డబ్బులు వసూలు చేశారు. రివ్యూ మీటింగ్ పేరుతో రిటైర్మెంట్ ఫంక్షన్ ని ఏలూరు లో ఒక హోటల్లో జరుపుతున్నారు.డాక్టర్లు సీనియర్ డాక్టర్లు సిబ్బంది అందరిని హాజరు కావాలని మెసేజ్ పెట్టారు. దానివల్ల ఈ నెల 31న ఆయుర్వేద, హోమియో, ఆయుష్ ఆసుపత్రులు మూతపడతాయి. ఆయుర్వేద, ఆయుష్, హోమియోపతి ఆసుపత్రిలో మూడు జిల్లాల్లో సిబ్బంది అంతా రివ్యూ మీటింగ్ పేరుతో ఫంక్షన్కు హాజరుకానున్నారు. ఆసుపత్రి మూసివేసి ఫంక్షన్కు హాజరైతే ఏ ప్రమాదం వస్తుందోనని వైద్యులు సిబ్బంది భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఇది రిటైర్మెంట్ ఫంక్షన్ కాదు రివ్యూ సమావేశం అని మెసేజ్ రావడంతో కొంతమంది ధైర్యంగా ఉన్నారు. అయితే రివ్యూ మీటింగు వైద్యులకు ఏర్పాటు చేయాలి కానీ సిబ్బందిని కూడా రివ్యూ మీటింగ్ హాజరు కావాలని కోరడంతో అంతర్యం అర్థం కావడం లేదు. అయితే ఈ పదవి విరమణ ఫంక్షన్ కు మూడు జిల్లాలకు చెందిన ఆసుపత్రి నుండి వైద్యులు సిబ్బంది అందరి వద్ద నుండి దండిగా నగదు వసూలు చేసి విలువైన వస్తువులతో పదవిని ఆభరణాలను కొన్నట్లు తెలిసింది. ఏదేమైనా ఒక ఆర్ జె డి రిటైర్మెంట్ కి ఎంత అడావుడి అవసరమా అని వారిలో వారు చెవులు కొరుకుంటున్నారు. గతంలో ఒక ఆర్డిఓ పదవి విరమణ చేసినప్పుడు విజయవాడలో రివ్యూ మీటింగ్ పేరుతో ఫంక్షన్ చేశారని అదేవిధంగా ఇప్పుడు చేయడంలో తప్పేమిటి అని ఈ విధంగా నిర్ణయించినట్లు తెలిసింది.

## రాస్తారోకో తో దిగివచ్చిన అధికారులు



చాట్రాయి, జులై 30,ప్రభాతవార్త : వ్యవసాయ పొలాలలోకి రోడ్డు కావాలంటూ రైతులు చేసిన రాస్తారోకోకు అధికారులు దిగి వచ్చారు. అధికారుల చుట్టూ నెలలు తరబడి తిరిగిన పట్టించుకోకపోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకుడు నక్క రాము ఆధ్వర్యంలో సుమారు వందమంది రైతులతో సత్తుపల్లి విజయవాడ ప్రధాన రహదారిపై మంగళవారం రాస్తారోకో చేసిన విషయం విదితమే. దీనితో చాట్రాయి విస్సన్నపేట మండలాలకు చెందిన అధికారులు రంగంలోకి దిగారు. విస్సన్నపేట తహసీల్దార్ లక్ష్మీ కళ్యాణి, విస్సన్నపేట ఎస్సై రామకృష్ణ, ఆర్ అండ్ బి అధికారులు తోపాటు చాట్రాయి డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్ తదితర అధికారులు రంగంలోకి దిగి స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ఆక్రమించి పొలాల్లోకి వెళ్లి రోడ్డుకు ఆటంకం కల్పించడానికి పరిశీలించి మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అధికారులు స్పందించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా నిలుస్తామని సహకార సంఘ అధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

## రైతులు పంట నమోదు చేసుకోండి - వ్యవసాయ అధికారి శివశంకర్



**చాట్రాయి, జులై 30,ప్రభాతవార్త :** రైతులు పండించే పంటలను రైతు సేవ కేంద్రాలలో ముందుగానే నమోదు చేసుకోవాలని దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులు వరి లేక ఇతర పంటలు ఏది సాగు చేసినా ఆ పంటలను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పంట నమోదు చేసుకోవడం వలన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను అమ్ముకునేందుకు వీలు ఉంటుందని చెప్పారు. కౌలు రైతులు కూడా కౌలు కారులు తీసుకొని తమ పంటలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పకృతి వైపర్యాల వల్ల పంట నష్టం ఏర్పడినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఇట్లు మీ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా పంట పండే సమయంలో రైతులు ఆధునిక పద్ధతులు ఉపయోగించాలని కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి పకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి మెమోరియల్ హాల్ ప్రాంగణం శ్రమదానం



భీమవరం జులై 30 ప్రభాతవార్త : దేశభక్తితో భీమవరం అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాల్ పునః నిర్మాణ ప్రాంగణాన్ని బుధవారం భీమవరం పురపాలక సంఘం సహకారంతో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధన కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, వి వాసుదేవరావు, బి వైకుంఠరావు మాట్లాడుతూ సాధన కమిటీ అభ్యర్థన మేరకు భీమవరం పురపాలక సంఘం శుభ్రం చేయించారని, వారితో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కూడా సహకారం అందించారని అన్నారు. పేద మధ్య తరగతి వర్గాల వారికి ఉపయోగకరంగా ఉండే ఈ అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాల్ ను పునః నిర్మాణం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ హాల్ నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానంపై అంశంపై జాతీయ కార్యశాల



**పాలకొల్లు-ప్రభాతవార్త** :పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో బుధవారం జాతీయ విద్యా విధానం-2020 అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ డా. తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన కార్యశాల జరిగింది. జరిగింది. ముఖ్య అతిధిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మేనేజ్ మెంట్ స్టడీస్ సీనియర్ ఆచార్యులు డా. బెల్లంకొండ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నూతన విద్యా విధానం 2020 లో చేసినటువంటి సంస్కరణల గురించి అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను ఏ విధంగా పెంపొందించుకోవాలి? విద్యార్థుల భవిష్యత్ కు ఎటువంటి పాఠ్యాంశాలు రూపకల్పన చేయాలి? ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగించుకుంటూ బోధన ఎలా చేయాలి? నేటి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థి జీవితాన్నిఎలా తీర్చిదిద్దాలి? అందుకు అనుగుణంగా అధ్యాపకులు నిరంతర అభ్యాసకులుగా మారవలసిన పరిస్థితిని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు సృజనాత్మక శక్తిని నైపుణ్యాలను పార్టిసిపేషన్ లెర్నింగ్ ద్వారా తెలుసుకోవాలని అన్నారు. అదే విధంగా మల్టీ డిస్ప్లేనరి కోర్సులు మరియు స్థానిక విద్యార్థులకు అందుబాటులో ఉన్నటువంటి కోర్సులు యొక్క వివరాలను తెలియజేయడం జరిగింది. 2047 నాటికి విశ్వంలో భారత్ ముందుండే విధంగా జాతీయ విద్యా విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తయారు చేశారని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐసి ప్రెసిడెంట్ శ్రీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కె భద్రాచలం, కన్వీనర్ డా. ఎం రామకృష్ణ, మెంబర్స్ డాక్టర్ వి యామిని, డా. వి విజయలక్ష్మి, తెలుగు విభాగధిపతి డా. బూసి వెంకటస్వామి, అర్థశాస్త్ర విభాగధిపతి డా. సిహెచ్ ఉషారాణి, ఇతర అధ్యాపక, విద్యార్థులు మరియు ఇతర కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర గ్రామం ఇనామ్ రికార్డులను
## పరిశీలించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్



ఆత్తిలి- జులై 30 ( ప్రభాత వార్త)( పెంటపాడు): పెంటపాడు మండలం తహసిల్దార్ కార్యాలయంను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పెంటపాడు మండలం ఉమామహేశ్వర గ్రామానికి సంబంధించిన ఇనామ్ రికార్డులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో రెవిన్యూ గ్రామమైన దర్శిపర్రు శ్రీదేవి పుంతకు చెందిన భూ స్వభావ మార్పునకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పెంటపాడు మండలంలోని ముదునూరుపాడు గ్రామంలో నెంబర్.14 ప్రభుత్వ చౌక దుకాణమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకును పరిశీలించారు . వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులు అందజేయాలని సూచించారు. ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, తాహసిల్దార్ రాజరాజేశ్వరి, మండల సర్వేయర్ దీప్తి లాస్య, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు అయన వెంట ఉన్నారు.

## చింతలపూడి ఏరియా ఆసుపత్రి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి



**చింతలపూడి.. ప్రభాత వార్త** : చింతలపూడి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం లో స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొన్నారు ముందుగా వైద్య సేవలు పొందుతున్న బాధితులను ఆసుపత్రి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు కార్యక్రమాన్ని ఉద్దేశి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అందరూ కృషి చేయాలని అవసరం మేరకు కావలసిన సహకారం కూడా అందుతుందని అన్నారు.చుట్టుపక్కల దూరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చేది కేవలం బడుగు బలహీన సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు ఎక్కువగా పలు రకాల ఆరోగ్య సమస్యలతో వస్తుంటారని వచ్చిన భాదితులు పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రిలోని వైద్యాధికారులు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి వెలువడే నిధులను ఏ మాత్రం వృధా కాకుండా దుర్వినియోగం చెయ్యకుండా అన్ని రకాల సదుపాయాలతో వైద్య పరీక్షలకు కావాల్సిన పరికరాలకు సంబంధించి నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అంతేకాకుండా అనారోగ్యంతో వచ్చిన పేషెంట్లకు డాక్టర్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ బాధితులకు భరోసాగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ తో పాటు కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ చే పుస్తకాలు పంపిణి



ఆత్తిలి - జులై 30,( ప్రభాత వార్త )( గణపవరం ):గణపవరం లయన్స్ క్లబ్ సభ్యులచే గ్రామంలో కల గాంధీనగర్ ఎంపీపీ పాఠశాల లో బాలబాలికలకు, వెలగపల్లి గ్రామం లో కల ఎంపీపీ పాఠశాల బాల బాలికలకు నోట్బుక్స్, పెన్సిల్ సెట్స్ న్యూట్రీ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కార్యదర్శికే.. రవిబాబు, కోశాధికారి కేఎస్ ఎన్ మూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వాలీబాల్ పోటీల్లో హీల్ విద్యార్థులకు ప్రథమ స్థానం.



ఆగిరిపల్లి జూలై 30 ప్రభతవార్త హైదరాబాదులోని నల్ల మల్లారెడ్డి హైస్కూల్ ఆవరణలో జరిగిన సీబీఎస్సీ క్లస్టర్ సెవెన్ అండర్ 14 వాలీబాల్ పోటీల్లో మండలంలోని తోటపల్లి హీల్ స్కూల్ కు చెందిన విద్యార్థుల బృందం ప్రథమ స్థానం సాధించిందని హీల్ స్కూల్ ప్రిన్సిపల్ లతా చౌదరి తెలిపారు.

## శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



మొగల్తూరు జూలై 30(ప్రభాతవార్త) కేపీ పాలెం నార్త్ పంచాయితీ పరిధిలో కందుల పాటి వారి మెరక లో వెలసి ఉన్న మరకత శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయమునందు బుధవారం స్కంద షష్టి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అభిషేకములు నిర్వహించారు, ఈ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలగకుండా దగ్గరుండి చూసుకున్నారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు

## సానబోయిన మృతి టిడిపికి తీరని లోటు,
## ఎమ్మెల్యే పితాని,



పెనుమంట్ర, జూలై-30, ప్రభాతవార్త: సానబోయిన గోపాల కృష్ణమూర్తి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన ఏకైక నాయకుడు మాజీ ఏఎంసీ చైర్మన్ గోపాలకృష్ణ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొనియాడారు. బుధవారం పెనుమంట్ర మండలం మల్లిపూడి గ్రామంలో సాన బోయిన గోపాలకృష్ణ భౌతిక కాయానికి పుష్పగుచ్చాల నుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు భగవంతుడు ఆ కుటుంబానికి ఓదార్పును కలిగించాలని కోరారు. ఆయన వెంట పితాని తనయుడు పితాని వెంకట సురేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగల బులి రామిరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్, మాజీ ఎంసీ చైర్మన్ నల్లిమిల్లి నర్సిరెడ్డి, గుడిమెట్ల సుందర్ రామిరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొక్క నాగేశ్వరరావు ఎంపీటీసీ దండు నాగమణి, తమనంపూడి సత్యనారాయణ రెడ్డి (టి ఎన్) సొసైటీ అధ్యక్షులు జవ్వాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణాంధ్ర కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన అంశంపై జరిగిన సెమినార్ లోని వక్తలను సత్కరిస్తున్న కళాశాల చైర్మన్ కే వెంకట సత్యనారాయణ
ప్రభాతవార్త నరసాపురం రూరల్

## కళాశాల విద్యార్థు నుల కు యూనిఫామ్ పంపిణీ



మొగల్తూరు జూలై 30 ( ప్రభాతవార్త) కేపీ పాలెం గ్రామంలో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థునులకు కే.పి.పాలెం నార్త్ గ్రామ ఉపసర్పంచ్ బెల్లపుకుండ వెంకట సూర్యనారాయణ (నాని), పేరుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు సత్తినేని త్రిమూర్తులు, మాజీ ఎంపిటిసి దొంగ నాగ వెంకట సత్యనారాయణ ఆర్థిక సహకారంతో 40 మంది విద్యార్థు నులకు యూనిఫామ్ కళాశాల ఆవరణలో బుధవారం స్కూల్ హెచ్.ఎం.పి ఇందిరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థు నులకు యూనిఫామ్ ఏర్పాటు చేసిన దాతలతో పాటు, గ్రామ సర్పంచ్ కడలి సోంబాబు, హై స్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ బెల్లంకొండ వెంకట శేషగిరి ఝాన్సీ, స్కూల్ మాజీ చైర్మన్, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కందులపాటి రామకృష్ణ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బొక్క పెద్దిరాజు, ఇంద్ర స్కూల్ చైర్మన్ కారుమంచి జీవరత్నం చేతుల మీదుగా కళాశాల బాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల బాలికలు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగపరచుకుని విద్యారంగంలో మంచి ఫలితాలను సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతపల్లి కృష్ణమోహన్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ పోలీసులంటూ కూల్ డ్రింక్ షాప్
## యజమాని నుండి డబ్బు వసూలు.

అత్తిలి -జులై 30 (ప్రభాత వార్త ).అత్తిలి మండలం కంచు మర్రు గ్రామంలో కూల్ డ్రింక్ షాపు నిర్వహిస్తున్న దొంగ నాగ వెంకట అశోక వద్దకు ఎక్సైజ్ పోలీసులమని చెప్పి నలుగురు వ్యక్తులు 2000 రూపాయలు బలవంతంగా వసూలు చేసుకుని పోయినట్లు వచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ఐ పి ప్రేమరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 8 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ఒక కారులో వచ్చి ఎక్సైజ్ పోలీసులమని నమ్మ బలికి సెల్ఫోన్లో యూనిఫారం గల ఫోటోలు చూపించి గుట్కా అమ్ముతున్నారని బెదిరిస్తూ 2000 రూపాయలు బలవంతంగా లాక్కులు పోయినట్లు తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆలోచింపజేసిన బుద్ధుడితో నా ప్రయాణం నాటకం

భీమవరం జులై 30 ప్రభాతవార్త : బుద్ధుడితో నా ప్రయాణం నాటక ప్రదర్శన ఆలోచింపజేసింది. ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భీమవరం డిఎన్నార్ కళాశాలలోని రామకృష్ణ భవన్లో బుద్ధుడితో నా ప్రయాణం నృత్య రూప నాటకాన్ని ప్రదర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రాసిన బుద్ధుడు ఆయన ధర్మం పుస్తకం ఆధారంగా రూపొందించిన నాటక ప్రదర్శన ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు కుమారుడు సుందర్ రాజు నాటక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. వర్తమాన సమాజానికి గౌతమ బుద్ధుని బోధనల అవసరం ఉందని, భారతీయ బౌద్ధ మహాసభ వ్యవస్థాపకులు బోధిసత్వ డా అంబేద్కర్ ఆత్మచేతనను, బుద్ధధర్మంలోని మానవతా విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయోగమే బుద్ధునితో నా ప్రయాణం నాటకమని అన్నారు. ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నేషనల్ ట్రస్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎలిచర్ల హరిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనా జోసెఫ్ మాట్లాడుతూ ఈ నాటకం ఒక కళాత్మక ప్రదర్శన మాత్రమే కాదని, మానవజాతికి మార్గదర్శకంగా నిలిచే ధర్మబోధనల తాత్విక అభివ్యక్తి, నాటకరంగంలోకి బౌద్ధ ధర్మాన్ని సజీవంగా తీసుకువచ్చిన ఒక ప్రయోగమని అన్నారు. అంబేద్కర్ జీవితం, బుద్ధిజం మధ్య సంబంధాన్ని స్పష్టంగా తెలియజేస్తూ ఈ నాటకం ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అంబేద్కర్ బౌద్ధ ధర్మదీక్షకు దారితీసిన ఆత్మ తపన, సామాజిక పోరాటం, చరిత్రలో చోటుచేసుకున్న ఘట్టాలు ఈ నాటకంలో అత్యంత ప్రతిభావంతంగా ప్రదర్శితమయ్యాయని, ఈ నాటక రూపకల్పనలో విద్య, సంఘటన, పోరాటం అనే అంబేద్కర్ నినాదానికి దృశ్యరూపం లభించిందని చెప్పవచ్చునని వారు అన్నారు. ఇప్పటి వరకు 16 జిల్లాల్లో ఈ నాటిక ప్రదర్శన నిర్వహించామని, అన్ని చోట్ల విశేష ఆదరణ లభించిందని



అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, జనరల్ సెక్రటరీ కొల్లి శ్రీనివాస్, గంట సుందర్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఈ మహేష్, ఏ వీరయ్య, ఎం శ్రీకర్, కమలాకర్, సత్యవేణి, ఎస్తేర్ రాణి, మేరీ, గాతల సందీప్, తాడి రాజశేఖర్, స్టాలిన్, బాల, జీవిత రాజు, ఆధార్ రాజు, సంపత్, లాజర్, ప్రశాంత్, పిల్లి ముసలయ్య, ఆదాము, అమూల్య రావు, రాజబాబు, గాంధీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి మండలం మానవ అక్రమ రవాణా నిరోధానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు పిలుపునిచ్చారు బుధవారం స్థానిక అర్పణ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ పిల్లలు బాధ్యతగా చదువుకోవాలన్నారు చదువుకునే వయసులో ప్రేమ పెళ్లిళ్లకు దూరంగా ఉండాలన్నారు ముఖ్యంగా ఆడపిల్లలు ఎక్కువగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఏలూరు, జూలై 30 ప్రభాతవార్త : అస్మిత ఖేలో ఇండియా ఉమెన్ ర్యాంకింగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఆగస్టు మూడో తేదీన ఏలూరు నగరంలోని ఇండోర్ స్టేడియం నందు గల వెయిట్ లిఫ్టింగ్ హాల్లో నిర్వహిస్తున్నట్లు వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టి. దిన్నా బాబు తెలిపారు. ఈ పోటీలు పశ్చిమగోదావరి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగా మార్పు చేసిన వెయిట్ కేటగిరీలతో నిర్వహిస్తారు. కావున ఉమ్మడి జిల్లా మహిళా వెయిట్ లిఫ్టర్లు అందరూ ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. మూడవ తేదీ ఉదయం 7 గంటలకు వెయిట్ లిఫ్టర్లు తమ వయసు ధ్రువీకరణ పత్రములు ఒరిజినల్స్ తో వెయిట్ లిఫ్టింగ్ హాల్లో హాజరు కావలసినదిగా



కోరుచున్నాము.

# మానవ అక్రమ రవాణా నిరోధానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు



ఏలూరు,జూలై 30: ప్రభాతవార్త :జిల్లా కోర్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో బుధవారం "అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంబంధిత అధికారులు, సామాజిక కార్యకర్తలు,సంఘ స్థాయి సభ్యులతో అవగాహన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ఈరోజు నిర్వహించడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ అక్రమ రవాణా సమాజంలో ఒక పెనుసవాల్ గా మారిందని,ఇది ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఒక వ్యవస్థీకృత నేరం అని దీనిని సమాజం సమిష్టి కృషితో నిరోధించాలని సూచించారు. ఈ మానవ అక్రమ రవాణా ముఖ్యముగా సామాజిక అసమానతలు,ఆర్థిక పరిస్థితులు మరియు డిజిటల్ అంశాలపై ముడిపడి ఉందని తెలిపారు. సమాజంలో అట్టడుగు స్థాయి వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఈ మానవ అక్రమ రవాణా జరుగు తుందని,తద్వారా శ్రమ మరియు లైంగిక దోపిడీ జరుగుతుందని అన్నారు.ఇది మానవ మనుగడకు, సమాజానికి అభివృద్ధికి ఎంతో ఆటంకం కలిగిస్తుందని సూచించారు. ఈ మానవ అక్రమ రవాణా రకరకాలుగా ప్రలోభాలకు లోనుచేసి ఇటువంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కావున అపరిచితుల వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసు విభాగాలు,సరిహద్దు భద్రత, అంతర్జాతీయ సంస్థలు మరియు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లు చట్టాలు అమలు,ఆన్లైన్ ఫ్లాట్ ఫాములను ఉపయోగించడం, రవాణా కేంద్రాలు, అధిక రద్దీ ఉన్న ప్రాంతాలలో రక్షణ సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు.ప్రజలను ఎప్పటి కప్పుడు చైతన్యవంతులు చేయడం కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయటం అక్రమ రవాణా కేసుల కోసం రిపోర్టింగు ఛానల్ ను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేయడం ద్వారా ఈ మానవ అక్రమ రవాణా నిరోధించడానికి ఉపయోగపడ తాయని తెలిపారు. ఈ మానవ అక్రమ రవాణాకు గురైన బాధితులకు రక్షణ,పునరావాస సౌకర్యాలు కల్పిస్తారని తెలియజేశారు. అలాగే కార్యక్రమంలో ఏలూరు మరియు పశ్చిమగోదావరి జిల్లాల మహిళా పోలీసు ఇన్స్పెక్టర్లు కె.సుబ్బారావు,శ్రీమతి ఎస్.కె హసీన్, దేవరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాయక్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి శారద,ఉమ్మడి జిల్లాల డి.సి.పి.ఓలు శ్రీమతి సి.హెచ్.సూర్య చక్రవేణి, ఆర్.రాజేష్,ప్యానల్ న్యాయవాది రత్నరాజు, సిడబ్ల్యూసి మెంబరు పి.వెంకటేశ్వర రావు,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి.ఎన్.మునేశ్వరరావు, మరియు చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ కోఆర్డినేటర్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## అదికారులమంటూ వసూళ్లకు పాల్పడుతున్న నలుగురు అరెస్టు

తణుకు, జులై 30(ప్రభాత వార్త): ఎక్సైజ్ అధికారులమని చెప్పి కూల్ డ్రింక్ షాపుల యజమానుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న నలుగురు నకిలీ అధికారులను బుధవారం అత్తిలి పోలీసులు అరెస్టు చేశారు. అత్తిలి మండలం కంచుమర్రు గ్రామంలో ఒక కూల్‌డ్రింక్ షాపు వద్దకు వెళ్లిన కృష్ణాజిల్లాకు చెందిన మల్లాడి శివ, యుద్ధనపూడి వినోద్, సూరవరపు ఉమామహేశ్వరరావు, భూక్యా కృష్ణలు మద్యం విక్రయిస్తున్నారంటూ బెదిరింపులకు పాల్పడి వారి వద్ద డబ్బులు వసూలు చేశారు. అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి.ప్రేమరాజు వెల్లడించారు.

## సిపిఐ మండల కమిటీ.



అత్తిలి- జులై 30( ప్రభాత వార్త ):( గణపవరం ): సీపీఐ గణపవరం మండల కార్యదర్శిగా పెనగంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తాడేల వాసు ఎన్నికయ్యారు. గణపవరం వాసవీ కళ్యాణ మండపం నందు జరిగిన సీపీఐ గణపవరం మండల 4 వ మహాసభలో సీపీఐ గణపవరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా పెనిమింటి సత్యనారాయణ, యాళ్ల నాగేశ్వరావు,సీహెచ్ శ్రీను, పిల్లా నాగేశ్వరావు, జి. రాజు ఎన్నికయ్యారు.

# స్మార్ట్ విద్యుత్ మీటర్లతో ప్రమాదమే

## - అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

వేలేరుపాడు, జూలై 30,ప్రభాత వార్త : విద్యుత్ చార్జీల నిలువు దోపిడీని ఆపాలని, ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని బుధవారం వేలేరుపాడు మండలంలోని వామపక్ష పార్టీలు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ఆదాయాలు పెరగక, కరెంటు బిల్లులు కట్టలేక జనం అవస్థలు పడుతుంటే ఇదే సమయంలో స్మార్ట్ మీటర్లు ప్రజలపై గుదిబండలా మారక మునుపే ప్రజలు మేల్కొనాలని అంబేద్కర్ సెంటర్ వద్ద సదస్సులో అఖిలపక్షలా నాయకులు వివరించారు. ఆగస్టు 5వ తేదీన విద్యుత్ మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళనలో సంతకాలు, వినతి పత్రాలతో తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష



నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగంపై తణుకులో అవగాహన

తణుకు, జులై 30(ప్రభాత వార్త): మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులు అవగాహన కల్పించాలని తణుకు పట్టణ సీఐ ఎన్.కొండయ్య పేర్కొన్నారు. బుధవారం తణుకు పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు వినియోగంలో అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ ఎస్సై కె.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



## అగ్ని బాధితులకు జనసేన పార్టీ సహాయం



అత్తిలి -జులై 30( ప్రభాత వార్త )అత్తిలి శివారు గాంధీ నగర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి జనసేన పార్టీ తరఫున మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దాసం ప్రసాద్ 25 వేల రూపాయలు సహాయాన్ని అందజేశారు ఈ ప్రమాదంలో బండారు లక్ష్మి కుటుంబం నిరాశ్రయులు అయ్యారు. కట్టుబట్టలతో మిగిలారు. దనితో పార్టీ తరఫున సహాయం అందించడంతోపాటు శాసనసభ్యులు ద్వారా కూడా తగు సహాయం అందేలా కృషి చేస్తానని ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏకపక్ష ధోరణి సరికాదు: ఎన్.వి.రమణ



తణుకు, జులై 30(ప్రభాత వార్త): రాష్ట్రంలో 97 శాతం 3 శాతం కూడాలేని ప్రభుత్వ ఉపాధ్యాయులకు కట్టబెట్టడం అన్యాయమని ఏపీ ప్రధానోపాధ్యాయుల ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.శ్రీమన్నారాయణ బుధవారం న్యాయస్థానాలు యధాతద స్థితిని కొనసాగించమని పాధ్యాయులకు అనుకూలంగా వ్యవహరించడం పోస్టులకు ఇన్‌ఛార్జిలుగా ఉన్న ప్రభుత్వ మాత్రమే కాకుండా స్కూల్ అసిస్టెంట్లకు కూడా భర్తీ అభ్యంతరకమన్నారు. జీవో 154 ప్రకారం ఎంఈవో ఉన్న పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను కాదని డీవైఈవో, ఎంఈవో తదితర పోస్టులు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.వి.రమణ, జిల్లా ఒక ప్రకటనలో ఖండించారు. గౌరవ చెప్పినప్పటికీ ఏకపక్షంగా ప్రభుత్వ ఉ సరికాదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈవో యాజమాన్యంలోని ప్రధానోపధ్యాయులకు చేయడానికి పూనుకోవడం తీవ్ర పోస్టులు కేవలం 13 మాత్రమే ఉన్నాయని మిగిలిన 666 పోస్టులకు ఎంఈవో%-%1లుగా పరిగణిస్తూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను పరిగణనలోకి తీసుకోకుండా ఎంతో జూనియర్స్ అయిన ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్లకు కట్టబెట్టాలని చూడటం సర్వీస్ రూల్స్‌కు గండి కొట్టడమేనని పేర్కొన్నారు.

# బ్రాహ్మణ చెరువులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పెనుమంట్ర, జూలై-30, ప్రభాతవార్త: మండలంలోని పెనుమంట్ర బ్రాహ్మణ చెరువు లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని బి దేవి స్వరూప మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ పంట సాగులో ఉన్నదని తెలిపారు. అలాగే ఎక్కువగా రైతులు 1318 రకాన్ని సాగు చేశారని తెలియజేశారు. అలాగే మండలంలో వరి నాట్లు సుమారుగా 90 శాతం వరకు పూర్తి కావడం జరిగినదని అన్నారు. సార్వా పంటలో రైతులు ఎక్కువగా రసాయనికి ఎరువులు వాడవద్దని, వరి పంట పెరుగుదలను బట్టి మాత్రమే ఎరువులు వినియోగించాలని తెలియజేశారు. అలాగే ప్రతి రైతు ముఖ్యంగా పంటల బీమా పథకం అనగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. అలాగే పంట రుణం తీసుకోలేనటువంటి సొంత రైతులు మరియు సిసిఆర్సి కౌలు కార్డు కలిగిన కౌలు రైతులు తప్పకుండా వారు కామన్ సర్వీస్ సెంటర్ లో ఈ పంటల బీమా పథకంలో బీమా



చెల్లించి పంటల బీమా పథకంలో భాగస్వామ్యులు కావాలని తెలియజేశారు. ఈ పంటల బీమా పథకంలో వరి పంటకు ఎకరానికి రూ. 210/-రూపాయలు చెల్లించి ఈ బీమా పథకంలో ఎన్రోల్మెంట్ అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ,కౌలు రైతులు పాల్గొన్నారు.

## వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ హాస్టళ్ల బాట

తణుకు, జులై 30(ప్రభాత వార్త): రాష్ట్రంలో అధ్వాన్న స్థితికి చేరిన సంక్షేమ హాస్టళ్లను సత్వరమే సంస్కరించాలని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య డిమాండ్ చేశారు. కనీస మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునేందుకు తగిన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు అభిషేక్ ఆధ్వర్యంలో తణుకులోని ఎస్సీ బాలికలు, బీసీ బాలుర హాస్టళ్లను పానుగంటి చైతన్య సందర్శించారు.



# పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తా - ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి, జూలై-30, ప్రభాతవార్త: క్రైస్తవ పాస్టర్ల సంక్షేమానికి కృషి చేయాలనే సంకల్పంతో ఇటీవల ఏర్పాటైన నియోజకవర్గ స్థాయి పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బి ఎజ్రా శాస్త్రి నియోజకవర్గంలోని పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఎమ్మెల్యే బాలరాజు వివరించారు. పాస్టర్ల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాస్టర్లందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "నియోజకవర్గంలోని క్రైస్తవ పాస్టర్ల



సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన పరిష్కారాలను చూపిస్తానని అన్నారు. మతసామరస్యం నా కర్తవ్యం," అని స్పష్టం చేశారు.

## జీలుగుమిల్లి ఎస్ఐగా క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకరణ



జీలుగుమిల్లి, జూలై-30, ప్రభాతవార్త: జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌కు కొత్త సబ్ ఇన్స్పెక్టర్‌గా వాసం క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడటం, పేకాట, కోడి పందేల వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. క్రాంతి కుమార్ గతంలో కూడా జీలుగుమిల్లి స్టేషన్‌లో ఎస్ఐగా సేవలందించి, మంచి క్రమశిక్షణ, బాధ్యతతో కూడిన విధి నిర్వహణ ద్వారా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈయన సాధారణ బదిలీల భాగంగా తూర్పుగోదావరి నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన మళ్లీ ఇదే స్టేషన్‌కు తిరిగి రావడం మండల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన ఎస్ఐను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టీ నర్సాపురం మండలంలో ఎక్సైజ్ పోలీసులు దాడి



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో టి.నర్సాపురం మండలం మద్యాన్నపువారిగూడెం గ్రామము లో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు వారి సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా తాడిపర్తి వెంకటరమణ కు సంబంధించిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది అలాగే టి.నర్సాపురం మండలం సింగరాయపాలెం గ్రామంలోని అనుమానస్పద నాటు సారాయి విక్రేతగా గుర్తించిన శైలా నాగరాజు ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్టార్ట్ టి.నర్సాపురం వారి ఎదుట 128 బి ఎన్.ఎస్.ఎస్ బైండ్ ఓవర్ కొరకు హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు అతని పై బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది!అలాగే ఈ రోజు చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితుడు గా ఉన్న వడిత్యా వేంకటేశ్వర రావు ను చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బిఎన్ ఎస్ఎస్ చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ బాండ్ నమోదు చేయడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. అబ్దుల్ ఖలీల్ జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు

## ఫ్రీజర్ బాక్స్ ను ఆర్యవైశ్య సంఘానికి అందజేసిన కొల్లేపర వారి కుటుంబీకులు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: సమాజ హితం కోరుతూ ఎల్లప్పుడూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జంగారెడ్డిగూడెం పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులైన కొల్లేపర కృష్ణారావు కుటుంబ సభ్యులు రూ.75,000 తో ఒక ఫ్రీజర్ ను బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘానికి అందజేశారు.ఎవరైనా మరణించిన సమయంలో రెండు, మూడు రోజుల వరకు భౌతిక కాయం ఉంచడానికి వీలుగా ఈ ఫ్రీజర్ బాక్స్ ను తయారు చేయించారు. కొల్లేపర కృష్ణారావు ధర్మపత్ని ధనలక్ష్మి ఇటీవల స్వర్గస్తులవటంతో వారి పేరన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థలు ఇటీవల నిర్మించిన నూతన షెడ్ లో ఫ్రీజర్ అందుబాటులో ఉ



ంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య ప్రముఖులు చిన్ని రామ సత్యనారాయణ మహంకాళి రాంబాబు, వందనపు వెంకటేశ్వరరావు, మహంకాళి రంగప్రసాద్, టి వి ఏ రామ తారకం, ఈటిసి శేఖర్,నాగసూరి వసంత్ కుమార్, ఉప్పల గంగాధరరావు, దూబగుండ్ల బాపిరాజు,యేలూరి ఫణి కుమార్ తదితరులున్నారు. దాతలను ఆర్యవైశ్య సంఘం సన్మానించింది.

# రోడ్లు మరమ్మత్తులు వేగవంతం చేయాలి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రధాన రహదారిలో బొమ్మ సెంటర్ నుండి లక్ష్మీ థియేటర్ వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే సోంగా రోషన్ కుమార్ తెలిపారు. ఈ రహదారి మరమ్మత్తు పనులను బుధవారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరిశీలించారు.పట్టణంలో అధ్వానంగా ఉన్న మిగిలిన రోడ్ల నిర్మాణం నకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, టిడిపి నాయకులు పరిమి సత్తిపండు, రావూరి కృష్ణ, బొబ్బర రాజ్ పాల్, మహంకాళి రామ్మోహన్ రావు



తదితరులున్నారు. చింతలపూడి నుండి జంగారెడ్డిగూడెం పర్యటనకు వస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ మార్గమధ్యంలో కాన్వాయ్ ఆపి ప్రజలతో మాట్లాడుతూ రోడ్డు మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు.

## స్వమిత్ర సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆగస్టు 1 నుండి జరుగుతున్న స్వమిత్ర సర్వే కార్యక్రమాన్ని పారదర్శక నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిణి కొడాలి అనురాధ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆదేశాల మేరకు ఆగస్టు ఒకటి నుండి జరగవలసిన స్వమిత్వ సర్వే కార్యక్రమమునకు సంబంధించి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కె ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో వి.ఎస్. వివి సుజాత అధ్యక్షతన జరిగింది సమావేశంలో ముఖ్య అతిథిగా



డిపిఓ అనురాధ పాల్గొని పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

చింతలపూడి.. ప్రభాత వార్త : పకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సోమవారం కామవరపుకోట మండలం తడికలపూడి స్థానిక జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతిని మనమే కాపాడుకోవాలని మణికుమార్ అన్నారు.స్కూల్ ఆవరణంలో అనేక మొక్కలు నాటించమని స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు తెలియజేశారు. చిన్నతనంలోనే విద్యార్థులకు మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశామని స్కూల్ ప్రిన్సిపల్ యోహాను బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# తెర

తోట మాట్లాడుతూ... మా థాంక్యూ డియర్ చిత్రంను ప్రపంచంలో జరిగే ఒక బర్నింగ్ పాయింటును తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్ తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా చేసాము. సినిమాలో కథ ఎంత ముఖ్యమో స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. ఈ సినిమా అంతా కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే లో ఉండబోతుంది. ఒక మంచి సందేశం తో అందరు కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమాను ఉండబోతుంది. నిర్మాత బాలాజీ మాట్లాడుతూ... చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక బృందం అంతా సినిమాకు బాగా సపోర్ట్ చేశారు అన్నారు. హీరో ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... హెబ్బా

# ఒక మంచి సందేశంతో థాంక్యూ డియర్

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్ గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాత గా ఆగస్టు 1వ తేదీన విడుదల అవుతున్న చిత్రం "థాంక్యూ డియర్". ఈ చిత్రంలో హీరోయిన్‌గా హెబ్బా పటేల్, త్రంత మూవీ ఫేమ్ ధనుష్ రఘుముద్రి హీరోగా, రేఖ నిరోషా మరో హీరోయిన్ గా నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కమర్షియల్ ఎలిమెంట్స్, కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే తో వరల్డ్ బర్నింగ్ ఇష్యూ గురించి వివరించిన ఈ చిత్రం విడుదల కాకముందే హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో ప్రత్యేక ప్రదర్శన జరగడమే కాక 15 గోవా ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ తో పాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కరెంట్ అఫ్ఫైర్స్ చే రిజిస్టర్ కాబడిన బెంగళూరు ఇండియా ఆర్ట్ అండ్ లిటరేచర్ అసోసియేషన్, వెస్ట్ బెంగాల్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి హెబ్బా పటేల్ ఉత్తమ నటిగా, డెబ్యూ ప్రొడ్యూసర్‌గా పప్పు బాలాజీ రెడ్డి, సహాయ నటీనటులుగా నాగ మహేష్, రేఖ నిరోషా అవార్డ్స్ పొందారు. ఇటీవల విడుదలైన పాటలు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రవి ప్రకాశ్, నాగ మహేష్, వీర శంకర్, ఛత్రపతి శేఖర్, మీనాకుమారి, బేబీ ప్రభవతి, బలగం సుజాత, సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు, వీనిషా, వర్షిని, పప్పు చందు తదితరులు నటించగా పిఎల్కే రెడ్డి డీఓపీగా పని చేశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు. విడుదల తేదీ దగ్గర పడిన సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ పటేల్‌తో అలాగే రేఖా నిరోషాతో కలిసి పని చేయడం అనేది సంతోషకరం. ఈ సినిమా నాకు స్పెషల్ గా ఉంటుంది. ఆగస్టు 1వ తేదీన మా చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందరికీ నచ్చుతుంది అని అనుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ... నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాతకు, దర్శకునికి ధన్యవాదాలు. నాతో కలిసి నటించిన ధనుష్ గారికి, హెబ్బా గారికి థాంక్స్.

మా సినిమాను అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకులంతా థియేటర్లలో మా సినిమాను చూడాలని కోరుకుంటున్నాను అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ... "ఈ ఈవెంట్ కు వచ్చిన అందరికీ థాంక్స్. ఆగస్టు 1న తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆదరిస్తారని ఆశ కోరుకుంటున్నాను" అన్నారు. సంగీత దర్శకుడు సుభాష్ మాట్లాడుతూ... "నాకు ఈ చిత్రానికి పని చేసేందుకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శ్రీకాంత్ గారికి, నిర్మాత బాలాజీకి నా ధన్యవాదాలు. నాకు ఈ సినిమాకు పనిచేసే సమయంలో బాలాజీ గారు నాకు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఆ ఫ్రీడంతోనే మేము బాగా పని చేయగలిగాము. ఇటువంటి మరెన్నో సినిమాలు ఆయన చేయాలని కోరుకుంటున్నాను అంటూ ముగించారు. నటి నటులు హెబ్బా పటేల్, ధనుష్ రఘుముద్రి, రేఖ నిరోషా, వీర శంకర్, నాగ మహేష్ , రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు.



## తిరుగుబాటుదారుడి కథ

ప్రేక్షకులకు వైవిధ్యభరితమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలతో దూసుకుపోతోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఇప్పుడు ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. కాంతార చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ అగ్ర కథానాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం కాంతార 2 చిత్ర పనుల్లో నిమగ్నమై ఉన్న రిషబ్, ఒక పీరియడ్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా కోసం సితారతో చేతులు కలిపారు. 18వ శతాబ్దంలో భారతీలోని అల్లకల్లోలంగా ఉన్న బెంగాల్ ప్రావిన్స్‌లో ఒక తిరుగుబాటుదారుడు ఎదిగిన క్రమం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది. మంచి కథకుడిగా పేరు గాంచిన, ప్రతిభావంతులైన అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన ఓ అద్భుతమైన కథతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఏక కాలంలో చిత్రీకరింపబడుతుంది. తెలుగు, కన్నడతో పాటు తమిళం, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రొడక్షన్ నెం.36గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నటీనటులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేయనున్నారు. కేవలం ప్రకటనతోనే భారతీయ సినిమాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను త్వరలో నిర్మాతలు వెల్లడించనున్నారు.

## అవి మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు

తెలుగు ప్రేక్షకులకు క్వాలిటీ కంటెంట్ అందించడంలో ముందున్న ఆహా ఓటీటీలో ఇప్పుడు మరో ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ "నెట్‌వర్క్"తో ముందుకొస్తోంది. శ్రీకాంత్ శ్రీరామ్, కామ్నా జెఠ్మలానీ, ప్రియా వడ్లమాని, శ్రీనివాస్ సాయి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లే, అత్యద్భుత



విజువల్స్‌తో మొదటి సన్నివేశం నుంచి చివరిదాకా కట్టిపడేసే ఈ సిరీస్‌కు సతీష్ చంద్ర నాదెళ్ల దర్శకత్వం వహించారు. రమ్య సినిమా బ్యానర్‌పై లావణ్య యన్ఎస్, ఎంజి జంగం నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై భారీ అంచనాలను పెంచింది. ఆన్లైన్ డిపెండెంట్, ఆన్లైన్ గ్యాంబ్లర్, ఆన్లైన్ డేటింగ్, ఆన్లైన్ ఇన్ఫ్లూయన్సర్.. ఇలా నాలుగు పాత్రలు నెట్‌వర్క్ బ్యాక్‌డ్రాప్‌తో ముందుకు సాగడం, ఆ తర్వాత కథలో వచ్చే మలుపులు చాలా ఎక్సైట్‌మెంట్ క్రియేట్ చేశాయి. మనం డైరెక్షన్స్ ఇస్తే పని చేయాల్సిన వస్తువు.. మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు అనే డైలాగ్ నెట్‌వర్క్ కథ డెప్త్‌ను ప్రజెంట్ చేస్తోంది. తాగుబోతు రమేష్, సమ్మెట గాంధీ, జోష్ రవి, మీనా కుమారి, ఛత్రపతి శేఖర్, శివ (హిట్ 2), పద్మంజలి, కల్పలత (పుష్ప తల్లి), జెమినీ సురేష్, సిద్ధార్థ మీనన్, మహేష్ విట్టా, శివాని, మహి, మోనిక రెడ్డి, జబర్దస్త్ ఫణి, చిత్రం శ్రీను, సుమన్ సెట్టి, ఫన్ బకెట్ భార్గవి, ఫన్ బకెట్ ఫణి లాంటి ప్రముఖ నటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో కనిపించడం విశేషం. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర మ్యూజిక్ ఈ వెబ్ సిరీస్‌కి హైలెట్‌గా ఉండబోతుంది. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఎక్స్ లెంట్ పెర్ఫార్మెన్స్, టెక్నికల్ బ్రిలియన్స్‌తో నెట్‌వర్క్ వెబ్ సిరీస్ ఆడియన్స్‌కి సీట్ ఎడ్జ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించబోతుంది. నేటి నుంచి ఆహా ఓటీటీలో ప్రసారం కానున్న ఈ వెబ్ సిరీస్‌ను ఈ వీకెండ్‌లో మిస్ అవ్వద్దు.

## లైఫ్ అన్నీ నేర్పిస్తుంది



రౌడీ బాయ్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా చిత్రమిది. ఇందులో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించగా, సత్యదేవ్ ముఖ్య పాత్ర పోషించారు. సూర్యదేవర నాగ వంశీనిర్మించిన ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని థియేటర్లలోకి రావడానికి రెడీ అయింది. గురువారం తెలుగు తమిళం హిందీ కన్నడ మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ దేవరకొండ తన సినిమాలతో పాటుగా రియల్ లైఫ్ యాటిట్యూడ్ తో వార్తల్లో నిలుస్తుంటారనే సంగతి తెలిసిందే. అయితే కింగ్డమ్ ప్రమోషన్స్ లో ఆయన్ని చూస్తే, మునుపటి కంటే కాస్త దూకుడు తగ్గించినట్లుగా, చాలా మెచ్యూర్ గా మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. ఇదే విషయాన్ని విజయ్ దగ్గర ప్రస్తావించగా.. పెద్దోడ్ని అవుతున్నానని, వయసు పెరుగుతున్న కొద్దీ మెచ్యూర్ రావాలని అన్నారు. ఏదేమైనా తన మనసుకు అనిపించిందే మాట్లాడతానని, ఎవరి కోసమో తాను మారనని అన్నారు. జీవితం అన్నీ నేర్పిస్తుందని పేర్కొన్నారు. కెరీర్ ప్రారంభం నుంచీ మీరు అగ్రెసివ్‌గా మాట్లాడుతున్నారు. కానీ ఈరోజు 'కింగ్డమ్' ప్రెస్ మీట్ లో స్కూల్ కి వచ్చిన పిల్లాడిలా చాలా పద్ధతిగా మాట్లాడుతున్నారు. ఈ మార్పుకు కారణమేంటి? అని విలేఖరులు ప్రశ్నించగా.. నేనెప్పుడూ లోపల నాకు ఏది అనిపిస్తే అదే మాట్లాడతా. ఇప్పుడు ఇలా అనిపిస్తుందేమో.. అందుకే ఇట్లా మాట్లాడుతున్నా. కెరీర్ ప్రారంభంలో దూకుడుగా ఉన్నప్పటికీ మనసులో అనిపించిందే మాట్లాడేవాడిని. ఎవరి కోసమో నేను మారను. ఎప్పుడు ఎలా అనిపిస్తే అలా ఉంటా. కానీ బిగినింగ్ డేస్‌లో డిఫెన్స్ మెకానిజంలో ఆ అగ్రెషన్ వస్తుందేమో.. ఎవరూ నన్ను తక్కువ చేసి మాట్లాడకూడదు. నన్ను నేను ప్రొటెక్ట్ చేసుకోవాలి. నేను అనుకున్నది సాధించాలి అనే ఆలోచనలతో అలా మాట్లాడతాం. సినిమాల్లో చూపించినట్లుగా హీరో ముందుగా పవర్‌ఫుల్‌గా ఉంటాడు. ఆ తర్వాత అమ్మ, అమ్మాయి ఎవరో ఒకరి వల్ల సాఫ్ట్ అయిపోతాడు అని విజయ్ దేవరకొండ అన్నారు. కింగ్డమ్‌లో పోషించిన పాత్ర వల్ల వచ్చినా మెచ్యూరిటీనా? గత అనుభవాల వల్ల వచ్చిన మార్పా? అని అడగ్గా.. వయసు పెరుగుతోంద, నేనూ పెద్దోడ్ని అవుతున్నా అని నవ్వుతూ బదులిచ్చారు. లైఫ్ అన్నీ నేర్పిస్తుందని పేర్కొన్నారు. కింగ్డమ్ అవుట్ పుట్ తో మేము చాలా సంతృప్తిగా ఉన్నాం. బుకింగ్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చూసి మాకెంతో హ్యాపీగా ఉంది. తెలుగు ఆడియన్స్ ఇస్తున్న భరోసాతోనే.. మేము సినిమా రిలీజ్ ముందు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నాం. ఇది విజయ్ దేవరకొండ కింగ్డమ్ మాత్రమే కాదు. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి కింగ్డమ్ ఇది. ఇందులో ఎమోషన్స్ కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ఆడియన్స్ కింగ్డమ్ ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి ఎక్స్ పీరియన్స్ ఇస్తుందిఖిఖి అని విజయ్ దేవరకొండ అన్నారు.

## సెప్టెంబర్‌లో ఒటిటికి సైయారా ?

లేటెస్ట్‌గా బాలీవుడ్ సినిమా దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన చిత్రం సైయారా యంగ్ హీరో ఆహాన్ పాండే హీరోగా పరిచయం అవుతూ నటించిన ఈ సినిమా పెను సంచలనంగా నిలిచింది. ఇండియన్ సినిమా దగ్గర ఏ హీరో డెబ్యూకి కూడా రాని రేంజ్ వసూళ్లు ఈ చిత్రానికి ఇప్పుడు వస్తున్నాయి. ఆల్రెడీ 400 కోట్ల మార్క్ ని దాటిన ఈ సినిమా ఇప్పటికీ స్ట్రాంగ్ రన్‌తో దూసుకెళ్తుంది. అయితే థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా కొనసాగుతున్న ఈ సినిమా ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం మేకర్స్ రానున్న సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులోకి తెచ్చే ఛాన్స్ ఉన్నట్టుగా ఇప్పుడు బజ్ వినిపిస్తుంది. ఈ సినిమా హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అందులో కేవలం హిందీలోనే స్ట్రీమింగ్ కి వస్తుందట. ఇక దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.

### వీక్ డేస్‌లో కూడా మహావతార్ నరసింహ గర్జన

రీసెంట్‌గా ఇండియన్ సినిమా దగ్గర ఒక సర్ప్రైజింగ్ బ్లాక్ బస్టర్ చిత్రం ఏదన్నా ఉంది అంటే అది యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ అని చెప్పాలి. దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించిన ఈ డివోషనల్ యాక్షన్ డ్రామా లిమిటెడ్ గా రిలీజ్ అయ్యి ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర గర్జిస్తోంది. వీకెండ్ అయ్యి వీక్ డేస్‌లోకి వచ్చిన తర్వాత కూడా సెన్సేషనల్ రన్‌ని ఈ సినిమా చూపించడం గమనార్హం.

## ఉస్తాద్‌ని కలిసిన కింగ్డమ్ టీం

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ఉస్తాద్ భగత్ సింగ్ కూడా ఒకటి. జెట్ స్పీడ్ లో షూటింగ్ కొనసాగిస్తున్న ఈ సినిమాలో ఓ సాంగ్ షూటింగ్ చేస్తుండగా సినీ ప్రముఖులు షూటింగ్ లోకి వెళ్లి అక్కడ తాము చూసిన విజువల్స్‌తో ఎగ్జైట్ అయ్యారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్ లో కింగ్డమ్ యూనిట్ కూడా వెళ్లి సందడి చేసినట్టు తెలుస్తుంది. అన్నపూర్ణ స్టూడియోస్ లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతుండగా కింగ్డమ్ మెయిన్ యూనిట్ వెళ్లారట. పవన్ కళ్యాణ్ ని కూడా కలిసినట్టు సినీ వర్గాలలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇక ఫైనల్‌గా సితార టీం ఆ పిక్‌ని విడుదల చేసేసారు. మరి ఇందులో పవర్ స్టార్‌తో విజయ్ దేవరకొండ, నిర్మాత నాగవంశీ, శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే లు కనిపిస్తున్నారు. మరి ఈ పిక్ లో మాత్రం అందరూ డైనమిక్ గా కనిపిస్తుండగా పవన్ మాత్రం సూట్ లో ఫ్రేమ్ కి మరింత స్పెషల్ గా మారారని చెప్పవచ్చు. ఇది చూసిన ఫ్యాన్స్ మాత్రం మంచి ఎగ్జైట్ అవుతున్నారు. ఇక కింగ్డమ్ రేపు ఆగస్టు 31న గ్రాండ్ గా విడుదలకి రాబోతుండగా ఉస్తాద్ భగత్ సింగ్ ని మేకర్స్ వచ్చే ఏడాదికి ప్లాన్ చేస్తున్నారు



## సీన్ బాగానే వచ్చినా కొట్టేవాళ్లు

తెలుగులో నటించిన చంద్రలేఖ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఆసక్తికర సంఘటనను ఇషా కొప్పికర్ తాజా ఇంటర్వ్యూలో గుర్తుచేసుకుంది. నాగార్జున తనను కొట్టే సీన్‌లో మొదట మెల్లగా కొట్టగా సీన్ సరిగ్గా రాకపోవడంతో గట్టిగా కొట్టాలని చెప్పిందట. దీంతో నాగార్జున ఆమె చెంపపై ఏకంగా 14-15 సార్లు గట్టిగా కొట్టారట. సీన్ బాగానే వచ్చినా షూటింగ్ తర్వాత ఆమె ముఖం మొత్తం కందిపోయిందట. చెంపపై వాతలు పడటంతో నాగార్జున క్షమాపణలు చెప్పారని ఇషా కొప్పికర్ తెలిపింది. అక్కినేని నాగేశ్వరరావు నటన వారసుడిగా విక్రమ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన అక్కినేని నాగార్జున అగ్రహీరోగా ఎదిగారు. తండ్రికి తగ్గ వారసుడని ప్రశంసలు అందుకుంటూ ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు. అందరి హీరోల్లాగే ఆయన కెరీర్లోనూ హిట్లు, ఫ్లాపులున్నా ప్రేక్షకులని అలరించడమే తన మొదటి ప్రాధాన్యతగా భావిస్తారు నాగార్జున. స్క్రిప్ట్ విషయంలో వేలు పెట్టకుండా దర్శకుడు ఏది చెబితే అది చేసుకుని వెళ్లిపోవడమే ఆయన నైజం. ఇక హీరోయిన్లతో ఆయన రిలేషన్ గురించి ఎన్నో ప్రచారాలు జరిగినా పట్టించుకోకుండా తన సినీ కెరీర్‌ని, ఫ్యామిలీని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందు కెళ్లిపోతున్నారు. హీరోగా వరుస ఫ్లాపులు రావడంతో రూటు మార్చి క్యారెక్టర్ ఆర్టిస్టు అవతారమెత్తారు. ఇటీవల వచ్చిన 'కుబేర'లో ఆయన పోషించిన పాత్ర మంచి పేరు తీసుకొచ్చింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో వస్తోన్న కూలీలలోనూ కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా నాగార్జునపై ఓ బాలీవుడ్ హీరోయిన్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ మేటర్ ఏంటంటే.. ఓ సినిమా షూటింగ్ సమయంలో నాగార్జున ఆమెను 14 సార్లు చెంపపై కొట్టారట.

## తెలుగు ప్రేక్షకుల ఆదరణ అమోఘం

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటించిన రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా సార్ మేడమ్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఇటీవలే తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్ ని అందుకుంది. ఆగస్ట్ 1న తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహిచారు. ప్రెస్ మీట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ సినిమా తమిళ్‌లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చిన తెలుగు ప్రజలు ఎంతగానో ప్రేమ అభిమానాన్ని చూపిస్తారు. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి తెలుగు పాటలు రాంబాబు చాలా చక్కగా రాశారు. వినసొంపుగా వున్నాయి. అందరూ రిలేట్ చేసుకునే కథ ఇది. ఈ సినిమా కోసం పరాటా చేయడం నేర్చుకున్నాను. రెండు నెలల కోర్స్ కూడా చేశాను (నవ్వుతూ) డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. నేను ఏ క్యారెక్టర్ చేసిన ప్రతి సినిమాని ఎంజాయ్ చేస్తూనే చేశాను. ఈ సినిమా కూడా చాలా అద్భుతమైన ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ ఈ కథని చాలా అద్భుతంగా రాశారు. చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాము. నిత్యతో వర్క్ చేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. మేము సినిమా గురించి, కథ గురించి. పాత్రల గురించి చాలా విషయాలు చర్చించుకుంటాము. ఈ సినిమా అంతా ఒక ఫ్యామిలీ ఎట్మాస్ఫియర్ లో జరిగింది. అందరూ థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ నిత్యామీనన్ మాట్లాడుతూ.. తెలుగులో సినిమా చేసి చాలా రోజులు అయింది. అందుకే ఈ సినిమాకి తెలుగులో నేనే డబ్బింగ్ చెప్పాలని అనుకున్నాను. ఈ సినిమా విషయంలో చాలా ఆనందంగా ఉంది. విజయ్‌తో నేను ఆల్రెడీ ఒక సినిమా కలిసి చేశాను. అదొక డిఫరెంట్ సినిమా. అందులో సైలెన్స్ చాలా ఎక్కువ ఉంటుంది. ఇందులో వైలెన్స్ ఎక్కువ ఉంటుంది (నవ్వుతూ). పాండిరాజ్ అద్భుతమైన డైరెక్టర్. ఈ కథ వినగానే ఒకే చేశాను. ఇది ఒక హీరో హీరోయిన్స్ సినిమా కాదు ఒక ఫ్యామిలీ లాగా ఉండే సినిమా. ఆఫ్ స్క్రీన్ కూడా మేము అందరం ఒక ఫ్యామిలీ లాగే ఉన్నాం. ఈ సినిమా కెమెరా వర్క్, మ్యూజిక్ ఫెంటాస్టిక్ గా ఉంటాయి. నేను నందిని ఇద్దరం కలిసి సినిమా చూసాము. చాలా ఎంజాయ్ చేసాము. తమిళ్లో సినిమా చాలా పెద్ద హిట్ అయింది. నెంబర్స్ తో పాటు అందరి మనసులో కూడా చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా అంత పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే స్టోరీ. తమిళ్ లాగే తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నానుఖిఅన్నారు. డైరెక్టర్ పాండిరాజ్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. కార్తిగారు నటించిన చిన్న బాబు సినిమా తెలుగులో చాలా పెద్ద హిట్ అయింది. ఆ సినిమాకి నేనే దర్శకత్వం వహించాను. సార్ మేడం భార్యాభర్తల మధ్య జరిగిన ఒక బ్యూటిఫుల్ స్టోరీ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. విజయ్ సేతుపతి, నిత్య చాలా అద్భుతంగా నటించారు. లవ్ కామెడీ యాక్షన్ మాస్ ఎమోషన్స్ అన్ని ఉన్న పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్. మీరందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారు అన్నారు. డైరెక్టర్ బి నందిని రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నేను గెస్ట్‌గా రాలేదు. ఆల్రెడీ ఈ సినిమా చూసిన ఆడియన్ వచ్చాను. విజయ్ నిత్య



ఇద్దరినీ స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు రెండు పాత్రలు గానే కనిపించాయి. సినిమాని తప్పకుండా మీరందరి ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా చూసిన థియేటర్స్ లో ఆడియన్స్ క్లాప్స్ కొడుతున్నారు అంతలాగా కరెక్ట్ అవుతున్నారు. ఒక మంచి హోమ్ ఫుడ్ లాంటి సినిమా ఇది. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఈ మధ్యకాలంలో నేను చూసిన వెరీ క్యూట్ అండ్ హార్ట్ టచింగ్ మూవీ ఇది. చాలా రిపీట్ వాల్యూ ఉన్న సినిమా ఇది. సినిమా తెలుగులో కూడా చాలా పెద్ద హిట్ అవుతుంది అన్నారు. డిఓపి సుకుమార్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. నేను తెలుగులో యశోద సినిమా చేశాను. ఆ సినిమాతో నాకు చాలా గౌరవం వచ్చింది. ఈ సినిమాతో ఆ గౌరవం మరింత పెరుగుతుందని నమ్ముతున్నాను. సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను.

లిరిక్ రైటర్ రాంబాబు గోసాల మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాలో అన్ని పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. పాటలు అద్భుతంగా వచ్చాయి. ఫ్యామిలీ అందరూ హాయిగా ఎంజాయ్ చేసే సినిమా ఇది. డైరెక్టర్ గారు అద్భుతంగా తీశారు. విజయ్ సేతుపతి గారు నిత్యామీనన్ గారు అద్భుతంగా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది అన్నారు. ఎన్ వి ఆర్ సినిమాస్ సురేష్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇది ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్. ప్రతి ఫ్యామిలీ చూడాల్సిన సినిమా. తమిళ్లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ కావాలని ఆశిస్తున్నాం. అందరికీ థాంక్స్. ప్రొడ్యూసర్ త్యాగరాజన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. విజయ్ సేతుపతి గారు గారితో ఈ సినిమా చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ గారు చెప్పిన కథ చాలా నచ్చింది. అప్పుడే ఒక సక్సెస్ఫుల్ సినిమా తీస్తున్నాననే నమ్మకం వచ్చింది విజయ్ సేతుపతి గారు నిత్యామీనన్ గారి లాంటి యాక్టర్స్ ప్రాజెక్టు లోకి వచ్చిన తర్వాత ఆ నమ్మకం మరింతగా పెరిగింది. దర్శకుడు మనసులో స్క్రిప్ట్ ఫీల్ అయితే అది కచ్చితంగా అద్భుతంగా వస్తుంది. ఇంత అద్భుతమైన సినిమా ఇచ్చిన విజయ్ సేతుపతి గారి,కి డైరెక్టర్ పాండిరాజు గారికి థాంక్యూ. ఇది యూనివర్సల్ సబ్జెక్టు. అందరూ రిలేట్ చేసుకుంటారు. తెలుగు ఆడియన్స్ కూడా ఈ సినిమాని అద్భుతంగా ఆదరిస్తారని నమ్మకం ఉంది. తమిళ్లో చాలా పెద్ద విజయాలు సాధించాము. తెలుగు వర్షన్ కూడా గొప్ప అద్భుతమైన విజయాన్ని అందుకుంటుందని నమ్మకం ఉంది. మీ అందరి మీ అందరి ఆదరణ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.



## కూలీ పవర్ ఫుల్ జోష్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కూలీకి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు, మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ కూలీ నుంచి పవర్‌హౌస్ సాంగ్ రిలీజ్ చేశారు. రాక్ స్టార్ అనిరుధ్ ఈ పాటని పవర్ ప్యాక్డ్ సెన్సేషనల్ నెంబర్ కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల రాసిన లిరిక్స్ సూపర్ స్టార్ రజనీ ఇమేజ్‌కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యాయి. అరివు కోరస్ వోకల్స్ మెస్మరైజింగ్ వున్నాయి. పవర్‌హౌస్ సాంగ్‌లో రజనీ పవర్ ఫుల్ ప్రజెన్స్ నెక్స్ట్ లెవల్ లో వుంది. అందరినీ ఆకట్టుకున్న ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది.

## ఇక నుంచి బెట్టింగ్ ప్రచారం చేయను

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో భాగంగా సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) విచారణ ముగిసింది. 2025 జులై 30వ తేదీ ఉదయం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో గల ఈడీ కార్యాలయానికి ప్రకాష్ రాజ్ చేరుకున్నారు. దాదాపుగా 5 గంటల పాటు అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రకాష్ రాజ్ ఈడీ అధికారులు తన అకౌంట్స్ మొత్తం చూశారన్నారు. అంతేకాకుండా స్టేట్ మెంట్ కూడా రికార్డు చేశారని, తనని మళ్లీ విచారణకు రమ్మని పిలువలేద్దన్నారు. 2016లో తాను ఓ యాప్ కు మాత్రమే ప్రమోట్ చేశానని, అందుకు తాను డబ్బులు కూడా తీసుకోలేదని ప్రకాష్ రాజ్ వెల్లడించారు. ఇక నుంచి అలాంటి యాప్ లను తాను ప్రమోట్ చేయనని తెలిపారు ప్రకాష్ రాజ్. కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపడుతోంది. ప్రకాష్ రాజ్ జంగ్లీ రమ్మీ వంటి బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ప్రకాష్ రాజ్‌తో పాటుగా సినీ సెలబ్రేటీలు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి ్మ వంటి పలువురు సినీ ప్రముఖులకు కూడా ఈడీ నోటీసులు పంపించింది. విజయ్ దేవరకొండ ఆగస్టు 6న, మంచు లక్ష్మి ్మ ఆగస్టు 13న ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల ద్వారా వేల కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. దుబాయ్ నుండి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన సొమ్మును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ విచారణ ఇంకా కొనసాగుతుంది, భవిష్యత్తులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

**లక్షలు పోగొట్టుకుని, ప్రాణాలు తీసుకుని**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వలన చాలామంది యువకులు తమ ప్రాణాలను కోల్పోయారు. ముఖ్యంగా యూత్ ఈజీ మనీకి అలవాటు పడి లక్షలు పోగొట్టుకుని తమ ప్రాణాలు తీసుకున్నారు. డబ్బు పోగొట్టుకున్నవారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై డిప్రెషన్‌లోకి వెళ్లడం. ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి వాటిని సినీ సెలబ్రేటీలు ప్రమోట్ చేసి కోట్లు దండుకున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో రంగంలోకి దిగిన ఈడీ సెలబ్రేటీలకు నోటీసులు పంపి విచారణ చేబడుతోంది.

# కుక్కి కడుపునింపుతున్నారా?



పిల్లలతో తినిపించడం తల్లులకు పెద్ద సవాలే. మారిన జీవనశైలితో వారికి ఓపిగ్గా పెట్టలేక... కడుపు నింపడానికి ఏ చిప్స్ ప్యాకెట్లో చేతికిచ్చేస్తున్నారు. అలా చేస్తే వారు ఊబ కాయం బారిన పడొచ్చని హెచ్చరిస్తున్నారు వైద్యులు. దీనికి పరిష్కారమెలాగో సూచిస్తున్నారు.

★ ఎదిగే చిన్నారుల ఆరోగ్యానికి పోషకాలన్నీ అవసరమే. అంటే కార్బోహైడ్రేట్స్ (అన్నం, పరాకా), ప్రొటీన్లు (పప్పు, పనీర్, గుడ్లు, లీస్మీట్), ఆరోగ్యకరమైన కొవ్వులు (నెయ్యి, గింజలు), విటమిన్లు(కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు) అన్నీ చూసుకోవాలన్నమాట. మసాలాలు, కారం, ఉప్పు తగ్గించి.... పసుపు, జీలకర్ర, ధనియా నిరంతరం వాడండి.

★ పిల్లల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా నోట్లో కుక్కి పెట్టేస్తున్నారా? ఇలా చేస్తే ఆ మీదే వారు విరక్తి పెంచుకోవచ్చు. ఒకేసారి ఎక్కువగా పెట్టే బదులు కొద్ది కొద్దిగా తినిపించండి. అప్పుడే తేలిగ్గా జీర్ణం చేసుకోగలరు.

★ కొంతమంది చిన్నారులు భోజనం కంటే స్నాక్స్, అల్పాహారాల కోసం ఎక్కువగా ఇష్టపడుతుంటారు. చిరు, తృణ ధాన్యాలతో వారికి నచ్చే రుచులతో స్నాక్స్ చేసి పెట్టండి. ఇంట్లో మీరు వంట చేసేటప్పుడు వారికి నచ్చే కూరగాయలను ఎంపిక చేసుకోండి. పిండి కలపడం, ఆకుకూరలు కోయడం వంటి చిన్న చిన్న పనుల్లో సాయం చేయమనండి. ఆ వారికి ఆయా వస్తువులపై ఆసక్తి ఏర్పడుతుంది.

★. స్కూలుకి వెళ్లే వయసున్న పిల్లలపై వారితోపాటు చదివే స్నేహితుల ప్రభావమూ ఉంటుందా వారికి బాక్సు ని సర్దిపెట్టేటప్పుడే రుచిగా కాకుండా కంటికింపుగానూ కనిపించేలా ఉండే పదార్థాలను ఉంచండి. అప్పుడే వారు చక్కగా తింటారు. స్కూల్లో సరిగా తింటున్నా అన్న భయం ఉంటే.. రోజులో ఒక పూట అయినా తమంతట తాముగా తినడం నేర్పించండి. కుటుంబ సభ్యులతో కలిసి కూర్చుని తినేలా చేయండి.

# గ్రామీణ మహిళలు వ్యాపారవేత్తలు కావాలి

**మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి. అది ఎంతో ధైర్యాన్నిస్తుంది. అందుకు వృత్తి నైపుణ్యాలు కీలకం అంటారు ఫిక్కి లేడీస్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఛైర్‌పర్సన్ ప్రతిభాకుందా. అమరజీవి పొట్టి శ్రీరాములు కుటుంబానికి చెందిన ఈమె, ఆ లక్ష్యంతోనే భువనగిరిలో మహిళల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. ఈ వివరాల గూర్చి తెలుసుకుందాం..**



డబ్బు ఇస్తే.. అది కొతకాలమే ఉంటుంది. అదే నైపుణ్యాలను అందిస్తే జీవితాంతం ఉపయోగపడతాయి. అందుకే, గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణ అందించటంపై దృష్టి పెట్టా. తాజాగా భువనగిరిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేశా. తక్కువ మందిని తీసుకునే కంటే, ఒక ప్రాంతాన్ని ఎందుకుని శిక్షణ ఇసేనత దాని ప్రభావం ఎకునకవగా ఉంటుంద నిపించింది. అందుకే, స్థానిక 'మెప్మా' గ్రూప్ మహిళలతో అనుసంధానమయ్యాం. స్కిల్ ప్రోగ్రామ్ తరగతుల నిర్వహణ కోసం ప్రభుత్వం 6 గదులను కేటాయించింది. మొదటి రౌండ్లో భాగంగా.. డిజిటల్ లిటరసీ, టైలరింగ్, మగ్గం, బ్యుటీషియన్ కోర్సులు మొదలుపెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మాయిలకు భాషపరంగా ఇబ్బంది లేకుండా ఉండేందుకు కమ్యూనికేషన్ స్కిల్స్ వంటివీ నేర్పిస్తున్నాం. తదుపరి దశలో ఫైనాన్షియల్ లిటరసీ, సైబర్ సెక్యూరిటీ, హాస్పిటాలిటీ, ట్యాలీ ప్రో, డ్రైవింగ్ కోర్సులు, సెల్ఫ్ డిఫెన్స్, లీగల్ రైట్స్, వెడ్డింగ్ ఇండస్ట్రీకి సంబంధించిన నైపుణ్యాలూ నేర్పించాలన్నది మా ప్రణాళిక. వీటన్నింటికి కావాల్సిన మెటీరియల్ అంతా మేమే ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఇదంతా సీఎస్ఆర్ ఫండ్స్‌తో చేస్తున్నాం. వాలంటీర్లుగా మా సభ్యులే అక్కడకు వెళ్లి నేర్పిస్తారు. కేవలం మహిళలు వచ్చి నేర్చుకుంటే చాలు. కోర్సు అయిపోయాక, సర్టిఫికెట్ అందిస్తాం. ఆన్‌లైన్‌లో బిజినెస్‌ను ఎలా ప్రమోట్ చేసుకోవాలననదీ నేర్పిసునతన్నాం. వాళ్లని మైక్రో అంత్రప్రెన్యూర్లుగా తీరినచదిద్దాలననదే మా లక్ష్యం. ప్రస్తుతం 200మంది దాకా మహిళలు ఉన్నారు. ఈ ఏడాది కనీసం 2 వేల మందికి నేర్పించాలనేది మా టార్గెట్. ప్రతి ఒక్కరిలోనూ నేర్చుకోవాలనే తపన. దానినన చూసేనత మరింతగా చేయాలనే ఉత్సాహం వస్తుంటుంది. అలానే, ఆదిలాబాద్‌లో 4 వేల సంవత్సరాల చరిత్ర ఉన్న కళ 'డోక్రా' అంతరించిపోతోన్న ఈ కళకు తిరిగి జీవం పోయాలననది మా ఉద్దేశం. ఇందుకోసం అక్కడి ఐటిడిఎతో కలిసి పనిచేస్తున్నాం. ఈ కళలో పాతకాలం డిజైన్లు తప్ప కొత్తవి తెలియదు వారికి. అందుకే, మార్కెట్లో డిమాండ్ ఉన్న కోస్టర్లు, పెన్ స్టాండ్లు, పేపర్ వెయిట్లు వంటివి తయారుచేసేలా ఒక ఆర్టిస్ట్‌ని పెట్టి అక్కడి మహిళలకు శిక్షణ ఇచ్చాం. దాంతో వాళ్లు కొతనత డిజైన్లు నేర్చుకున్నారు. ఆ ఉత్పత్తులను మేమే మార్కెట్ చేయిసునతన్నాం. వాళ్లతో ప్రదర్శనలూ ఇప్పిసునతన్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ ఉండాలి. అదే మనకూ, మన కుటుంబానికి గౌరవం. అందుకోసం ఎప్పుడూ కృషి చేయాలి. ఖాళీగా అస్సలు కూర్చోకూడదు. అందుకే 'సురేంద్రపురి' కళాధామానికి ఎండీగా వ్యవహరిస్తూనే ఈ బాధ్యతలనీ చేపట్టా. పొట్టి శ్రీరాములు ముని మనుమరాలిగా ఆయన ప్రభావమూ నాపై ఉంది. వృత్తి వ్యక్తిగత జీవితాలను బ్యాలెన్స్ చేయటం కష్టమే. కానీ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే చేయలేనిది ఏదీ లేదు.



# అందమైన స్టేట్‌మెంట్ నగలు









గిర్రున తిరిగే కాలం కంటే వేగంగా.. ఫ్యాషన్లూ పెరుగుతాయి. ఎప్పటికప్పుడు కొత్తదనం కోరుకునే అమ్మాయిల ఆలోచనల్ని తరచి చూస్తూ కొత్తసొబగులు అద్దుకుని అలరిస్తాయి. అలాగని అవన్నీ దుస్తులే అనుకోవద్దు. ఖరీదైన నగలూ ఇందుకు మినహాయింపుకాదు. ఎందుకంటే మొన్నటివరకూ అమ్మాయిలు.. తమ మెడలో కనీకనిపించకుండా ఉండే గొలుసులు వేసుకోవడమేన స్టైల్స్ అనేవారు. తరవాత సంప్రదాయాన్ని కోరుకుని.. టెంపుల్ డిజైన్‌లో తయారుచేసిన హారాలు, వడ్డాణాలు, వంకీలు.. వంటివి ధరించి మురిసిపోయారు. ఇప్పుడు అవి ఆడంబరంగానే కాదు.. ఆధునికంగానూ కనిపించాలని కోరుకుంటున్నారు. అందుకే, ఇప్పుడు ఫ్యూజన్ స్టేట్‌మెంట్ నగలూ, పెండెంట్లూ వచ్చేశాయి. పచ్చలూ, కెంపులూ, నీలాలూ, ముత్యాలు.. ఇలా నవరత్నాలు పొదిగిన పతకాలు, వాటిపై కార్వింగ్, ఆ పక్కనే పుత్తడితో చేసిన ఎద్దులు, ఏనుగులు, జింకలు, పూలూ లతల సమూనాలు.. అన్నీ అందులోనే ఇమిడిపోయి అదరహో అనిపిస్తున్నాయి. ప్రతి ఆభరణం దేనికదే ప్రత్యేకంగానూ ఉంటూ స్టేట్‌మెంట్ పీస్ పిస్‌గా ఆకట్టుకుంటోంది. ఫ్యాషన్ ప్రియులకైతే ఇవి తెగ నచ్చేస్తున్నాయి. మీరూ ఓసారి ఇటు చూసేయండి.





# ఆఫీసులో నిద్రా?



కొంతమంది ఉద్యోగినులకు ఆఫీసుకెళ్లగానే నిద్ర ముంచుకొస్తుంది. ఇంకొందరికేమో కాస్త అన్నం తినగానే ఆవలింతలు మొదలై పోతాయి. **ఎందుకిలా?** దీనెలా అదుపు చేసుకోవాలి. మధ్యాహ్న భోజనం తరవాత శరీరంలో ఇన్సులిన్ స్థాయి పెరిగి రక్తంలో చక్కెర స్థాయులు ఎక్కువవుతాయి. ఇది నిద్రపోయే హార్మోన్లు సెరటోనిన్, మెలటోనిన్‌ను పెంచుతుంది. దీంతో కాస్త మగతగా నిపిస్తుంది. ఇలాంటప్పుడు తిన్న వెంటనే పనిలో పడిపోకుండా.. కాసేపు అంటూ ఇటూ నడవండి లేదా మెట్లెక్కి దిగండి.

★ శరీరానికి తగినన్ని నీళ్లు అందనప్పుడు అలసటకు గురవుతుంది. ఇది నిద్రకూ కారణం అవ్వొచ్చు. ఎప్పుడైనా కళ్లు మూతలు పడుతున్నా యంటే ఓ గ్లాసు వాటర్ తాగి చూడండి.

★ మీరు శక్తినిచ్చే ఆహారం తీసుకోకపోయినా నిద్ర ముంచుకొస్తున్నట్లు అనిపిస్తుంది. సాయంత్రం అయ్యేసరికి ఈ సమస్య ఎదురవుతుంటే మీరు నిసత్తువతో ఉన్నట్లే. ఈ పరిస్థితి అదుపులోకి రావాలంటే గుప్పెడు నట్స్, సీడ్స్‌ని డబ్బాలో వేసుకుని వెంట తీసుకెళ్లండి. మీకు తీసుకునే ఆహారంలో ఇనుము, ప్రోటీన్లు పిండిపదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవన్నీ మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచేవే.

★ పగటి పూట నిద్ర వెంటాడటానికి మరో కారణం రాత్రిళ్లు మీరు గాఢ నిద్ర లేకపోవడమే. ఇందుకు పనివేళలు, గ్యాడ్జెట్స్ కారణం ఏదైనా సరే.. వాటిని నియంత్రించుకోండి. కనీసం ఆరుగంటలైనా కలత నిద్రలేకుండా చూసుకోండి. ఇది మీ సమస్యను అదుపులో ఉంచుతుంది.

## చెలి చిట్కా

గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటిమిశ్రమాల్ని పెదవులకురాసి పావుగంట తర్వాత కడుగుకోవాలి. పగుళ్ళుతగ్గుతాయి.

# వ్యథ: మానసిక లోపాలే కారణం



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నేను పేరున్న స్వచ్ఛంద సంస్థలో సామాజిక కార్యకర్తగా పని చేస్తున్నాను. రాను రాను కుటుంబ కలహాలు, దాంపత్య సమస్యలు పెరుగుతున్నాయి. బాగా చదువుకున్నవారు కూడ అసం బద్ధంగా ప్రవర్తిన్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. విశిష్టమైన భారతీయ వివాహ వ్యవస్థ బీటలు వారుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఈ మధ్య సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు చూస్తే ఆందోళన కలుగుతున్నది. కొందరు వివాహేతర సంబంధాల కోసం లైంగిక ఉన్మాదుల్లా ప్రవర్తిన్నారు. భార్యలను చంపే భర్తలు, భర్తలను చంపుతున్న భార్య కథనాలు వార్తల్లో కనిపిస్తున్నాయి. కొందరు మాతృత్వాన్ని కూడ మంటగలుపుతున్నారు. ఇటీవల ఓ తల్లి ఒకటిన్నరేళ్ళ కొడుకునునల్గొండ బస్టాండులో ఒదిలేసి ఇన్‌స్టాగ్రాంలో పరిచయం అయిన ప్రియుడితో వెళ్లిపోయింది. పోలీసులు సి.సి. కెమరాల పుటేజిని పరిశీలించి బాబును అతని తండ్రికి అప్ప గించారు. తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో ఒక భార్య వివాహేతక బంధానికి అడ్డుగా ఉన్నాడని సాంబారులో విషం కలిపి భర్తను హతమార్చింది. కర్ణాటకలోని తుముకూరులో ఒక మహిళ తన భర్తను హత్య చేసింది. భర్త ముఖంపై కారం చల్లి గొంతుపై కాలేసి తొక్కి చంపేసింది. మృత దేహాన్ని గొనె సంచిలో మూటగట్టి 30 కిలో మీటర్ల దూరంలో పడేసింది. తిరుపతి జిల్లా, నాయుడుపేట మండలంలో భార్యను కొన్నేళ్ళుగా కాపురానికి పంపలేదన్న కోపంతో అల్లుడు అత్తను కత్తితో పొడిచి చంపాడు. ఇలాంటి సంఘటనలు తరచూ అక్కడక్కడా కనిపిస్తున్నాయి. ఇదేదో ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నాయి. దీనికి కారణం, పరిష్కార మార్గాలు, నివారణ చర్యల పట్ల అవగాహన పెంచాలని భావిస్తున్నారు. అయితే ఇందులో దాగి ఉన్న మానసిక కోణం అర్థం కావడం లేదు. ఇలాంటి సంఘటనలకు మానసిక రుగ్మతలకు ఏమైనా సంబంధం ఉందా తెలపండి.

**- ఒక సోదరి, అమరావతి**

జవాబు : అమ్మా మీరన్నట్టు సమాజంలో కొందరి ప్రవర్తనలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయి. కొంత మంది లైంగిక కోర్కెలు తీర్చుకోవడానికి దారి వారందర తప్పుతున్నారు. కొందరు అసాంఘిక కార్యకలాపాలు, హత్యలకుపాల్పడుతున్నారు. సమాజంలో ఇలాంటి వారందరూ కలిసి ఒక శాతం ఉండవచ్చు. అయితే ప్రతికూల సంఘటనలు, చర్యలు విస్తృతంగా ప్రసారమై ప్రచారం పొందుతాయి. సామాజిక స్పృహ ఉన్నవారిని ఆందోళనకు గురిచేస్తాయి. చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టాలి అన్నట్టు అతి తక్కువ శాతం ఉన్నవారిని గుర్తించి, వారిలో పరివర్తన తీసుకురావలసిన అవసరం ఉంది. మీలాంటి సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం ముందుకు వచ్చి అవగాహన కల్పించాలి. ఇలాంటి నేరాలకు ప్రధానంగా మానసిక లోపాలే కారణం. లైంగిక పరమైన ఉన్మాదం, విపరీత ధోరణి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం, వ్యవసనాలు, వ్యక్తిత్వ ప్రవర్తనా లోపాలు, హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారే ఇలాంటి దారుణాలకు పాల్పడుతారు. 'అబ్‌నార్మల్ బిహేవియర్' అంటారు. అంటే అసమాజ ప్రవర్తన విపరీత ధోరణి అన్నమాట. మానసిక లోపాలు, రుగ్మతలు లాంటివి అన్నీ ఈ కోవలోకే వస్తాయి. దీనికి శారీరక మానసిక, పరిసరాల, పెంపక లోపాలు ఇతర సమస్యలు మూలంగా ఉంటాయి. ప్రవర్తన, నడవడిక, దృక్పథం, ఆలోచనలలో తేడా కనిపించినపుడే గుర్తించి ఇలాంటి వారికి కౌన్సెలింగ్ చేయాలి. కాగ్నెటిన్ బిహేవియర్ థెరపీ, రిలాక్సేషన్ పద్ధతులు ద్వారా మార్పు తీసుకుని రావచ్చు. కొందరికి సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించవలసి ఉంటుంది. దీనిపై నిపుణుల సారధ్యంలో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పిస్తే ఎవరికి వారు మారే అవకాశం ఉంటుంది.



# అటుకుల బూరెలు



బియ్యప్పిండితో చేసే బూరెలు అందరికీ తెలుసు కానీ.. అటుకులతో చేసినవి ఎప్పుడూ తిని ఉండరు కదూ! మరి అటుకుల బూరెలు రుచి చేసి చూదాం. ఎంతో సులువుగా చేసే ఈ బూరెలు మహా రుచిగా ఉంటాయి. కప్పు అటుకులకు అర కప్పు బెల్లం, చారెడు గోధుమ పిండి, పావు చెంచా యాలకుల పొడి, రెండు స్పూన్ల నెయ్యి, వేయించేందుకు నూనె అవసరమౌతాయి. ఎలా చేయాలంటే అటుకులను కచ్చాపచ్చా దంచాలి. బెల్లం కరిగించి.. అందులో అటుకులు, గోధుమ పిండి, యాలకుల పొడి, నెయ్యి వేయాలి. సన్న సెగ మీద ఉండలు కట్టకుండా కలియ తిప్పుతూ రెండు నిమిషాలయ్యాక దించేయాలి. ఈ మిశ్రమాన్ని చల్లారనిచ్చి.. చిన్న ఉండలుగా చేసి బూరెలుగా ఒత్తుకునికాగిన నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించి తీయాలి. అంతే అటుకుల చిట్టి బూరెలు తయారైపోతాయి. మీరూ చేసి చూడండి. తప్పకుండా నచ్చుతాయి.

# మంత్రంతో పనిలేదు



ఆధ్యాత్మికం

**జ్ఞాని జ్ఞానియే గుర్తిస్తాడు.** అది చిత్రపటం గ్రామం. ఆ గ్రామంలో యోగిని అచ్చమ్మ ఉండేవాడు. సాయికి ఉన్నట్లు ఆమెకు భక్తులెందరో ఉండేవారు. ఆమె భక్తుడైన విస్సయ్య పంతులు తనయుడు వచ్చి విజయనగరం పోతానని చెప్పాడు అమ్మకు. ఆమె వద్దన్నది. సాయిబాబా చిరత్రను చదువుకొమని చెప్పింది. అతడు అలాగే చేశాడు. అతడు ప్రయాణం చేసి ఉంటే ప్రాణాపాయం సంభవించేదని ఆమె చెప్పింది. అలానే జరిగింది. అతనికి గండం తప్పింది. ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయి. ఇటువంటి సంఘటనలు అనేకం సాయి సచ్చరిత్రలో చూడవచ్చు. విశేషం ఏమిటంటే ఆమె సాయి బాబా సచ్చరితను పారాయణ చేయమనటం. ఒకసారి ఆమె వద్దంటే సాయి భక్తుడైన సుధీంద్రబాబు గారు ఊరికి వెళ్ళారు. ఆయన తన సామానులను పోగొట్టుకున్నాడు ప్రయాణంలో. ఆమె లీలు, చేష్టలు సాయిని పోలి ఉంటాయి. ఒక భక్తురాలు ఆమెను సజ్జనులతో పాటు దుర్జనులు కూడా తమ దర్శనానికి వస్తారు కదా అనిసందేహం తెలిపింది. చివటం అమ్మ నేను దుకాణం పెట్టుకున్నానే. మంచి వారు, చెడ్డవారు, ఎవరైనా వస్తారే అననది. సాయి వద్దకు కూడా అంతే వేశ్యలు, దొంగలు కూడా వచ్చేవారు అందరిని సాయి సమానంగానే చేసేవాడు, చేరదీసే వాడు. సాయి వలె ఆమె తన భక్తులను సద్గ్రంథ పఠనం చేయమనేది., ఆమె సాయివలె తన ఒక పన్నునరు పీకి సూరమ్మ అనే ఒకక భక్తురాలికి ఇచ్చి దాచుకొమ్మన్నది. సాయి తన సేవకుడైన అబ్దుల్‌తో తక్కువ తిను, తకునకవగా నిద్రించు అని సలహా ఇచ్చారు. చివటం అమ్మ 'మనిషిలో ఇద్దరు దొంగలున్నారు. ఒకటి నిద్ర, రెండోది తిండి, పగలు తిండి, రానరతి నిద్ర అయితే దేవుడిని ఎప్పుడు చూస్తావు. ఏసుక్రీస్తు భక్తులు రాముడిని కొలవరు కానీ, ఆ ఏసూ, రాముడు ఒక్కరే అని సర్వ మత సమానత్వాన్ని చాటినారు. సాయి కూడా ఒక క్రిస్టియన్ పోలీసు గురించి మాట్లాడుతూ అతడు క్రిస్టియన్ అయితేనేం, నా సోదరుడే అన్నారు. ఒక భక్తుని ప్రశ్నకు సమాధానిమిస్తూ సాయి వద్దకు వెళ్లిన తర్వాత ఏ మంత్రంతోను పనిలేదు అని చెప్పింది అమ్మ. ఆ అవధూత సాయిని దర్శించలేదు. ఆమె దేహాన్ని 8 జూన్ 1981 అర్ధరాత్రి వదిలారు.

**- యం.పి.సాయినాథ్**

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో..
# సెమీస్‌కు ఇండియా
### 88 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసిఎల్)-2025లో ఇండియా ఛాంపియన్స్ సెమీస్‌కు చేరింది. లీసెస్టర్ వేదికగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఛాంపియన్స్‌ను చిత్తు చేసి సెమీ ఫైనల్స్‌కు బెర్తును ఖరారు చేసుకుంది. వరుస ఓటములతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకున్న యువరాజ్ సింగ్ సేన నేటి వెస్టిండీస్‌తో జరిగిన



మ్యాచ్‌లో మాత్రం అదరగొట్టి అద్భుత ప్రదర్శనతో అనూహ్యంగా సెమీస్‌కు చేరుకుంది. గ్రేస్ రోడ్ మైదానంలో బుధవారం టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఇండియా వెస్టిండీస్‌ను 144 పరుగులకు కట్టడి చేసింది. ఇండియా బౌలర్ల ధాటికి విండీస్ టాపార్డర్ కుప్పకూలింది. ఓపెనర్లు లెండిల్ సిమ్మన్స్ (2), కెప్టెన్ క్రిస్ గేల్ (9)తో పాటు, వన్‌డౌన్ బ్యాటర్ చాడ్విక్ వాల్టన్ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. మిగిలిన వారిలో డ్వేన్ స్మిత్ (20) కాస్త ఫర్వాలేదనిపించినా, కీరన్ పోలార్డ్ వింటేజ్ ఆటను గుర్తు చేశాడు. కేవలం 43 బంతుల్లోనే 3 ఫోర్లు, 8 సిక్సర్లు బాది 74 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 144 పరుగులకే పరిమితమైంది. భారత్ బౌలర్లలో పియూష్ చావ్లా 3 వికెట్లు, వరుణ్ అరోన్, స్టువర్ట్ బిన్నీ రెండేసి వికెట్లు, పవన్ నేగి ఒక వికెట్‌ను దక్కించుకున్నారు.స్టువర్ట్ బిన్ని మెరుపు అర్ధ సెంచరీతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం 21 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్స్‌ల సాయంతో 50 పరుగులతో అజేయంగా నిలిచిజట్టును విజయతీరాలకు చేర్చాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ (11 బంతుల్లో 21)తో పాటు, యూసఫ్ పఠాన్ (7 బంతుల్లో 21 నాటౌట్) ధనాధన్‌గా దంచికొట్టారు. మిగిలిన వారిలో ఓపెనర్ శిఖర్ దావన్ (18 బంతుల్లో 25) రాణించగా, రాబిన్ ఊతప్ప (8), గురుకిరత్(7), సురైశ్ రైనా (7) విఫమయ్యారు. మొత్తంగా 13.2 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 148 పరుగులు చేసిన ఇండియా ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి సెమీస్‌లో అడుగుపెట్టింది.




## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో.. నంబర్ 1 బ్యాట్స్‌మన్ అభిషేక్

**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బ్యాట్స్‌మెన్‌గా భారత్ క్రికెటర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 గా నిలిచాడు. మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టి, 107 నాటౌట్‌గా నిలిచి జడేజా ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. 422 రేటింగ్ పాయింట్లతో, జడేజా రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ కంటే 117 పాయింట్లు ముందంజలో ఉన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ మూడు స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్లలో మూడవ స్థానంలో నిలిచాడు. బౌలర్లలో 45వ స్థానం నుండి 42వ స్థానానికి ఎగబాకింది. ఇక భారత ఆఫ్‌స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 101 పరుగులు చేయడం, జడేజాతో కలిసి ఐదో వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకోవడం ద్వారా ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 2వికెట్లు పడగొట్టడంతో సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్లలో సంయుక్తంగా 13వ స్థానంలో నిలిచాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ తొలిసారిగా అగ్రస్థానంలో నిలిచాడు, ఆస్ట్రేలియా 50తో గెలిచిన వెస్టిండీస్‌లో సిరీస్‌ను కోల్పోయిన తర్వాత ట్రావిస్ హెడ్ ఏడాది పొడవునా తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. కరేబియన్‌లో సిరీస్ విజయంలో జోష్ ఇంగ్లిస్ చేసిన 172 పరుగులు, రెండు అర్ధ సెంచరీలతో సహా, అతను ఆరు స్థానాలు ఎగబాకి తొమ్మిదవ స్థానానికి చేరుకోవడానికి సహాయపడింది, టిమ్ డేవిడ్ (12 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి), కామెరాన్ గ్రీన్ (64 స్థానాలు ఎగబాకి 24వ స్థానానికి) కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్‌లను సాధించారు.

ఆల్‌రౌండర్ల టాప్‌లో జడేజా

## రెజ్లింగ్ వరల్డ్ ఛాంపియన్‌గా హార్‌దీప్

**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్ హార్‌దీప్ సంచలనం సృష్టించాడు. అయితే భారత్‌కే చెందిన ఆదిత్య గుప్తా, అనుజ్ తమ కాంస్య పతక పోటీలలో ఓడిపోయారు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన 2025 అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 110 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో భారత్‌కు చెందిన హార్దీప్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. నిర్ణీత సమయం ముగిసే సమయా నికి స్కోర్లు 3-3తో సమంగా ఉండటంతో, 16 ఏళ్ల అతను ఇరాన్‌కు చెందిన యాజ్దాన్ డెల్రౌజ్‌ను ప్రమాణాల ప్రకారం ఓడించాడు. ఈ విజయం గ్రీస్‌లో జరిగిన అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కి తొలి బంగారు పతకాన్ని అందించింది. అలాగే భారత్‌కు చెందిన ఆదిత్య గుప్తా (55 కిలోల గ్రీకో రోమన్), అనుజ్ తమ కాంస్య పతక పోటీలలో ఓడిపోయారు. అనుజ్ తన ప్రచారాన్ని ముగించడానికి కజకిస్తాన్‌కు చెందిన డోస్బోల్ షామిల్‌పై ఆధిపత్యంలో 0-9 తేడాతో ఓడిపోయాడు. ఇక భారత్‌కు చెందిన నితిన్ (92 కిలోల గ్రీకో రోమన్), వినిత్ (71 కిలోల గ్రీకో రోమన్), రితేష్ (60 కిలోల గ్రీకో రోమన్), యువరాజ్ సిద్ధు కమన్న (51 కిలోల గ్రీకో రోమన్), యష్ కాశీనాథ్ కమన్న (45 కిలోల గ్రీకో రోమన్) అందరూ తమ తమ వెయిట్ క్లాసులలో ఓడిపోయి పోటీ నుండి నిష్క్రమించారు.



## మహిళల ఆసియా కప్ భారత్ ఫుట్‌బాల్ జట్టు అర్హత

**న్యూఢిల్లీ:** భారత ఫుట్‌బాల్ జట్టు మహిళల ఆసియా కప్‌కు అర్హతను సాధించింది. 2026 ఎఎఫ్‌సి మహిళల ఆసియా కప్ కోసం భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు గ్రూప్ సి లో హెవీవెయిట్స్ జపాన్‌తో పాటు ఎంపికైంది. ఆస్ట్రేలియాలోని సిడ్నీ టౌన్‌హాల్‌లో జరిగిన మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత గ్రూప్‌లోని ఇతర జట్లలో వియత్నాం మరియు చైనీస్ తైపీ ఉన్నాయి. సి3 స్థానంలో ఉన్న భారత మహిళా జట్టు వచ్చే ఏడాది మార్చి 4న పెర్త్ రెక్టాంగులర్ స్టేడియంలో వియత్నాంతో తమ ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఆ తర్వాత మార్చి 7న అదే వేదికలో జపాన్‌తో తలపడుతుంది. తదుపరి మార్చి 10న వెస్ట్రన్ సిడ్నీ స్టేడియంలో చైనీస్ తైపీతో ఢీ కొట్టనుంది. గ్రూప్ సిలో భారత్ అత్యల్ప ర్యాంక్ కలిగిన జట్టు, జపాన్ ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 7వ స్థానంలో ఉంది. వియత్నాం, చైనీస్‌తైపీ వరుసగా 37, 42వ స్థానాల్లో ఉన్నాయి. భారతదేశం మహిళల ఆసియా కప్‌కు అర్హత సాధించడంలో సహాయపడిన బ్రేస్ గోల్స్ చేసిన మిడ్‌ఫీల్డర్ సంగీతా బాస్ఫోర్, సిడ్నీలో జరిగిన ముగ్గురు డ్రా అసిస్టెంట్లలో ఒకరు.



# నేడే చివరి టెస్ట్ ప్రారంభం



**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ మధ్య 5వ టెస్ట్ మ్యాచ్ ఈ నెల 31 నుంచి ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరగనుంది. ప్రస్తుతానికి సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను దక్కించుకే అవకాశాన్ని కోల్పోయినా, కనీసం ఈ చివరి టెస్ట్‌లో గెలిచి పరువు నిలబెట్టుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదవ టెస్ట్ కోసం టీం ఇండియా తన ప్లేయింగ్ 11లో మార్పులు చేయడం ఖాయమైంది. మరోపక్క భారత్ గెలిచినా, ఓడినా టైటిల్ తమకే దక్కనున్నా, చివరి టెస్టును కూడా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ బరిలోకి దిగుతోంది. దీనికి గాను జట్టులో కీలక మార్పు చేసింది. ఇక లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగే ఈ మ్యాచ్‌కు గాయపడిన టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ దూరమయ్యాడు. గత రెండు మ్యాచ్‌లలో వికెట్ కీపర్‌గా ఉన్న ధ్రువ్ జురెల్ రిషబ్ స్థానంలో ప్లేయింగ్ 11లో వికెట్ కీపర్‌గా కనిపించనున్నాడు. అలాగే గాయం కారణంగా ఆకాష్ దీప్ గత మ్యాచ్‌లో ఆడలేదు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉండటంతో ఐదవ మ్యాచ్‌లో ఆడటం ఖాయమై ప్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపిస్తాడు. ఆకాశ్ దీప్ ఎంట్రీ కారణంగా గత మ్యాచ్‌లో ఆడిన అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించనున్నారు. ఇక గత నాలుగు మ్యాచ్‌లలో బెంచ్ మీద ఉన్న అనుభవజ్ఞుడైన స్పిన్నర్‌కు అవకాశం ఇవ్వనున్న నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ చివరి టెస్ట్ మ్యాచ్‌లో కూడా టీమ్ ఇండియా తరఫున ఆడతాడని తెలుస్తోంది. అయితే కుల్దీప్ స్థానంలో జట్టులో శార్దూల్ ఠాకూర్‌ను తొలగించే అవకాశం ఎక్కువగా ఉంది. గత మ్యాచ్‌లో శార్దూల్ 11 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చాడు. అంతేకాకుండా అతను వికెట్ తీసుకోలేదు. కాబట్టి, అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ కు అవకాశం ఇవ్వవచ్చు. ఇంకా ఈ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా పాల్గొనడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. బుమ్రాను పక్కనపెడితే, ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అంటే, బుమ్రా చివరి టెస్ట్

**పరువు నిలుపుకొనేందుకు టీమిండియా**

**మార్పులతో బరిలోకి దిగుతున్న జట్టు**

**తుది మ్యాచ్‌నూ దక్కించుకునేందుకు ఇంగ్లండ్**



మ్యాచ్ నుంచి తప్పుకుంటే, భారత జట్టు ఆడే 11లో 4 మార్పులు ఉండే అవకాశం ఉంది. లేకపోతే, టీం ఇండియా 3 మార్పులతో ఫైనల్ మ్యాచ్‌లోకి ప్రవేశించడం దాదాపు ఖాయం. కాగా ఐదో టెస్టు గెలిచేందుకు ఇంగ్లాండ్ మాస్టర్ ప్లాన్ వేసింది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరుపున ఆడుతున్న స్టార్ ఆల్‌రౌండర్ జామీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడు తన కెరీర్‌లో ఒకే ఒక టెస్టు మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 97 పరుగులు చేసిన అతడు రెండు వికెట్లు తీశాడు. అతడి ఫస్ట్ క్లాస్ రికార్డు బాగుంది. 98 మ్యాచ్‌ల్లో 237 వికెట్లు తీశాడు. 2401 పరుగులు సాధించాడు. ఇందులో ఓ సెంచరీ 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## వాణిజ్యం

# మారుతి ఫ్రాంక్స్ విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, జూలై 30:** భారతదేశంలో దాదాపు 2 సంవత్సరాల క్రితం ప్రారంభించిన మారుతి ఫ్రాంక్స్ అంతర్జాతీయ మార్కెట్లో అద్భుతాలు చేసింది. మారుతి ఫ్రాంక్స్ 25 నెలల్లో 1 లక్ష యూనిట్లకు పైగా ఎగుమతి సంఖ్యను దాటింది. ఈ సంఖ్య భారతదేశ ఆటోమొబైల్ ఎగుమతి పరిశ్రమకు ఒక ముఖ్యమైన విజయం. మారుతి సుజుకి తన ఫ్రాంక్స్ భారతదేశంలో అత్యంత వేగంగా ఎగుమతి చేయబడిన క్రాస్ఓవర్ ఎస్‌యువిగా మారిందని, ఇది 1 లక్ష ఎగుమతి యూనిట్ల సంఖ్యను దాటిందని కంపెనీ తెలిపింది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ కారు గుజరాత్ ప్లాంట్ లో మాత్రమే తయారు అవుతుంది. ఇది భారతదేశంలో ఏప్రిల్ 2023లో ప్రారంభించారు. దాని ఎగుమతి కూడా అదే సంవత్సరం నుండి ప్రారంభ మైంది. నేడు ఈ కారు లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా వంటి పెద్ద మార్కెట్లతో సహా 80కి పైగా దేశాలకు సరఫరా అవు తోంది. దీనికి జపాన్ లో అత్యధిక డిమాండ్ ఉంది.దాని కారణంగా దాని




ఎగుమతి కూడా భారీగా ఉంది. మారుతి సుజుకి ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్స రంలోనే 69,000 కంటే ఎక్కువ ఫోర్డ్ కార్లు విదేశాలకు రవాణా అయ్యాయి. దీనితో ఆ సంవత్సరం భారతదేశం నుండి అత్యధికంగా ఎగుమతి చేయబడిన ప్యాసింజర్ కారుగా ఇది నిలిచింది. కంపెనీ ఎగుమతులు నిరంతరం పెరుగుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లలో తన పట్టును బలపరుస్తు న్నాయని ఇది చూపిస్తుంది. మారుతి సుజుకి వరుసగా నాలుగు సంవ త్సరాలుగా భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల ఎగుమతిదారుగా కొనసాగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే కంపెనీ 96,000 కంటే ఎక్కువ కార్లను విదేశా లకు ఎగుమతి చేసింది. భారతదేశంమొత్తం ప్యాసింజర్ వాహనాల ఎగుమ తుల్లో 47శాతం రికార్డు వాటాను సాధించింది. ప్రస్తుతం కంపెనీ 17 వేర్వేరు మోడళ్లను దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తుంది. దీని ప్రధాన మార్కెట్లలో దక్షిణాఫ్రికా, జపాన్, సౌదీ అరేబియా ఉన్నాయి.

## 'ఎఐ'తోనే ఐటి రంగంలో ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, జూలై 30:** ఐటీ రంగంలో కోతలు మొదలయ్యాయి. తాజాగా దిగ్గజ టెక్ కంపెనీ టీసీఎస్ తన కంపెనీ నుంచి దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందిని ఇంటికి పంపుతున్నట్లు వెల్లడించింది. అయితే.. ఐటీ రంగంలో ప్రస్తుత ఉద్యోగాల కోతకు పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధాన కారణం అందరికీ తెలిసిందే.. అదే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్. దీంతోపాటు అధిక సప్లయ్ కూడా మరో కారణంగా నిలుస్తోంది.

నేడు ఐటీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం ఏఐ గురించి మాత్రమే కాదు, ప్రపంచ మందగమనం, అమెరికాలో సుంకాల సంబంధిత సమస్యలు, మొత్తం అనిశ్చితి కూడా. రాబోయే కృత్రిమ మేధస్సు యుగానికి, అనూహ్య డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమ తనను తాను తిరిగి అమర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఐటీ సేవలలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి. కొంతవరకు కంపెనీలు ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడంలో, తమను తాము తిరిగి ఆవిష్కరించుకోవడంలో పెట్టుబడి పెట్టలేదు. కోవిడ్ సమయంలో అనేక ఐటీ కంపెనీలు తమ సామర్థ్యాలను విస్తరించాయి. అనేక ఐటీయేతర కంపెనీలు ఇప్పుడు



తమ సొంత అంతర్గత ఐటీ బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. వీటిని గతంలో అవుట్‌సోర్స్ చేసేవారు. అయితే ఐటీ సేవలలో ఉద్యోగాలు కోల్పోతున్న వారందరినీ బిదిదిలు గ్రహించలేవు. కానీ ప్రత్యేక నైపుణ్యాలకు బలమైన డిమాండ్ ఉంది. నైపుణ్యాన్ని పెంచుకునే వారు అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ప్రస్తుతం మన చుట్టూ చాలా అనిశ్చితి ఉంది. కన్సల్టింగ్ కంపెనీలు కూడా ఐటీ సేవల సంస్థలకు పోటీదారులుగా మారాయి.


## వినియోగం ఎక్కువ..చెల్లింపులు తక్కువ..

**ముంబై, జూలై 30:** క్రెడిట్ కార్డు.. ఇది మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారింది. ప్రధానంగా యువత క్రెడిట్ కార్డులతో అప్పుల పాలు అవుతున్నారు. కార్డు ఉండడంతో ఎడాపెడా వాడేయడం.. తీరా బిల్ వచ్చాక కట్టడానికి డబ్బుల్లే తీవ్ర అవస్థలు పడడం కామన్‌గా మారింది. దేశంలో మధ్యతరగతి ప్రజల క్రెడిట్ కార్డు బకాయిలు రూ.33 వేల కోట్లుగా ఉంది. అవును ప్రజలు తమ ఖర్చులు, అభిరుచులను నెరవేర్చుకోవడానికి క్రెడిట్ కార్డులను ఇష్టారాజ్యంగా ఉపయోగిస్తున్నారు. కానీ దాని బకాయిలను చెల్లించలేకపోతున్నారు. 3 నెలల నుండి 12 నెలల మధ్య కార్డు నుండి తీసుకున్న రుణం రూ. 33,886.5 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం మార్చి 2024లో రూ. 23,475.6 కోట్ల కంటే చాలా ఎక్కువ. డేటా ప్రకారం, 91-360 రోజుల మధ్య గడువు ముగిసిన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు కేవలం ఒక సంవత్సరంలోనే 44శాతం పెరిగాయి. అంటే మార్చి 2025 నాటికి దాదాపు రూ. 34,000 కోట్ల క్రెడిట్ కార్డ్ బకాయిలు మూడు నెలలకు పైగా చెల్లించలేదు. 91360 రోజుల ఓవర్‌డ్యూ కేటగిరీలో బకాయి మొత్తం 44శాతం కంటే ఎక్కువ పెరిగింది. అదే సమయంలో 91180 రోజుల కేటగిరీలో బకాయి మొత్తం రూ. 29,983.6 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ. 20,872.6 కోట్లకు పైగా ఉంది. దీనితో పాటు 181360 రోజులకు బకాయి మొత్తం 1.1 శాతానికి పెరిగింది. ఇది 2024 సంవత్సరంలో 0.8 శాతంగా ఉంది. క్రెడిట్ కార్డుల వినియోగం వేగంగా పెరుగుతోంది. మార్చి 2025 నాటికి, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీల విలువ రూ. 21.09 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ.18.31 లక్షల కోట్ల కంటే 15శాతం ఎక్కువ. అదే సమయంలో మే 2025లోనే, క్రెడిట్ కార్డు ద్వారా రూ.1.89 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం.. మే 2025 నాటికి క్రెడిట్ కార్డుల సంఖ్య 11.11కోట్లకు పెరిగింది. ఇది జనవరి 2021లో కేవలం 6.10కోట్లు మాత్రమే. ఈరోజుల్లో బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలు క్యాష్‌బ్యాక్, ఈఎంఐపై చాలా ఆకర్షణీయమైన ఆఫర్‌లను ఇస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి. ఇది క్రెడిట్ కార్డు యూజర్ల సంఖ్యను విపరీతంగా పెంచింది. కానీ, చెల్లింపు సకాలంలో చేయకపోతే 4246శాతం వార్షిక వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. ఇది ప్రజలను అప్పుల ఊబిలో చిక్కుకునేలా చేస్తుంది.




## పసిడి స్వచ్ఛతకు క్యారెట్ల గుర్తింపే కీలకం!

**ముంబై, జూలై 30:** బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఐఎస్ఒ (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే,ఇదిపెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది. ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉం టుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.